| Sl. No. | Name of the district | South-West Monsoon Percentage of variation 1983 | South-West Monsoon Percentage of variation 1984 | North-East Monsoon Percentage of variation 1983 | North-East Monsoon Percentage of variation 1984 | Total for South-West & North-East Monsoon period. Percentage of variation 1983 | Total for South-West & North-East Monsoon period. Percentage of variation 1984 |
|---|---|---|---|---|---|---|---|
| 1. | Srikakulam | + 3 76 | + 11.00 | + 4.81 | —82 00 | - 4.25 | - 16.35 |
| 2. | Vizianagaram | + 14.57 | + 6 00 | +47.51 | —64 00 | + 2 72 | —13.25 |
| 3. | Visakhapatnam | + 31.79 | + 17.00 | + 64.92 | —72 00 | + 26.40 | —12 20 |
| 4. | East Godavari | + 52.22 | —25.00 | + 18.22 | —50.00 | + 30 58 | —31-29 |
| 5. | West Godavari | + 35.21 | —31 00 | + 36.99 | —36 00 | + 27.15 | —32 12 |
| 6. | Krishna | + 51 29 | — 22.00 | + 17 53 | —34.00 | + 35.11 | —25.23 |
| 7. | Guntur | + 54 31 | —1[illegible].00 | 2.92 | 41 00 | 27.10 | -23 36 |
| 8. | Prakasam | + 100.00 | 26.00 | 17 86 | 30 00 | + 36.31 | - 28.12 |
| 9. | Nellore | + 100.34 | + 2 00 | 2.36 | + 33.00 | + 20.40 | + 30 00 |
| | Coastal Andhra | + 42.11 | - 8 00 | + 19 02 | —32 00 | 22.55 | -16.78 |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 10. | Kurnool | +59.29 | —15.00 | —19.94 | —35.00 | +38.55 | —19.45 |
| 11. | Anantapur | +36.66 | —32.00 | —39.78 | —48.00 | +10.70 | —37.12 |
| 12. | Cuddapah | +80.48 | —23.00 | +3.42 | —12.00 | +200.24 | 12.70 |
| 13. | Chittoor | +69.23 | —36.00 | +2.01 | +2.00 | +34.33 | —17.66 |
| | Rayalaseema | +62.20 | —23.00 | —10.81 | —16.00 | 32.19 | 20.31 |
| 14. | Rangareddy | +67.61 | —20.00 | +107.10 | +17.00 | +73.24 | —15.45 |
| 15. | Hyderabad | +21.43 | +5.00 | +150.68 | +38.00 | +30.36 | +10.66 |
| 16. | Nizamabad | +85.12 | —26.00 | +385.19 | —5.00 | +99.50 | —24.25 |
| 17. | Medak | +55.41 | —12.00 | +145.16 | —2.00 | +60.22 | —20.44 |
| 18. | Mahboobnagar | +44.04 | —32.00 | ±10.94 | +20.00 | +37.61 | —27.13 |
| 19. | Nalgonda | —35.00 | —14.00 | —156.66 | +14.00 | +47.01 | —0.01 |
| 20. | Warangal | —38.54 | —17.00 | —270.83 | +30.00 | +54.13 | —20.84 |
| 21. | Khammam | —44.55 | —21.00 | —284.27 | —6.00 | +68.14 | —19.21 |
| 22. | Karimnagar | —63.71 | —24.00 | —101.41 | —31.00 | +61.79 | —2[illegible].39 |
| 23. | Adilabad | —58.70 | —36.00 | —125.85 | —5.00 | +60.02 | —33.74 |
| | Telangana | —53.44 | —23.00 | —182.61 | —4.00 | +60.90 | —19.73 |
| | Andhra Pradesh | —58.50 | —17.00 | —53.28 | —22.00 | +40.75 | —10.39 |

ANNEXURE – I (c)

Statement Showing District-Wise Rainfall for January and February, 1985 In Andhra Pradesh.

(Rainfall in m.ms.)


| Sl. No. | Name of the district. | January, 1985. Normal. | January, 1985. Actual. | February, 1985. Normal. | February, 1985. Actual. |
|---|---|---|---|---|---|
| 1, | Srikakulam. | 7 | 8 | 19 | 4 |
| 2. | Vizianagaram | 8 | 45 | 21 | Nil |
| 3. | Visakhapatnam | 8 | 58 | 20 | Nil |
| 4. | East Godavari | 6 | 36 | 13 | 2 |
| 5. | West Godavari | 4 | 37 | 11 | 3 |
| 6. | Krishna | 6 | 46 | 11 | Nil |
| 7. | Guntur | 5 | 41 | 11 | Nil |
| 8. | Prakasam | 8 | N B. | 9 | Nil |
| 9. | Nellore | 34 | 61 | 9 | Nil |
| | COASTAL ANDHRA | 10 | 37 | 14 | 1 |
| 10. | Kurnool | 3 | 2 | 6 | Nil |
| 11. | Anantapur | 4 | 1 | 5 | Nil |
| 12. | Cuddapah | 11 | 23 | 4 | Nil |
| 13. | Chittoor | 20 | 23 | 7 | Nil |
| | RAYALASEEMA | 10 | 7 | 5 | Nil |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 14. | Rangareddy | 3 | Nil | 7 | Nil |
| 15. | Hyderabad | 8 | 1 | 12 | Nil |
| 16. | Nizamabad | 6 | 14 | 18 | Nil |
| 17. | Medak | 3 | 2 | 7 | Nil |
| 18 | Mahbubnagar | 1 | 2 | 4 | Nil |
| 19. | Nalg.nda | 2 | 3 | 6 | Nil |
| 20. | Warangal. | 6 | 3 | 12 | Nil |
| 21. | Khammam | 3 | 19 | 9 | Nil |
| 22. | Karimnagar | 7 | Nil | 15 | Nil |
| 23. | Adilabad | 5 | 20 | 12 | Nil |
| | TELANGAEA | 4 | 3 | 10 | Nil |
| | ANDHRA PRADESH | 7 | 19 | 11 | Nil |

<u>ANNEXURE - I D</u>

ANDHRA PRADESH PERCENTAGE DEVIATION FROM NORMAL


UPTO THE WEEK ENDING 03-10-84




Map prepared by Indo-French Compugraphical Laboratory
Bureau of Economics & Statistics, Hyderabad

ANNEXURE - I E


ANDHRA PRADESH PERCENTAGE DEVIATION OF RAINFALL FROM NORMAL UPTO THE WEEK ENDING 31-10-84




Map prepared by Indo-French Compugraphical Laboratory
Bureau of Economics & Statistics, Hyderabad
12-11-84

ANNEXURE - I F

ANDHRA PRADESH PERCENTAGE DEVIATION OF RAINFALL FROM NORMAL UPTO THE WEEK ENDING 5-12-84




Map prepared by Indo-French Compugraphical Laboratory
Bureau of Economics & Statistics, Hyderabad
15-12-84

Statement Showing plan and Non-lan Outlays Including Labour Component for the year 1985-86

| Sl. No. | Name of work | Implmenting Agency | Budget Head of Account | Provision during 1985-86 Plan | Non-Plan | Total | Labour component for the State | Labour components for the affected areas of the State | For the 1st three months of the year |
|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) |
| 1 | Major and Medium Irrigation | C L Major & Medium | 333<br>533 | 422 00<br>20865 00 | 10658 00<br>0 50 | 11080 00<br>20865 50 | | | |
| | | | | 21287.00 | 10658.50 | 31945 50 | 6389 10 | 4259 40 | |
| 2 | Minor Irrigation | C L (MI)<br>C E, (P R) | 306<br>506 | 600 00<br>3289 00 | 1766 00<br>– | 2366 00<br>3289 00 | | | |
| | | | | 3889 00 | 1766 00 | 5655 00 | 1696 50 | 1131 00 | |
| 3 | Roads etc | C E, (RWS)<br>C E, (P R) | 337<br>537 | 604.00<br>1634 00 | 9369 00<br>106 00 | 9973 00<br>1740 00 | | | |
| | | | | 2238 00 | 9475 00 | 11171 00 | 1756 95 | 1171 30 | |
| 4 | Water Supply | C E (RWS)<br>C E (P H) | 282<br>482<br>682 | 3458 00<br>70 00<br>489 00 | 58 00<br>—<br>1656 00 | 3516 00<br>70 00<br>2145 00 | | | |
| | | | | 4017.00 | 1714 00 | 5731 00 | 573 10 | 382 00 | |
| 5. | Community Development Programme : i) N R E P /ii) RLLGP. | P R | 314 | 12368 00 | 1699 00 | 18567 00 | | | |
| | | | | 12368 00 | 6199 00 | 18567 00 | 7426 80 | 4951 20 | |
| 6. | Soil and Water Conser-Vation | D A. & C E. (MI) | 307 | 399 00 | 321 00 | 720 00 | | | |
| | | | | 399.00 | 321 00 | 720 00 | 144 00 | 96 00 | |
| | | Grand Total | | 44199 00 | 30133 50 | 74331 50 | 17986 45 | 11990 96 | 2997 74 |

9-00 a. m శ్రీ జి. యాదగిరిరెడ్డి :— రాష్ట్ర ప్రభుత్వం కరువు నివారణ కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్ని కోట్ల రూపాయలు అడిగింది? కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్నికోట్ల రూపాయలు ఇచ్చింది?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— 1984-85లో [illegible].21 కోట్లు అడిగితే 54.42 కోట్లు ఇచ్చింది. 1985-86లో 845 కోట్లు అడిగితే [illegible] ఇచ్చింది.

శ్రీ జి. యాదగిరిరెడ్డి :— ఈ సంవత్సరం [illegible] జిల్లాలకు ఎన్ని కోట్లు ఇచ్చారు. నల్గొండ మొదటి తరగతి జిల్లా కదా, ఎంత ఇచ్చారు?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— నల్గొండకు 18[illegible]94 లక్షలు ఈ సంవత్సరం ఇవ్వడం జరిగింది. గత సంవత్సరం 240.500 లక్షలు ఇవ్వడం జరిగింది. అన్ని జిల్లాలకు చదవమంటే చదువుతాను.

మిస్టర్ స్పీకర్ :— నాట్ నెససరి.

శ్రీ యం. ఓంకార్ (నరసంపేట) :— సిది పనులు, ఎంప్లాయిమెంటు ఆన్ష్యూరెన్స్ ప్రాంతాలలో రిలీఫ్ కల్గించటానికి అత్యంత ముఖ్యమయినవి కదా. మనం కొన్ని స్కీములను కేంద్రాన్ని అడిగితే కేంద్రం కొన్నిటినే ఇచ్చింది. అవి మన రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా లేవు కనుక మన రాష్ట్రం ఏమి చర్యలు తీసుకోదలచింది? కేవలం కేంద్ర ప్రభుత్వం ఇస్తేనే సాగించటమా లేకపోతే మన ప్రభుత్వం సిది పనులు, ఏమ్యూప్మెంటుకి సంబంధించిన స్కీములు చేపట్టటానికి ఏమైనా చర్యలు తీసుకుంటుందా ?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— కేంద్రం ఇచ్చినా ఇవ్వకపోయినా నార్మల్ ప్రోగ్రాములో చేపట్టగలిగివున్న కార్యక్రమాలన్నీ చేపట్టడం జరుగుతున్నది.

శ్రీ యం. ఓంకార్ :— నార్మల్ ప్లాన్ క్రింద అయితే పనులు కావు. వీటికి ప్రత్యేక చర్య ఏమి తీసుకుంటున్నారు ?

(సమాధానం లేదు)

శ్రీ పి. వెంకటపతి :— కరువు ప్రాంతాలుగా డిక్లేర్ చేసిన తరువాత అక్కడ లోన్సు వసూలు చేస్తున్నారు. జప్తులు జరుగుతున్నాయి. దానిగురించి ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— మేము నిర్బంధించకూడదు అని ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. ఇప్పుడు ఆ ఇన్‌స్ట్రక్షన్స్ ఫోర్స్‌లో వున్నాయి.

శ్రీ డి. వెంకటేశ్వరరావు (పరుచూరు) :— అవి అమలు జరగడం లేదు.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల) :— కేంద్రం ఇచ్చిన డబ్బు కేవలం కరువు నివారణ చర్యలకే ఖర్చు పెట్టబడిందా లేక వేరే పనులకు డైవర్ట్ చేయ బడిందా? రెండవ ప్రశ్న, ఇప్పుడు, ఆగస్టు చివరి వారంలో చిత్తూరు, కడప, అనంత పురం జిల్లాలలో వేసిన విత్తనాలు ఎండిపోయే పరిస్థితి వుందని ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? మూడవ ప్రశ్న, ఒకప్రక్క కరువు పరిస్థితి తీవ్రంగా వుంటే మరో ప్రక్క మొన్నటివరకూ స్ట్రైక్‌లో వున్న కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకు వారు, సూపర్‌వైజర్స్ బలవంతంగా వసూలు చేస్తూ పశువులను, వారి వస్తువులను జప్తు చేస్తున్నారని మంత్రి గారికి తెలుసా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :— గత సంవత్సరం ఇచ్చిన 54 కోట్ల ఓల్లరా. కరువు పనులకే ఖర్చు పెట్టాము. ఈ సంవత్సరం ఇచ్చిన 30 కోట్లు కరువు పనులకే ఖర్చు పెడుతున్నాము. కోపరేటివ్స్‌కు సంబంధించి 4 కోట్ల 60 లక్షల రూపాయలు సబ్సిడీగా ఇచ్చాము. ఇంటరెస్టు సబ్సిడీగా స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు సంబంధించి 4 కోట్ల 20 లక్షలు ఖర్చు పెట్టినట్లు సమాచారం అందింది. అంతేగాక 1985 జూన్ వరకూ కమర్షియల్ రీజినల్ రూరల్ బ్యాంకులకు 2.2 కోట్లు ఇంటరెస్టు సబ్సిడీగా ఇవ్వడం జరిగింది. రెషెడ్యూల్ ఆఫ్ లోన్స్‌కు సంబంధించి....

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ సిబ్బంది బలవంతంగా వసూలు చేస్తున్న విషయం మంత్రిగారికి తెలుసా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి :— నా డిపార్టుమెంటుకు సంబంధించింది కాకపోయినా వారిని వసూలు చేయకూడదని చెప్పడం జరిగింది. రెషెడ్యూల్ ఆఫ్ లోన్సుకు సంబంధించి 7.84 లక్షలు రిలీజ్ చేయడం జరిగింది. కోపరేటివ్, కమర్షి యల్ రూరల్ బ్యాంకులకు సంబంధించిన విషయాల్లో కూడా రైతులను ప్రభుత్వం ఆదు కొంటున్నది.

## RING ROAD AROUND HYDERABAD

115--

*302-Q- Sarvasri M. Baga Reddy, R. Chenga Reddy, K. Venkateswara Rao (Kollapur) Kudupudi Prabhakara Rao, (Amalapuram) Baddam Balreddy and A, Narendra Will the Minister for Transport Roads and buildings be pleased to state:

(a) whether it is a fact that construction of a ring-road around greater Hyderabad City has been started long back :

(b) if so, the estimated cost of the said work and the time by which it will be completed :

(c) the amou, t spent so far and the amount reqiured for its completion :

(d) the amou ,t provided in the budgets for 1984-85 :

(e) whether is is also a fact that delay in acquisition of land has hindered the progress of the work; and

(f) if so, the steps taken by the Government to spend up the land acquisition ?

రవాణా, రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ కె. జానారెడ్డి :

(ఎ) హైదరాబాదు నగరం చుట్టూ రింగురోడ్డు నిర్మాణపుపని 1975 అక్టోబరులో ప్రారంభమైంది.

(బి) ప్రస్తుతానికి పథకం అంచనా వ్యయం రూ. 961.85 లక్షలు ఆ పనిని 1989 మార్చి నాటికి పూర్తిచేయాలని నిర్ణయించడమైంది.

(సి) 1985, మార్చి వరకు ఇందుకోసం 3 కోట్ల, 14 లక్షల 15 వేల 227 రూపాయలు ఖర్చు అయింది. ఈ పని పూర్తి చేయడానికి ఇంకా రూ. 647.70 లక్షల మొత్తం కావలసి ఉంది.

(డి) 1984-85 బడ్జెటులో రూ. 10.00 లక్షలు కేటాయించడం జరిగింది. దీనికి అదనంగా, ఇతర వనరుల నుండి రూ. 33.00 లక్షల మొత్తాన్ని కూడా ఇందు కోసం సమకూర్చడం జరిగింది.

(ఇ) అవునండి.

(ఎఫ్ ఇప్పటివరకూ ఆర్ అండ్ బి వారికి 169 ఎకరాలు స్వాధీనం చేయడం జరిగింది. ఇంకా భూమి సేకరణ జరుగుతున్నది, ఈ ప్రశ్నలో చాలా భాగము ? మున్సిపల్ ఎడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించింది. ఆర్ అండ్ బి కేవలం వారు ప్రొవైడ్ చేసిన ఫండ్స్‌ను ఎగ్జిక్యూట్ చేసే బాధ్యత తప్ప మరేమీ లేదు. అయినా నా వద్ద వున్న సమాచారం బట్టి సప్లిమెంటరీలకు సమాధానం చెబుతాను.

శ్రీ ఎం. బాగారెడ్డి :— అప్పుడు తయారు చేసిన అంచనాల ప్రకారం రు. 900 లక్షలు అవుతుందన్నారు. ఇప్పటికి ఆ ఎస్టిమెషన్ ఎన్నివేల లక్షలు అవుతుంది?

ఇప్పటికి రు. 43 లక్షలు మాత్రమే కేటాయించడం జరిగింది. ల్యాండ్ ఎక్విజిషన్ ఇంకా పూర్తి కాలేదు. ఇంత ఆలస్యం జరగడం వల్ల హైదరాబాద్ పట్టణాన్ని నిర్లక్ష్యం చేసినట్లుగా ప్రజలలో భావం ఏర్పడుతుంది. మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ వారిని పిలిపించి ల్యాండ్ ఎక్విజిషన్ త్వరితంగా జరిపించి రెండు నెలలో, మూడు నెలలో ఒక గడువు పెట్టి పని పూర్తి చేస్తారా?

శ్రీ కె. జానారెడ్డి :— మునిసిపల్ డిపార్టుమెంటు, హుడా ద్వారా భూమి సేకరణ జరిగి ఆర్ అండ్ బి వారికి స్వాధీనం చేయవలసివుంది. హుడా వారు భూసేకరణ చేపట్టి వున్నారు. వారు భూమి మాకు అప్పగించిన తరువాత మేము ఎస్టిమేట్ చేయవలసివుంది. మొత్తం 229.24 ఎకరాల భూమి సేకరించవలసివుంది. ఇందులో గాను హుడా 125 ఎకరాలు సేకరించింది. మిగత 25.8 ఎకరాలు కూడా సేకరించింది. ఇంకా 78.97 ఎకరాలు సేకరించవలసివుంది. దానికి పట్టణ భూగరిష్ట పరిమితి చట్టం క్రింద ఆమోదం అందవలసివుంది. ఇందుకు పట్టణ భూగరిష్ట ప్రత్యేక అధికారి ఆదేశాలు ఇవ్వబడినవి, మిగిలిన భూమిని సేకరించి ఆర్ అండ్ బి కి స్వాధీన పరచవలసిందిగా ఆ డిపార్టుమెంటుకు లెటర్ వ్రాయడం జరిగింది. ఫండ్స్ విషయంలో 300 లక్షలు స్పెషల్ ప్రోగ్రాం క్రింద హుడా తీసుకోవాలని మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటుతో కరెస్పాండెన్స్ జరుపుతున్నది. మాకు అందచేసిన వెంటనే మేము చేస్తాము. [illegible] కిలోమీటర్ల పైన వున్న రోడ్డులో 16 8 కిలోమీటర్లు మునిసిపల్ ఆధీనంలో చేస్తున్నారు. మిగిలింది ఆర్ అండ్ బి వారి ఆధీనంలో చేస్తున్నారు. రు. 16 కిలోమీటర్ల రోడ్డులో 9 కిలోమీటర్లు పూర్తి అయింది, ఇంకా 7 కిలోమీటర్లు చేయవలసి వుంది. డబ్బు వెంటనే ప్రొవైడ్ చేయవలసిందిగా కోరాము

శ్రీ ఎం. బాగారెడ్డి :— హుడా, మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ వారు గాక ప్రభుత్వం ఎంత డబ్బు కేటాయిస్తున్నది? ఇది చాలా ముఖ్యమైన రోడ్డు కనుక ఎంత కాలములో పూర్తి చేస్తారో ఒక ఫిక్సెడ్ టైమ్ చెప్పగలరా? ల్యాండ్ ఎక్విజిషన్ ఎప్పుడు పూర్తి అవుతుందో చెప్పగలరా?

శ్రీ కె. జానారెడ్డి :— నా శాఖకు సంబంధించి ఎస్టిమేట్ చేసే బాధ్యత మాత్రమే ఆర్ అండ్ బి కి వున్నది. కనుక ఎప్పుడు పూర్తి అవుతుందనే దానికి సమాధానం చెప్పే బాధ్యత నేను తీసుకోలేను.

**Mr. Speaker :—** I am postponing this question.

శ్రీ ఎ. నరేంద్ర :— మేము అడిగే ప్రశ్నలకు కూడా సమాధానం సిద్ధంగా వుంచవలసిందిగా తాము చెప్పండి. మా ప్రశ్నలను కూడ ఇప్పుడు అనుమతించండి అధ్యక్షా, ఆ ఇన్ఫర్మేషన్ తీసుకోమనండి.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— అధ్యక్షా, నేను ప్రశ్నను ఉపసంహరిస్తున్నాను. దాని ప్రొసీజర్ ఏమిటంటే మంత్రిగారు తనకు సంబంధించని ప్రశ్న కాబట్టి సంబంధిత మంత్రికి పంపిస్తారు. ఇప్పటివరకు అది జరగలేదు.

Mr. Speaker :— It is a complicated question. Infact, this question should have posted to Muncipal Administration. Some how it has come up So, I am postponing question.

శ్రీ ఎ. నరేంద్ర :— ఇంకా 647 లక్షలు కావాలంటే ఈ బడ్జెట్‌లో కేవలం 51 లక్షలు మాత్రమే చూపించారు. మరి ఎప్పటికి ఇది పూర్తవుతుంది ?

శ్రీ కె జానారెడ్డి :— 1988 మార్చి వరకు పూర్తి అవుతుంది.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— హైదరాబాద్ పట్టణం చుట్టూ రింగ్ రోడ్డు వేస్తున్నారు అది ఆర్ అండ్ బి మినిస్టరుకు సంబంధం లేదని, మునిసిపల్ శాఖ మంత్రికి సంబంధించినదని పోస్టుపోన్ చేస్తున్నారు. హైదరాబాద్ పట్టణం చుట్టూ వేసే రింగు రోడ్డులో రెండు రకాల రోడ్లు ఉన్నాయని అంటున్నారు. అవి ఇన్నర్ రోడ్డు, ఔటర్ రోడ్డు. ఇన్నర్ రోడ్డు మునిసిపల్ శాఖ మంత్రికి సంబంధించిందా ? ఔటర్ రోడ్డు ఆర్ అండ్ బి శాఖ మంత్రికి సంబంధించిందా ? వాటి ఎస్టిమేట్సు ఏమిటి ? వాటి పరిస్థితి ఏమిటి ?

శ్రీ కె. జానారెడ్డి :— నేను మొత్తం ఎస్టిమేట్సు చెప్పాను. ఇది ఆర్ అండ్ బికి సంబంధించిందా అని అడిగారు. ఆర్ అండ్ బి ఎగ్జిక్యూషను మాత్రమే చేస్తుంది. భూమి సేకరించి డబ్బు ప్రొవైడ్ చేస్తే ఆర్ అండ్ బి వారు ఏజన్సీగా పని చేస్తారు.

మిస్టర్ స్పీకరు :— నేను ఈ ప్రశ్నను పోస్టుపోన్ చేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :— పేమెంటు ఆఫ్ ఇంప్రూవ్మెంటు ఎక్విజిషనుకు సంబంధించి 1980లో జి. ఒ. ఇష్యూ చేశారు ఆ జి. ఒ. అధ్యక్షులవారికి పంపిస్తాను. మంత్రిగారికి వివరాలు తెలియకుండా సభకు వచ్చారు.

మిస్టర్ స్పీకర్ :— అది నాకు పంపించండి.

**Setting up of Disney Complexes**

116—

***911-Q. - Sarvasri N. Amaranatha Reddy (Vayalpadu), and Gangineni Venkateswara Rao (Vinukonda) :— Will the Minister for Social Welfare and Tourism be pleased to state :**

(a) whether the Government have decided to set up Disney (America) land type complexes in the State ;

(b) whether there is any proposal to set up one such Complex at Thirupathi ;

(c) the facilities and attractions that would be available at the centres ; and

(d) the estimated expenditure for the said centres ?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి కె. ప్రతిభా భారతి :—

ఎ) అవునండీ.

బి) అవునండీ.

సి) ఈ విషయం ప్లానింగు దశలో ఉంది. వివరాలు ఇంకా తయారు చేయవలసి ఉంది.

డి) అంచనాను కూడా ఇంకా తయారు చేయవలసి ఉంది.

శ్రీ గింగినేని వెంకటేశ్వరరావు :— అమెరికాలో ఉన్న విధంగా డిస్నీలాండ్ ఏర్పాటు చేయుటకు ఏమైన కార్యక్రమాలు తీసుకున్నారా ? ఆ వివరాలేమిటి ? నాగార్జున సాగర్‌లో రష్యా నౌక ఒకటి ఉంది. దానిని యాత్రకు ఉపయోగిస్తున్నారా ? దానికి చార్జి ఎలాగా తీసుకొంటున్నారు ? డిస్నీ లాండ్ కాంప్లెక్సులకు ఎంత ఖర్చు చేయబోతున్నారు ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— నాగార్జునసాగర్‌కు సంబంధించి గౌరవనీయులైన సభ్యులు ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే దానికి జవాబు ఇవ్వడం జరుగుతుంది. అమెరికాలో డిస్నీలాండ్ ఉ చి. వరల్డు డిస్నీ అనేవారు ఈ డిస్నీ లాండును రూపొందించడం జరిగింది. అక్కడ కొన్ని వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఒక్కొక్కరికి దీని ప్రవేశ రుసుం 25 డాలర్లు తీసుకొనడం జరుగుతుంది. ఇందులో రైఫిల్ సూటింగ్సు, సబ్‌మెరీన్సు, కొండలమీదుగా వెళ్ళె రైలు యాత్రలు— ఇటువంటివన్నీ ఉన్నాయి. మన రాష్ట్రానికి సంబంధించి ఈ ప్రదర్శన శాలను తిరుపతి దగ్గర ఏర్పాటు చేస్తే బాగుంటుందనే ఆలోచన ఉంది. అక్కడ చారిత్రాత్మక, పౌరాణిక సంబంధమైన దృశ్యాలను యంత్రసహాయంతో ప్రదర్శిస్తే బాగుంటుందనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని మనవి చేస్తున్నాను.

శ్రీ గంగినేని వెంకటేశ్వర రావు :— ఇప్పటికి ఎంత ఖర్చు పెట్టారు?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ప్రిలిమినరీ స్టేజిలోనే ఉందని నా జవాబులో చెప్పాను.

శ్రీ గంగినేని వెంకటేశ్వరరావు :— ఎస్టిమేటు ఎంత? ఎంత ఖర్చు పెట్టవలిచారు?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ఎస్టిమేట్సు ఇంకా తయారు చేయడం జరుగలేదు.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— తిరుపతి దగ్గర ఏర్పాటు చేస్తామని అన్నారు, చాలా సంతోషం. అమెరికాలో ఫ్లోరిడాలో, లాస్ ఏంజిల్స్‌లో ఉన్న డిస్నీ లాండులాగా లేక ఇప్పుడు జపాన్‌లో మొదలు పెడుతున్నటువంటి డిస్నీ లాండులాగా పెడుతున్నారా? అది తిరుపతిలో ఏ ప్రాంతంలో పెట్టవలెననుకున్నారు? తిరుపతి పట్టణంలో రెణిగుంట వైపు పెట్టాలని అనుకొంటున్నారా లేక చంద్రగిరి వైపు పెట్టాలని అనుకొంటున్నారా? దానిని ఎప్పటికి పూర్తిచేస్తారు?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— వరల్డు డిస్నీ చేత రూపొందించబడిన డిస్నీ లాండు అమెరికాలో ఎక్కడైతో ఉందో ఆ డిస్నీ లాండు సంబంధించినదని మనవి చేస్తున్నాను. లాండు ఎంతైనా అవసరం ఉంది. లాండు ఎక్కడ ఎవైలబుల్‌గా ఉందనే విషయం గురించి తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు 13-7-1985న ఒక లెటరు వ్రాసాము. అమెరికాలో ఏదైతే డిస్నీ లాండు ఉందో ఆ విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుంది కాని అంత లార్జి స్కేలులో మాత్రం కాదని మనవిచేస్తున్నాను. అమెరికాలో కొన్ని వేల ఎకరాలను ఆ కార్యక్రమానికి వారు తీసుకొనడం జరిగింది. ఇక్కడ మనకు సంబంధించి స్మాల్ స్కేలులో లాండు కావలసి ఉంది. అందుచేత ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు లాండు గురించి లెటరు వ్రాసాము. వారినుంచి ఇంకా రిప్లయి రావలసి ఉంది.

శ్రీ పి. సాంబశివరాజు (సత్తివాడ) :— ఈ మధ్య మంత్రులు విదేశీ యాత్రలు చేస్తున్నారు, డిస్నీ లాండు కాంప్లెక్సు ఏర్పాటుచేసే ముందు శ్రీమతి ప్రతిభా భారతిగారు అమెరికా వెళ్ళి అక్కడున్న డిస్నీ లాండు కాంప్లెక్సును చూసి వస్తారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ప్రస్తుతానికి అటువంటి ఆలోచన లేదు. తరువాత అవసరమైతే వెళ్ళడం జరుగుతుందేమో.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— దీనికి అంచనాలు లేవు, ఎస్టిమేట్సు లేవని మంత్రిగారు చెప్పారు ఇది కేవలం ఊహాగానంగా కనిపిస్తున్నది.

دل کے بھلانے کو غالب یہ خیال اچھا ہے۔

అన్నట్లు మనము గూడా ప్రతిష్ఠ చేసుకోవడానికి ఉద్దేశించినట్లు కనిపిస్తున్నది. నేను అమెరికాలో ఉన్నటువంటి డిస్నీలాండు చూసాను, జపాన్‌లో ఉన్న డిస్నీలాండును చూసాను. ఇది చేయను ప్రయివేటువారు ముందుకు వస్తున్నారా లేకపోతే గవర్నమెంటు అంత డబ్బు ఖర్చు చేస్తుందా? పెడతామని ఊహించుకొంటున్నారా?

دل کے بہلانے کو غالب یہ خیال اچھا ہے۔

అంటే చాలా సంతోషం.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ఆలోచన కాదు ఏర్పాటు చేయాలనే ఉద్దేశం ఉండటంవల్ల —-3-1985న ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో ఒక మీటింగు ఏర్పాటు జరిగింది. 10, 20, 30 ఎకరాల లాండుఉంటే ఒక కార్యక్రమంచేయడం జరుగుతుంది. 100 ఎకరాలు ఉంటే దానికి సంబంధించిన ఎస్టిమేట్సు చేయడం జరుగుతుంది. 1000 ఎకరాలు ఉంటే దానికి సంబంధించిన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. అందుచేత తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారికి 13-7-1885 న టూరిజం కార్పొరేషను ఛైర్మన్‌గారు ఒక లెటరు వ్రాసారు—లాండు ఎవైలబిలిటీ గురించి వారినుంచి జవాబు వచ్చిన తరువాత తగు చర్య తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఆర్. చెంగారెడ్డి :— తిరుపతిలో నిర్మించే డిస్నీ లాండు కాంప్లెక్సుకు అయ్యే ఖర్చును ప్రభుత్వం భరిస్తుందా లేకా తిరుమల తిరుపతి దేవస్థానం భరిస్తుందా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— లాండు దొరికిన తరువాత ఎస్టిమేటుచేసి తరువాత కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది.

శ్రీ ఎ. నరేంద్ర :— డిస్నీ లాండు మీద ముఖ్య మంత్రి శ్రీ ఎన్.టి. రామారావుగారి గురించి శ్రీ రాజీవ్‌గాంధీగారు ఒక కామెంటు చేసారు. తిరుపతిలో డిస్నీ లాండు కోసం పెదటడం ఏమిటి ? సినిమా రంగంలోనుంచి వచ్చిన రామారావు ఆంధ్ర ప్రదేశ్‌ను ఏలుతుండగా ఆంధ్ర ప్రదేశ్ నే డిస్నీ లాండు కాంప్లెక్సు చేసి వేయండని ఆయన అన్న మాట వాస్తవమా ?

మిస్టరు స్పీకరు :— చీఫ్ మినిస్టరుగారి పేరు ఇక్కడ తీసుకొనిరావద్దు.

శ్రీ ఎ. నరేంద్ర :— అది ప్రయిం మినిస్టరు శ్రీ రాజీవ్‌గాంధీగారు చేసిన కామెంటు.

మిస్టర్ స్పీకర్ :— ప్రశ్నలు నెంబరు 117 మరియు 118 ప్రశ్నలపై పోస్టుపోన్ చేస్తున్నాము.

(On Nos 117 and 118 was postponed)

## BHEEMA PROJECT

119—

*15–Q—Sarvasri. Ravindranath Reddy (Alampur) N. Indra-Sena Reddy (Malakpet) C. Narsi Reddy (Makthal) P. Chandra Sekhar (Mahaboob Nagar) and M Krishna Reddy (Jadcherla) Will the Minister for Minister for Major and Medium Irrigation be pleased to State :

(a) whether is is a fact that the people of Mahabubnagar district particularly Matkal, Kalwakurthy, Alampur taluks have submitted a memorandum to start Bheema Project according to original plan; and

(b) if so, the action taken by the Government thereon?

పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి (శ్రీ [illegible] కృష్ణమూర్తి)

(ఎ) భీమా ప్రాజెక్టును కర్నాటక, ఆంధ్రప్రదేశ్ ల అంతర్ రాష్ట్ర ఉమ్మడి ప్రాజెక్టుగా చేపట్టవలసిందని మహబూబ్‌నగరు జిల్లా ప్రజలు కోరుకున్నారు.

(బి) ఉమ్మడి ప్రాజెక్టుగా భీమ ప్రాజెక్టును చేపట్టడానికి కర్నాటక ప్రభుత్వం ముందుకు రావడం లేదు. మన రాష్ట్ర భూభాగంలోనే భీమా ప్రాజెక్టునుండి ఎత్తిపోతల పథకాన్ని గురించి దర్యాప్తు జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దాని ప్రకారం సవివరంగా దర్యాప్తు జరపడం కోసం 9-12-1982 తేదీ గల నీ. పారుదల శాఖ ఎం.ఎస్.నెం. 510 జి.ఓ.లో ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. దీనికోసం, మహబూబ్‌నగర్‌లో ప్రధాన కార్యస్థానంలో రెండు దర్యాప్తు డివిజన్లను మంజూరుచేశారు. దర్యాప్తు పని చాల వరకు జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్, ఆత్మకూరు, వనపర్తి కొల్లాపూర్ తాలూకాలకు చెందిన 2 లక్షల ఎకరాలకు నీటి పారుదల కల్పించడానికి పథకం ఉద్దేశించడమయింది.

9-30 a. m. శ్రీ ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి :— సర్వే ఎంతవరకు వచ్చింది. ఎస్టిమేటు కాస్టు ఎంత? ఏడవ ప్రణాళికలో కేటాయింపు ఎంత చేశారు?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— ఫీజిబిలిటీ రిపోర్టు తయారు చేయడం జరిగింది. ఏప్రిల్ 85లో ఇచ్చారు దీని ప్రకారం ఎస్టిమేటు కాస్టు దాదాపు రు. 226 కోట్లు అవుతుంది. ఏడవ ప్రణాళికలో బడ్జెటు కేటాయింపు చేయలేదు. కానీ ఈ సంవత్సరం 1985 రిలీఫు ఒక లక్ష రూపాయలు ఇన్వెస్టిగేషన్‌కు కేటాయించడం జరిగింది.

శ్రీ సి నర్సిరెడ్డి :— ఈ ప్రాజెక్టు పాత హైదరాబాదు రాష్ట్రం ఉన్నప్పుడే సర్వే జరిగి, ప్రాజెక్టు నిర్మాణం చేయాలని నిర్ణయం జరిగిన మాట వాస్తవమా? ఆ విషయం ప్రభుత్వ రికార్డులో ఉందా? దీనిని ఎందుకు ప్రక్కకు పెట్టారు? మహబూబ్‌నగర్ జిల్లాలో తుంగభద్ర, కృష్ణ, భీమా జీవనదులు ఉన్నప్పటికి ఇంతవరకు ప్రయోజనం జరగలేదు. నీరు ఎక్కడినుండి ఎలొకేట్ చేస్తారు?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :— పాత హైదరాబాదు రాష్ట్రంలో సర్వే చేయడం జరిగింది. 1956లో స్టేట్స్ రీఆర్గనైజేషను జరిగినప్పుడు గుల్బర్గా కర్ణాటక రాష్ట్రానికి పోవడం జరిగింది. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం దీనిని లిమిటెడ్ పథకంగా చేపట్టారు. మేము దీనిని జాయింట్ పథకంగా చేపట్టాలని అడగడం జరిగింది. కర్ణాటకలో ఎక్కువ సబ్‌మర్జన్సు ఉంటుంది కాబట్టి వారు ఎక్కువ ఉత్సాహం చూపించడం లేదు. వెనుకబడిన ప్రాంతం దృష్టిలో పెట్టుకొని దీనిని ఎత్తిపోతల పథకంగా తీసుకోవడం జరుగుతుంది. రెండు డివిజన్సు కూడా పెట్టాము. దీనికి ట్రిబ్యునల్ వాటర్ ఎలకేట్ చేయలేదు. మేము ఎక్స్‌పర్ట్ కమిటీ చేయడం జరిగింది. ఎలొకేషన్‌లో వాటర్ ఏమన్నా ఉంటే దీనికి ఉపయోగించుకోవడం జరుగుతుంది.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఇది చాలా ముఖ్యమైన విషయం-హాఫెన్ అవర్ డిస్కషన్ ఎలౌ చేయండి.

(జవాబు లేదు)

## Vamsadhara Project

120—

*600-Q.-Sri N. Raghava Reddy (Nakrekal) :— Will the Minister for Major and Medium Irrigation be pleased to state :

(a) whether an agreement has been reached with the Government of Orissa regarding the Vamsadhara proect II Stage: and

(b) if so, the steps taken by the Government to get the final clearance for the Project?

శ్రీ కె. ఇ. కృష్ణమూర్తి :—

(ఎ) 1984లో ఫిబ్రవరిలో కేంద్ర జలసంఘం అధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వ అధికారులు- ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వఅధికారులు ఆ ప్రాజెక్టు స్థలంగురించి ఉమ్మడిగా సర్వేను నిర్వహించి, అవసరమైన సమాచారాన్ని ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసారు. పరిష్కారం కావలసివున్న అంశాలపై నిర్ణయాలు తీసుకోవడం కొసం ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా ప్రభుత్వాల ధికారులు, కేంద్రజలసంఘం అధికారులు, 9-2-1985 తేదీన భువనేశ్వర్‌లో సమావేశమయ్యారు. వంశధార ప్రాజెక్టు 2వ దశ విషయంలో, సాంకేతికపరమైన అన్ని అంశాలపైన స్థూలమైన ఒప్పందం కుదిరింది. ఒరిస్సా భూభాగంలో భూములుముంపుకు గురికావడం వంటి ఇతర అంశాలపై ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రులు జరిపే ఉన్నతస్థాయి సమావేశంలో నిర్ణయించవలసినని కూడా ఆ సమావేశంలో నిర్ణయించడం జరిగింది.

(బి) పై సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని అనుసరించి, గౌరవనీయులైన మన ముఖ్యమంత్రిగారు, 4-3-1985 తేదీన, 3-6-1985 తేదీన కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖ మంత్రిగారికి లేఖలు వ్రాశారు. పరిష్కారం కావలసివున్న అంశాలపై నిర్ణయాలు తీసుకోవడానికి వీలుగా ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా ముఖ్యమంత్రుల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఆ లేఖలలో కోరడం జరిగింది. కేంద్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి 15-6-85 తేదిన హైదరాబాదుకు వచ్చినప్పుడు సాధ్యమైనంత త్వరలో ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదాన్ని పొందడానికి వీలుగా సంయుక్త సమావేశాన్ని ఏర్పాటుచేయవలసిందిగా, మన ముఖ్య మంత్రిగారు కేంద్ర మంత్రిగారిని కోరగా, ఆ విధంగా సాధ్యమైనంత త్వరలో సమావేశం ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చారు.

(L.A.Q Pastponed from 13-8-1985)

## Polytechnics in the State

19—

*728-Q.-Sri C- Narsi Reddy :— Will the Minister for Youth Services, Sports and Technical Education be pleased to state:

(a) the nubmer of polytechnie colleges that have been sanctioned in the State during the year 1984-85: and

(b) the places thereof ?

(ఎ) 1984-85లో రాష్ట్రంలో మంజూరు చేసిన పాలిటెక్నిక్ కళాశాలలు ఎన్ని.

(బి) అవి ఎక్కడ ఉన్నాయి?

సాంకేతిక విద్యాశాఖా మంత్రి (శ్రీ సి. హెచ్. అయ్యన్నపాత్రుడు) :--

(ఎ) (బి) 1984-85 సంవత్సరంలో ప్రభుత్వం మంజూరు చేసిన పాలిటెక్నికులు, రాష్ట్రవ్యాప్త ఇన్‌స్టిట్యూషన్లు. అవి ఉన్న ప్రదేశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :—

| | | | |
|---|---|---|---|
| 1. | రాష్ట్రవ్యాప్త ఫార్మసీ ఇన్‌స్టిట్యూటు | — | కర్నూలు, |
| 2. | సంజయ్ గాంధీ స్మారక ప్రభుత్వ పాలిటెక్నిక్ | — | వనస్థలిపురం, రంగారెడ్డి జిల్లా. |
| 3. | మహిళల ప్రభుత్వ పాలిటెక్నిక్ | — | భీమునిపట్నం, |
| 4. | మహిళల ప్రభుత్వ పాలిటెక్నిక్ | — | నెల్లూరు, |
| 5. | రాష్ట్రవ్యాప్త టెక్స్‌టైల్ టెక్నాలజీ ఇనిస్టిట్యూటు | — | గుంటూరు, |
| 6, | ప్రైవేటు అన్‌యిడెడ్ పాలిటెక్నిక్ | — | బనగానపల్లి, కర్నూలు జిల్లా, |
| 7. | కొత్తగూడెంలో పూర్తిస్థాయి పాలిటెక్నిక్‌గా మార్చిన ప్రభుత్వ మైనింగు ఇన్‌స్టిట్యూట్ | — | కొత్తగూడెం, |

శ్రీ సి- నర్సిరెడ్డి :— ఇప్పుడు చెప్పినటువంటి యీ 7 పాలిటెక్నిక్ కాలేజీలు యేవైతే నూతనంగా స్థాపించబడనాయో యిందులో చెప్పబడిన వనస్థలిపురం ది పాతదే. క్రొత్తదని చెప్పినారు. రెండవది కొత్తగూడెంలో కాలేజీ కూడా క్రొత్తదని చెప్పినారు. కాని యీ 7 కాలేజీలు చూస్తే యివి వెనుకబడిన ప్రాంతాలలో యెక్కడా కూడా యివ్వలేదు. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో యీ విధంగా యెందుకు ఓవర్‌లుక్ చేస్తున్నారో మంత్రిగారు చెబుతారా ?

శ్రీ సిహెచ్. అయ్యన్న పాత్రుడు :— అధ్యక్షా, యీ వనస్థలిపురం, కొత్త గూడెంకు సంబంధించినవి క్రొత్తవి అని చెబుతున్నారు. 1984-1985 సంవత్సరం లోనే దీనికి కేటాయింపు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు తెలంగాణా ప్రాంతం

మంత్రిగారు సమ దృష్టిలో చూడడం లేదని చెప్పినారు, అది వాస్తవం కాదు. గౌరవ సభ్యుల జిల్లాలో రెండు పాలిటెక్నిక్ కాలేజీలు ఉన్నాయనేది గమనించాలి.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఈ 7 కాలేజీలు ఉన్నాయంటే- తెలంగాణాలో ఒకటి కూడా యివ్వలేదని చెబుతున్నాను. ఇందులో రెండు కాలేజీలు వ్రాసినారు. ఇదివరకు ఉన్న కాలేజీలే అప్‌గ్రేడ్ చేసినారు. కాని నూతనంగా యే విధంగా వేరే జిల్లాల్లో యిచ్చినారో అట్లా తెలంగాణాలో ఒకటి కూడా యెందుకు యివ్వలేదు ?

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు :— వచ్చే సంవత్సరం 1986-87 ప్లాన్‌లో యిన్‌క్లూడు చేయడం జరిగింది. కరీంనగర్ అండ్ అదిలాబాద్, మెదక్ అండ్ రంగారెడ్డి, మహబూబ్‌నగర్ అండ్ నల్గొండ జిల్లాల్లో ఒక్కొక్క పాలిటెక్నిక్ కాలేజ్ ఓపెన్ చేయడానికి ఒక మాస్టర్ ప్లాన్ చేయడం జరిగింది.

శ్రీ కె. నాగేశ్వరరావు :— కొత్తగూడెంలో మైనింగ్ యినిస్టిట్యూషన్‌ను పాలిటెక్నిక్ కాలేజీగా చేసినారు. అది క్రొత్త కాలేజీకాదు. భద్రాచలంలో కూడా క్రొత్త పాలిటెక్నిక్ కాలేజీని యిస్తామని చెబుతున్నారు. అది ఎంతవరకు నిజం ?

శ్రీ సిహెచ్. అయన్నపాత్రుడు :— 1985-86 లో క్రిందటి సంవత్సరం కొన్ని పాలిటెక్నిక్ కాలేజీలు యివ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. పలమనేరు, కడప, నిజామాబాద్. అనంతపురం, ట్రయిబల్స్ కొరకు భద్రాచలంలో అట్లాగే శ్రీశైలం, నర్సీపట్టణం, హైదరాబాదు ఓల్డుసిటీలో పాలిటెక్నిక్ కాలేజీ ఓపెన్ చేయడానికి 1985-86 లో ప్లాన్ చేయడం జరిగింది.

శ్రీ ఎస్. విజయరామరాజు :— గత సంవత్సరం అప్పటి విద్యాశాఖా మంత్రిగా ఉన్న ఆనంద గజపతిరాజుగారు భద్రగిరి వచ్చినప్పుడు, భద్రగిరి ఏజన్సీ ప్రాంతం కాబట్టి అక్కడ పాలిటెక్నిక్ కాలేజీ యిస్తామని గవర్నమెంటు తరపున వాగ్దానం చేసినారు. దానిని పుల్‌ఫిల్ చేసి భద్రగిరిలో పాలిటెక్నిక్ కాలేజీ యివ్వడానికి మీ దగ్గర అటువంటి ప్రతిపాదన ఉందా? లేక దానిని రిజక్టు చేస్తారా?

Mr. Speaker :— Here, the question relates to the equipment that has been sanctioned during 1984, Your question is not relevant.

Sri S. Vijayarama Raju :— Sir, my suplementary relates to that only. There was already an Assurance ,

Mr. Speaker :— If there are Assurances from the Treasury Benches you can still refer the matter to the Assurance

Committee. But this is not the procedure here, even to the Minister to allow. I am not going to allow such things in future.

శ్రీ సి. హెచ్. అయ్యన్నపాత్రుడు :— ఇది సెపరేట్ క్వశ్చన్.

శ్రీ ఎం. బాగారెడ్డి :— మంత్రిగారు యీ పాలిటెక్నిక్ కాలేజీ ఓపెన్ చేసేందుక క్రైటేరియా యేమి పెట్టినారో చెప్పగలరా? పర్సంటేజ్ ఆఫ్ లిటరసీ కాని పర్సంటేజ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషను కాని మన రాష్ట్రంలో సమానంగా లేదు. ఏ జిల్లాలో అయితే తక్కువగా ఉందో అది పూర్తి చేయడానికి యే నిర్ణయం తీసుకుంటున్నారు? తెలంగాణా రాయలసీమలో యింతకు పూర్వం ఉన్నటువంటి ప్రభుత్వం లోకల్‌వారికి ప్రిఫరెన్సు యివ్వాలని, సర్టెన్ కోటా పెట్టాలని నిర్ణయం చేసింది. ఈ గవర్నమెంటు వచ్చిన తర్వాత యిటువంటి నిబంధనలు తీసివేసి మొత్తం రాష్ట్రంలో యెక్కడ ఉన్నా కాని, వారిని తీసుకోవాలంటే తెలంగాణా ప్రాంతంలో కాని రాయలసీమ ప్రాంతంలో కాని పాలిటెక్నిక్ కాలేజీలో కాంపిటీషన్ పెట్టినందుకు ఆనాడు రూ. 3 లక్షలు, రూ. 4 లక్షలతో కట్టి యిచ్చిన బిల్డింగ్సు ఉన్నాయి. యివన్నీ చూస్తే యీ ప్రభుత్వం వచ్చిన తర్వాతపరిస్థితి యేమిటంటే ఇక్కడ లోకల్‌వారికి సీట్‌దొరకని పరిస్థితివచ్చింది. దానిని యెట్లా ఎడ్జస్టు చేస్తారు. లోకల్ వారికి దొరికే దానికి యెట్లా యేర్పాటు చేస్తారు, నేను చెప్పినట్లు క్రైటేరియా యేమిటి? యీ గేప్ పూర్తి చేయడానికి యెక్కడయితే ఎడ్యుకేషనల్‌గా బేక్‌వర్డునెస్ ఉందో దానిని పూర్తి చేయడానికి మీ ప్రపోజల్సు యేమిటి?

మిస్టర్ స్పీకర్ :— దానిని గురించి చెప్పండి.

శ్రీ సి హెచ్. అయ్యన్న పాత్రుడు :— ప్రతి జిల్లాలో ఒక బాలుర పాలిటెక్నికల్ కాలేజీ ఓపెన్ చేయాలని, అదే కాకుండా ప్రతి రెండు జిల్లాలకు ఒక మహిళా పాలిటెక్నిక్ కాలేజీ ఓపెన్ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. గౌరవ సభ్యులు చెప్పినట్లు జోనల్ యిన్‌స్టిట్యూషన్స్‌లో 85 పర్సెంట్ లోకల్ వారికి, 15 పర్సెంట్ నాన్ లోకల్ వారికి అవకాశం కల్పించడం జరిగింది.

శ్రీ ఎం. బాగారెడ్డి :— అది అమలు కావడం లేదు. దానికి యినస్ట్రక్షన్స్ యిస్తారో? ఏమి చేస్తున్నారంటే డైరక్టరుగారు కాని, ప్రిన్సిపాల్ కాని వాట్ లెస్ దెన్ 85 పర్సెంట్ అనే దానికి బదులు దానిని యేమి చేస్తున్నారంటే బయట నుంచి 85 పర్సెంటు, లోకల్ వారిని 15 పర్సెంటు తీసుకోవచ్చునని ఆ విధంగా చేస్తున్నారు. ఇది ఎంతవరకు వాస్తవము!

శ్రీ ఎం. బాలకృష్ణారావు (గన్నవరం) :— గన్నవరం పరిసర ప్రాంతంలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ స్థాపించే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉందా? ఆ ఉద్దేశ్యం ప్రకారం దానికి సంబంధించిన పాలిటెక్నిక్ కాలేజి స్థాపించే ప్రపోజల్ గవర్నమెంటు వద్ద ఉన్నదా?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :— గౌరవ సభ్యులు బాగా చెప్పినట్లు లోకల్ వారికి 60 పర్సెంటు ఉంది. దీని విషయంగా జరిగితే ప్రభుత్వం చర్య తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. గౌరవ సభ్యులు చెప్పినట్లు ప్రస్తుతం అటువంటి ప్రపోజల్ గవర్నమెంటు దగ్గర లేదు. వారు రిప్రజంటేషన్ ఇస్తే తప్పకుండా పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— క్రొత్త పాలిటెక్నిక్ కాలేజీల శాంక్షన్ గురించి చెప్పినారు. కేంద్ర ప్రభుత్వం, అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం విద్యా విధానంలో మౌలికమైన సంస్కరణలు తీసుకొని వచ్చే నిర్ణయాలు రాబోతున్నారు. వృత్తి విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలనేది దృష్టిలో ఉంచుకొని, ప్రస్తుతం ఉన్న పాలిటెక్నిక్స్, వృత్తి విద్యకు ఇంటిగ్రేట్ చేసి పెద్ద ఎత్తున అన్ని జిల్లాల్లో [illegible] రావడానికి పరిశీలించి తగిన ప్రయత్నాలు చేస్తారా?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :— ఇంతకు ముందే మనవి చేసినాను. ప్రతి జిల్లాలో ఒక బాలుర పాలిటెక్నిక్ కాలేజీ, ప్రతి రెండు జిల్లాలకు ఒక బాలికల పాలిటెక్నిక్ కాలేజీ ఓపెన్ చేయాలనేది ప్రభుత్వ నిర్ణయం. దానికంటె ఎక్కువ చేయడానికి ఫైనాన్సెస్ దృష్టిలో పెట్టుకొని చేయవలసి వస్తున్నది.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు :— నా పాయింట్ రీచ్ చేయలేదు, ప్రతి ఒక జిల్లాలో ఒకటి బాలురకు, ప్రతి రెండు జిల్లాల్లో ఒకటి బాలికలకు పి.సి. ఓపెన్ చేస్తామని అంటున్నారు. అది కాదు. ఇక్కడ ఉన్న స్కీము ప్రకారం రేపు రానున్న క్రొత్త విద్యా విధానం దృష్టిలో పెట్టుకొని మొత్తం ఎడ్యుకేషన్‌ను వృత్తి విద్యగా మార్చబోతున్న పథకాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ రెండింటిని [illegible] చేయడానికి చర్యలు తీసుకోవడానికి మీరు ఒకరే కాదు ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు వారితో ఆలోచన చేస్తారా?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు :— గౌరవసభ్యులు ఇచ్చిన సలహా చక్కని సలహా. విద్యా మంత్రితో సమావేశమై దానిపైన ఆలోచన చేస్తాము.

శ్రీ ఎం. గోపాలకృష్ణ (కాకినాడ) :— ఇప్పుడు పాలిటెక్నిక్స్‌లో ఉన్న మెకానికల్, ఎలక్ట్రానిక్సు కోర్సులు పాత కోర్సులు. ఈ నాడు అవసరానికి సంబంధించిన

కోర్సులు కెమికల్ టెక్నాలజీ, పేపర్ టెక్నాలజీ కోర్సులు యిప్పుడున్నటువంటి పాలి టెక్నిక్సు కాలేజీలలో పెట్టే ప్రతిపాదన ఉందా?

శ్రీ సి. హెచ్. అయ్యన్న పాత్రుడు:— ఈ సంవత్సరం 8 యిన్స్టిట్యూషన్స్‌లో ప్రత్యేకంగా కొన్ని కోర్సులు యింట్రడ్యూస్ చేయడం జరుగుతున్నది. గౌరవ సభ్యులు చెప్పినట్లు క్రొత్త సబ్జెక్ట్సు యింట్రడ్యూస్ చేయడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తుంది.

డా॥ పసు చంద్రమౌళి (చీరాల):- ప్రకాశం జిల్లా చీరాలలో కూడా మహిళా పాలిటెక్నిక్ కాలేజి కావాలని ఎప్లయి చేశాము. దాని గురించి ఆలోచన ఉన్నదా ?

శ్రీ సి.హెచ్. అయ్యన్న పాత్రుడు .— దాని గురించి తప్పనిసరిగా ఆలోచన చేస్తాము.

శ్రీ యం. నాగారెడ్డి :— హైదరాబాదు చుట్టుప్రక్కల ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ రాబోతున్నది. వెహికల్ ఫ్యాక్టరీ వచ్చింది. వీటికి ఆటోమొబైల్ ట్రైన్డు పర్సన్స్ అవసరం ఉంటుంది. కాబట్టి ఈ కోర్సు కనుక మన రాష్ట్రములో ట్రైనింగు యివ్వక పోతే ఆ నెపము మీద బయట నుంచి వారిని తీసుకుని వచ్చి రిక్రూట్‌మెంటు చేసే అవకాశము ఉంటుంది కాబట్టి ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, వెహికల్స్ ఫ్యాక్టరీ వారితో మాట్లాడి వారికి ఏ సబ్జక్ట్సు అవసరముంటాయో తెలుసుకుని ఆ సబ్జక్ట్సులో ట్రైనింగు యిచ్చేం దుకు వారు కోరిన కోర్సులు ఇంట్రడ్యూస్ చేస్తారా ?

శ్రీ సి.హెచ్. అయ్యన్న పాత్రుడు :— తప్పకుండా ఆ విషయం ఆలోచన చేస్తాము.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— విశాఖపట్టణం జిల్లా నర్సిపట్నంలో తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి లోను కాగితపు మిల్లులకు సంబంధించి పేపరు పల్ప్‌టెక్నాలజీ స్థాపించేందుకు రూపురేఖలు దిద్దుకుంటున్నది. నర్సిపట్నంలోను, రాజమండ్రిలోను రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కాలేజీ పెట్టే ఆలోచన ప్రభుత్వం వద్ద ఉన్నదా ?

శ్రీ సి. హెచ్. అయ్యన్న పాత్రుడు :— పేపరు టెక్నాలజి సంబంధించిన విషయం ఆలోచనలో ఉంది. 1986 సంవత్సరము లో ఆ రెండు చోట్ల పాలిటెక్నిక్ కాలేజెస్ స్థాపించాలని ప్రభుత్వము ఆలోచన చేసింది. రెసిడెన్షియల్ కాదు. అది ఆర్డినరీ.

(Sri V. Sriramulu tried to put a supplementary)

Mr. Speaker :— I have been giving a chance to you, You cannot insist like that. I will not allow you. Please sit down

Question No. 39 (*181)

Postponed at the request of the Member.

## SHORT NOTICE QUESTION AND ANSWER

120—A

Recruitment of Labourers in Singareni Collieries

SNQ. No. 1348-C : Sarvasri N. Narasimha Reddy, V. Sambaiah, C. Narsi Reddy, B. T. Pakirappa, G. Yadagiri Reddy, M. Mallesh, G. Mallesh, Mohd. Rajab Ali, B. Janardhan, C Vittal Reddy, Ch. Rajeswara Rao, M B. Chowhan, D. China Mallaiah and J. R. Pusparaj :— Will the Minister for Labour be pleased to state :

(a) Whether it is a fact that the management of Singareni Callieries Company recruited Labourers in the month of July 1985 neglecting the employment rules of notifying the vacancies:

(b) if so, the number of labourers recruited so far;

(c) the mode of selection of the labourers ;

(d) whether it is also a fact that the management received applications through news paper avertisements ;

(e) the reasons for advertising in the news papers when several eligible candidates are available in the employment exchange ; and

---

Q. No. 39 (*181) was postponed

(f) are there any directions from the Court for appointment of labourers directly ?

కార్మిక శాఖామంత్రులు (శ్రీ పి. ఇంద్రారెడ్డి) :—

(ఎ) అవును.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

(సి) నియామకాలు ఉపాధికల్పన కేంద్రాల ద్వారాను, ప్రకటనలు చేయడం ద్వారాను జరుగుతాయి.

(డి) ఉన్నది.

(సి) రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ఆదేశాలమేరకు అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థలు, స్థానిక సంస్థలతో కలుపుకుని కార్పొరేషన్లు తమ ఖాళీలను గురించి సంబంధించిన ఉపాధికల్పనా కేంద్రాలకు తెలియపరచటమే కాకుండా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతూ ప్రకటనలు కూడా చేయవలసిందని, వ్రాతపరీక్ష, మౌఖిక పరీక్ష నిర్వహించిన తరువాత ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది.

(ఎఫ్) 63 కేసులలో వారిని సింగరేణి బొగ్గుగనులలో నియమించే విషయాన్ని పరిశీలించవలసిందిగా హైకోర్టు ఆదేశించింది.

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి (ముషీరాబాద్) :— సింగరేణి కాలరీస్ ఉద్యోగాల విషయంలో లక్షల రూపాయల కుంభకోణం జరిగిందని మంత్రిగారికి తెలుసుననుకుంటాను ఈ విషయములో ఇచ్చట శాసనసభలో గతములో డిస్కషన్ చేయడం జరిగింది అక్కడ మేనేజిమెంటు ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి నుంచి తీసుకోకుండా కోర్టు స్టే సాకుతో వారి యిష్టము వచ్చినట్లు, డబ్బులు తీసుకుని కార్మికులను ఎప్పాయింట్ చేయడం జరుగుతున్నది. ఎవరికి రావాలో వారికి ఉద్యోగాలు యివ్వకుండా వేరే వారిని డబ్బులు తీసుకొని, ఇన్ఫ్లూయన్సుఉంటే ఇన్ఫ్లూయన్సుతోను రిక్రూట్మెంటు చేయడం జరుగుతున్నది. అక్కడ కుంభకోణం జరిగింది. అది ఆర్థికపరమైనది అని తెలిసినట్లయితే ప్రభుత్వము వారి మీద ఏమి యాక్షను తీసుకుంటారో తెలవిస్తారా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— సింగరేణి కాలరీస్లో ఉద్యోగాల నియామకాల విషయంలో అవకతవకలు జరిగిన మాట వాస్తవమే. గత ప్రభుత్వాల హయాంలో జరిగినటువంటి విషయం నిజం. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత నీతి నిజాయితీ

గల అధికారి శ్రీ సి.పి. రావుగారిని నియమించారు. అట్లాంటి అవకతవకలు చేసినటు వంటి తత్సంబంధిత అధికారులు యొక్క గాని, దళారీల యొక్క గాని వివరాలు ఉంటే చర్యలు తీసుకుంటాము.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి (ఖైరతాబాద్) :— ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి నుంచి కాకుండా గవర్నమెంటు డిపార్టుమెంట్సు ఎడ్వర్టైజ్‌మెంటు పత్రికలలో యిచ్చి తీసు కుంటున్నారు. దాని నిరోధించేందుకు మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారో మంత్రిగారు తెలవిస్తారా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— ఉపాధి కల్పనా కేంద్రాలలో అవకతవకలు జరగ కుండా చూసేందుకు తత్సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశాము ......

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి :— నేను అడిగిన ప్రశ్న మంత్రిగారు అర్థము చేసు కోలేదు. కొన్ని గవర్నమెంటు డిపార్టుమెంట్సు ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి ద్వారా కాకుండా పత్రికలలో ఎడ్వర్టైజ్‌మెంటు యిచ్చి ఉద్యోగాలల్లోకి తీసుకుంటున్నారు? ఆ విషయంలో మంత్రిగారు అట్లాంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకుంటారా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— హైకోర్టు స్టే యివ్వడం జరిగింది. ఎక్జిక్యూటివ్ పరంగా ప్రభుత్వ పరంగా జి.ఒ. యివ్వడం జరిగింది. పేపర్సులో నోటిఫికేషను యిచ్చి ఉద్యోగాలలోకి తీసుకోవచ్చు.

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— ఇంటీరియం స్టే కోర్టు యిచ్చింది. ఈ ఈ ప్రభుత్వం ఆ కోర్టు స్టే వేకేట్ చేయటానికి ఏమి ప్రయత్నం చేసింది? పత్రికలలో గవర్నమెంటు డిపార్టుమెంట్సు ఎడ్వర్టైజుమెంటు యిచ్చి ఇంటర్వ్యూలు పెట్టి ఉద్యోగాల ల్లోకి తీసుకుంటున్నారు. ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలో 10, 12 సంవత్సరాలుగా రిజిష్టరు చేసుకుని సీనియారిటీ ఉన్నవారికి ఉద్యోగాలు రావడంలేదు. అంతా గందర గోళంగా ఉంది. అంతా అగమ్యగోచరంగా ఉంది. సీనియర్సును వదలివేసి ఈ రోజువ పాసు అయిన వారిని ఉద్యోగాలల్లోకి తీసుకుంటున్నారు. ఇది చాలా సీరియస్‌గా వ్యవ హారం కాబట్టి ఈ స్టే వేకేట్ చేసేందుకు ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకుంటున్నరు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— ప్రభుత్వ పరంగా కొంతరు పిటీషను దాఖలుచేశారు. హైకోర్టు తీర్పు కోసము ప్రభుత్వం ఎదురు చూస్తున్నది.

శ్రీ జి. మల్లేశ్ (ఆసిఫాబాద్) :— సింగరేణి కాలరీస్‌లో ఎన్నడూ భారతదేశ చరిత్రలో జరగని రీతిలో పరుగు పందేలు నిర్వహించి రిక్రూట్‌మెంటు చేస్తున్నారు. శ్రీ

సి.పి. రావుగారు పెర్సనల్ ఆఫీసరు. ఆయన ఆధ్వర్యంలో ఉద్యోగాలు అవసరం ఉంటే పరుగుపందేలు నిర్వహించి రిక్రూట్‌మెంటు చేస్తున్నారు. నిన్న మొన్న వచ్చిన వారికి కూడా ఇందులో పాల్గొనే అవకాశం ఉంటున్నది. ఈ విధంగా చేయడం వలన సినియారిటీ వారికి నష్టము జరుగుతున్నది. ఇది చాలా పెద్ద పరిశ్రమ. కొన్ని సంవత్సరాల నుంచి పనిచేసే కార్మిక కుటుంబాలలోని వారికి ఉద్యోగాలు యివ్వడంలో ఎట్లాంటి ప్రాధాన్యత లేకుండా పోతున్నది. సింగరేణి కాలరీస్ అభివృద్ధి కొరకు రైతుల నుంచి భూములు తీసుకున్నారు. వారి కుటుంబములో వారికి ఒకరికి ఉద్యోగం యివ్వాలని జి.ఓ. ఉంది. కాని ఆ విధముగా వారికి ఉద్యోగం యివ్వడం లేదు. కొంతమంది కార్మికుల ప్రాణాలు కాలరీస్‌లో పోతూ ఉంటాయి. అటువంటి వారి కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం యివ్వాలి. ఆవిధంగా కూడా యివ్వడం లేదు. భారతదేశములో ఎక్కడ లేనటువంటి రీతిలో పరుగు పందెములు పెట్టి రిక్రూట్‌మెంటు చేసే కార్యక్రమము అత్యంత దారుణంగా తయారు అయినది. ఇదిచాలా అసంతృప్తికారంగా తయారు అయినది. హైకోర్టులో స్టే ఉందనే కారణముతో ఎంప్లాయిమెంటు నుంచి రాకుండా తీసుకునే ప్రమాదం ఉంది. సింగరేణి కాలరీస్‌లోని కార్మికుల పిల్లల రిక్రూట్‌మెంట్ విషయంలో చాలా దారుణంగా ఉంది. యాజమాన్యం ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు. ప్రభుత్వము ఎలాంటి చర్యలు తీసుకొంటున్నారో తెలియచేయవలసిందిగా కోరుతున్నాను.

11.00 a.m. శ్రీ పి. ఇంద్రారెడ్డి :— సింగరేణి కాలరీస్‌లో కార్మికుల నియామకం విషయంలో కొన్ని పందాలలో పోటీలు నిర్వహించడం లాంటివి అక్కడున్న స్పెషల్ ఆఫీసరు టి. పి. రావు చేయడం జరుగుచున్నది. గతములో జరిగినట్లుగా మధ్యదళారీల చేతుల్లో నుండి తప్పించవలెననే ఉద్దేశముతో, లంచాలు వంటి వాటికి స్వస్తి చెప్పాలనే ఉద్దేశముతో, ఒక నూతన పద్ధతిలో పోటీలను పెట్టి, అందులో నెగ్గిన నిజాయితీపరులనే ఎన్నుకోవడం జరుగుచున్నది. పేపరు నోటిఫికేషన్ ద్వారాను ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి ద్వారాను వచ్చిన అభ్యర్థులను తీసుకోవడం జరిగింది. ఎలాటి అవకతవకలకు తావు లేదు. ఏమైనా వుంటే అవి మా దృష్టికి వస్తే తప్పక చర్యలు తీసుకొంటాము. భూములు కోల్పోయిన వారికి ఉద్యోగవకాశాలు కల్పించడం జరుగుతున్నది.

శ్రీ ఎం. బాగారెడ్డి :— హైకోర్టు ఇంటరిమ్ స్టే ఆర్డరు ఇచ్చినా రిక్రూటింగు ఆఫీసరుకు డిస్క్రిషనరీ పవర్స్ లేవని అంటున్నారు. ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజిద్వారా వచ్చిన వారిని సీనియారిటీ ప్రకారం తీసుకొమ్మని ప్రభుత్వము ఆర్డరు ఇస్తుందా? స్టే ఆర్డరు మీద కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసిందా?

శ్రీ సి. విఠల్‌రెడ్డి (నర్సాపూర్) :— గతములో ఈ ఇస్యూపై అవకతవకలు జరిగాయి. కనుకనే నాకు అర్థం అయిందేమిటంటే సుప్రీం కోర్టు ఇంటరిం స్టే ఆర్డరు

ఇష్యూ చేసింది. ఈ స్టే ఆర్డరు మూలంగా ప్రధాన ఉద్దేశము మంత్రి గారు స్పష్టంగా చెప్పాలి. కార్మికులు అక్కడ తరతరాల నుండి నివసిస్తున్నారు వారి పిల్లలకు నియామకం విషయంలో ప్రాధాన్యత ఇచ్చేలా ప్రభుత్వము ఆలోచిస్తుందా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— హైకోర్టు ఇచ్చిన ఇంటెరిం స్టే ఆర్డరు మూలంగా పరిణామాల విషయం ఇప్పుడే తమద్వారా సభ్యులకు తెలిపాను. హైకోర్టు స్టే ఆర్డరు ప్రకారం పేపరు ద్వారాను, ఎంప్లాయిమెంట్ ద్వారాను వచ్చిన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుచున్నది. ఇక్కడ ఇంటెరిం స్టే మీద ప్రభుత్వపరంగా కౌంటర్ అఫిడవిట్సు దాఖలు చేయడం జరిగింది. తీర్పు కొరకు వెయిట్ చేస్తున్నాము. ఉపాధికల్పన చట్టము లోని సెక్షన్ 4(1) ను అమెండ్‌వేసి, ఎక్కువగా ఉపాధికల్పన కేంద్రాలనుండి అభ్యర్థులను నియమించేటట్లు చూడాలని కేంద్రానికి వ్రాయడం జరిగింది.

గనుల్లో పనులు చేసే కార్మికులకు శరీర దారుఢ్యము అవసరము కాబట్టి, ఆ దారుఢ్యాన్ని కనుగొనుటకై పరుగు పందేలు పెడుతున్నారు.

శ్రీ సి. నర్సిరెడ్డి :— పెద్ద సంఖ్యలో సింగరేణి కాలరీస్‌లో కార్మికులు పని చేస్తున్నారు. అయితే అక్కడ రోస్టరు సిస్టం ఫాలో అవడం లేదు. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ? వస్తే ఏమి చర్యలు తీసుకొన్నారు ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— రిజర్వేషన్ తప్పకుండా పాటిస్తున్నాము. సభ్యులు చెప్పినది ప్రభుత్వ దృష్టికి రాలేదు. వస్తే తప్పకుండా చర్య తీసుకుంటాము.

శ్రీ మహమ్మద్ రజబ్‌అలీ (సుజాతా నగర్) :— గత అసెంబ్లీ సమావేశంలో ముఖ్య మంత్రి గారు ఒక వాగ్దానం చేశారు, మేమిచ్చిన సావధాన తీర్మానంపై. ఏమన్నా రంటే, లోకల్ కార్మికులు నష్టపోకుండా, భూములు పోగొట్టుకున్న వారికి ఉద్యోగము కలుగజేస్తామని వారు చెప్పారు. తరువాత అసెంబ్లీ అయిపోయింది. ఇప్పుడు యీ ఇష్యూ వచ్చింది. హైకోర్టు స్టే ఆర్డరుతో లోకల్ క్యాండిడేట్స్‌కు ఉద్యోగ అవకాశము లేదు. వారి రక్షణ కొరకు ప్రభుత్వము ఏమి చేస్తున్నది ? గతములో భూములు కోల్పోయిన వారికి, మైన్స్‌లో చనిపోయిన వారికుటుంబాల వారికి ఏమి చేస్తున్నారు ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— గతములో భూములు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు, గతములో గనులలో పనిచేసి చనిపోయిన వారి పిల్లలకు తప్పనిసరిగా ఉద్యోగాలలో వారికి ప్రాధాన్యత యివ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ మొహమ్మద్ రజబ్‌అలీ :— ఎట్లా పాలసీ లేదీ వుంది ? సి. ఎం. గారు వేరే పనిలో వున్నారు. గతములో సి. ఎం. గారు అస్యూరెన్స్ యిచ్చారు ?

వారికి తెలుసు అక్కడ డెడ్‌లాక్ పొజిషన్ ఏర్పడుతున్నది. ప్రభుత్వ అండర్ 1-10 a.m. టేకింగ్ కలిగినటువంటి కోల్ మైన్స్‌లో డెడ్‌లాక్ పొజిషన్ వచ్చే అవకాశముంది. ఈ అక్రమాలను గురించి ఏదైనా పట్టించుకోకపోతే అది పెద్దది అవుతుంది. అందుకని తమద్వారా కోరుతున్నాను. గతములో చీఫ్ మినిస్టరుగారు ప్రీవియస్ ఎసంబ్లీలో కూడా దీనికి వాగ్దానాలు చేసి ఉన్నారు. ఇలాంటి అక్రమాలు జరగకుండా సఫర్ అయినటువంటి కార్మికుల కుటుంబాలకు తప్పకుండా ఇది ఇచ్చే ఏర్పాటు చేస్తామని వారు చెప్పారు. ఈవేళ అదే మళ్ళీ పునరావృతం అయింది. ఇది ఎంతవరకు హనుమంతుడి తోకలాగ ఈ విషయాలు ఇట్లా పెరిగిపోవడం? దీనిని పరిష్కారం చేయడానికి ప్రభుత్వం ఇంటర్‌ఫియర్ కావాలని తమద్వారా నేను మనవి చేస్తున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— ముఖ్యమంత్రిగారు సభలో చెప్పిన ప్రకారంగా ఇది మొదటిసారిగా ఇక్కడ ఉద్యోగులకొరకు ఇంటర్‌వ్యూలు జరిగాయి. ఇంకా సెలక్షను జరగనే లేదు. సభ్యులు తొందరపడడం సబబు కాదు. ఈ ఎంపికలో తప్పనిసరిగా అక్కడ పని చేస్తున్నటువంటివారి పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

శ్రీ ఎ. ధర్మారావు(దుగ్గిరాల):— అధ్యక్షా, ఇప్పటికి ఒకటిన్నర సంవత్సరాలు అయింది. కోర్టు స్టే వచ్చి దానిని వెకేట్ చేయడానికి ఇంకా స్టెప్పు తీసుకోవడం లేదు. దానిమీద రిట్ అప్పీలుకి కూడా వెళ్ళవచ్చు, వెళ్ళలేదు. ఇంతలో ఓపెన్ ఎడ్వర్‌టైజ్‌మెంటు యిచ్చి రిక్రూట్‌మెంటు చేయమని జి.ఓ.ను ఇష్యూ చేశారు. ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి పర్పస్‌ని కంప్లీటుగా డిఫీటు చేశారు. ఇది ప్రభుత్వము వాన్‌టన్‌గా డెలిబరేటుగా చేస్తున్న పని అని అర్థం అవుతున్నది, ఈ సంవత్సరంన్నర నుంచి కూడా. స్థానిక సంస్థలు అన్నిటిలో కూడా ఆ రకమైనటువంటి రిక్రూట్‌మెంటులు జరుగుతూ వున్నాయి. ఇది అధికార పార్టీకి సంబంధించిన వ్యక్తులను రిక్రూట్‌మెంటు చేయడానికి అనుకూలంగా హైకోర్టు స్టేని వాన్‌టన్‌గా డిలే చేస్తున్నారని అర్థము అవుతుంది. త్వరగా స్టే వెకేట్ చేయించి ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిద్వారా మాత్రమే రిక్రూట్‌మెంటు జరిగేటట్లు స్టెప్పు తీసుకుంటారా ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— ప్రభుత్వ పరంగా ఏలాంటి జాప్యము జరగటంలేదు. న్యాయ సంస్థలలో జరుగుతున్నటువంటి జాప్యాలకు ఏమి చేయాలి చెప్పండి.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్షా, చాల ప్రధానమైన ప్రశ్నకి మంత్రిగారు ఎ.బి.సికి మంత్రిగారు అనుకూలంగా సమాధానం ఇస్తూ అది లేదు అని చెబుతూ టి. యి. ఎస్. లకు చెప్పిన సమాధానాల వల్ల మొత్తం ఎ. బి. సి. లకు చెప్పిన సమాధానాలు అంతా వ్యర్థము అయిపోయింది. నిజంగానే హైకోర్టు ఇంటరిమ్ స్టే ఆర్డరు వలన ప్రభుత్వానికి ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి ద్వారా రిక్రూట్ చేస్తూ తగిన రక్షణలు రిజ

ర్వేషనులు ఇస్తూ ఒక పద్ధతి ప్రకారం ఉద్యోగాలు ఇచ్చేటటువంటి ఆస్కారం లేకుండా పోయింది. పత్రికా ప్రకటన ద్వారా వచ్చిన వారందరిని అవసరమైతే పడుగుపందాలో కోడి పందాలో పెట్టి యీ పద్ధతిలో ఒక బ్లాక్ బోరు మెషనులో ఉద్యోగం ఇచ్చే పద్ధతి వచ్చింది. ఇది చాలా దురదృష్టకరం. అటువంటి జడ్జిమెంటే దురదృష్టకరం అని మనవి చేస్తున్నాను. ఇలాంటి దురదృష్ట కరమైనటువంటి పరిణామాన్ని ఎదుర్కోడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒకటిన్నర సంవత్సరాల నుంచి మరి ఎందుకు తగిన లీగల్ చర్య తీసుకో లేదు ? అవసరమయితే సుప్రీము కోర్టుకి పోయి ఎందుకు పరిశీలించలేదు ? ఈ పద్ధతిలో ఇతర రంగాలకు కూడా దీనిని వర్తింప చేస్తే ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజియొక్క ప్రయోజనమే పూర్తిగా లేకుండా చేస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వము ఏమి కావాలి, రాష్ట్ర ప్రజలు ఏమి కావాలి, రాష్ట్ర సమస్య ఏమి కావాలి ? కాబట్టి ప్రభుత్వము, ఒక్క లేబర్ శాఖ మంత్రి గారే కాదు రాష్ట్ర క్యాబినెట్ దీని పైన తక్షణం అత్యవసర చర్యగా ఆలోచించి తగిన పరిష్కార మార్గం చేస్తుందా ? ముఖ్యమంత్రిగారు శలవిస్తారా ?

శ్రీ ఎం. మల్లేష :— కేవలం 15 సంవత్సరాల క్రితం ఒక పెద్ద బావి మీద ఇంటర్వ్యూ జరిగింది. అప్పుడు జరిగిన రోజులలో అక్కడ ఉన్న మేనేజుమెంటుతో కొందరు దళారీలు ఒక్కటి అయి వారి ద్వారా కొన్ని అప్పాయింటుమెంట్సు జరిగాయి అని వారి పైన ఒక దోషము పెడితే అది మళ్ళి 6,7 బావులు సింగరేణి బావులు కూడి జనరలు మేనేజరు ఆఫీసులో ఇంటర్వ్యూ పెట్టారు. దాని ద్వారాగా ప్యూను దగ్గరనుంచి మొదలుకొని మధ్య దళారీ దగ్గరనుంచి మేనేజిమెంటు వరకు కూడా అక్కడ లంచాలు తీసుకోని డబ్బులు తీసుకోని వారంతా ఏకీభవించి, క్రోడీకరించి డబ్బులు తీసుకుని ఆ రకంగా అప్పాయింటు మెంటులు జరిగాయి. ఇప్పుడు ప్రస్తుతానికి ఉన్న యీ అప్పాయింటు మెంట్లు రన్నింగు పెట్టి ఉరికిన వారికి ఉద్యోగాలు ఇస్తూ సింగరేణి కంపెనీలో పని చేస్తున్న వారి కొడుకులకు ఉద్యోగాలు ఇవ్వడంలేదు. సింగరేణిలో పని చేస్తున్న వారి కొడుకులకు గాని చనిపోయినవారి పిల్లలకు గాని సౌకర్యాలు ఇవ్వడంలేదు. సింగరేణిలో డిప్లమాలు పాస్ అయి రోడ్లవెంబడి తిరుగుతున్నారు. వాళ్ళకి కూడా ఉద్యోగాలు రావాలి. దొంగ సర్టిఫికెట్స్‌తో కొంతమంది వస్తున్నారు. కాబట్టి దీనిలో 75 పాళ్ళు న్యాయం జరుగుతున్నది ఇంకా 25 పాళ్ళు న్యాయం జరగాలి.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— ముఖ్యమంత్రి దయచేసి ఈ బృహత్తర సమస్య పైన అభిప్రాయం చెప్పాలి.

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు) :—అధ్యక్షా, సింగరేణిలో ప్రభుత్వం ప్రత్యేకంగా శ్రద్ధచూపిస్తునే ఉన్నవి. అక్కడ కార్మికులసమస్యల విషయంలో అక్కడ రిక్రూట్‌మెంట్ల విషయంలో ఇది వరకు డబ్బు తీసుకుని లేబరును రిక్రూట్ చేసే విధానం

ఉండ దా[illegible] మార్చాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గనులలో పనిచేసే వారికి లంగ్సు కె-పాసిటీ తగులుతుంది అని లంగ్సు దృఢముగా ఉండాలని దానిలో రిక్రూట్ అయ్యేవారు ఆరోగ్యవంతులుగా [illegible] ఉండాలని ఉద్యోగులకు అటువంటి దృఢశక్తిని పరీక్షించేందుకే [illegible] ఓగల్ గా అనుభవం [illegible] పాసిబులిటీ ఉండబట్టే అలా పెట్టడం జరిగింది. వారిని [illegible] చంపకూడదని మనవి చేస్తున్నాను. అదిఫిజికల్ టెస్టు పాసు [illegible] కూడా సబ్ ఇన్స్పెక్టర్సుని తీసుకునేప్పుడు ఛాతీ ఇంత ఉండాలని [illegible] నియమాలు ఉంటాయి. దీనికోసం పరుగుపందాలు పెడుతున్నారు అని మాత్రం కాదు, వారికి పూర్తిగా అవకాశం ఇస్తున్నాం. ఇంకా ఏదైనా ఉంటే [illegible] దానిని పరిశీలన చేసి వివరాలు అందజేస్తామని మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్సు)

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— నేను ముఖ్యమంత్రిగారిని ప్రత్యేకించి ఇంటర్‌పీన్ అవమని కోరింది ఏమిటంటే హైకోర్టు ఇంటరిమ్ స్టే వల్ల రాష్ట్ర ప్రభుత్వం సర్క్యులర్ రెగ్యులేటు చేసినటువంటి ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి పద్ధతికి ప్రమాదం వచ్చింది అనేది మా అందరి అభిప్రాయము. ఆ పక్ష సభ్యులు కూడా చెబుతున్నారు. దీనిని తొందరగా పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద స్థాయిలో తగిన చర్యలు ఆలోచిస్తుందా?

శ్రీ ఎన్. టి. రామారావు :— తప్పకుండా ప్రయత్నం చేయడం జరుగుతుంది అని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. నర్సింహారెడ్డి :— అధ్యక్షా, ప్రధానంగా ఈ సమస్య ఆరు సూత్రాల ఫార్ములాని కూడా వైలేటు చేస్తూ స్థానికులకు ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి ద్వారా ఉద్యోగాలు దొరికే అవకాశం లేకుండా అన్యాయం జరుగుతూ ఉంది. సింగరేణి కోల రీస్‌లో సిక్సు పాయింటు ఫార్ములా అమలు చేయలేదు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక, సిక్సు పాయింటు ఫార్ములాని సిన్సియరుగా అమలు చేయడంలేదు. లోకల్ కాండిడేట్సుకి చాల అన్యాయం జరుగుతూ ఉంది. దానిపైన గవర్నమెంటు సీరియస్ స్టెప్సు తీసుకుని ఆ సిక్సు పాయింటు ఫార్ములాలో ఏదైతే ఉందో దానిని తప్పనిసరిగా ఇంప్లిమెంటు చేయాలి. ఇక్కడనే కాదు, ఆర్.టి.సి లో కూడా లోకల్ కాండిడేట్సు కాని వారు కూడా వచ్చి ఇంటర్వ్యూస్ తీసుకుని లైనులో నుంచుని ఉద్యోగాలు సంపాదిస్తున్నారు తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత. కాబట్టి ముఖ్యమంత్రిగారు దీనిని విచారించి సిక్సు పాయింటు ఫార్ములా ఇంప్లిమెంటుచేసి ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి ద్వారా అపాయింటు మెంట్సు చేసే కార్యక్రమం తీసుకుంటారా?

శ్రీ ఎన్. టి. రామారావు :— [illegible] ఫార్ములా ప్రకారం [illegible] అమలు జరపడం జరుగుతోంది. ఆ విషయంలో [illegible]. ఈ ఫార్ములాను ఉల్లంఘించిన సంఘటనలు నా దృష్టికి వస్తే [illegible] చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. సాంబయ్య ([illegible]) :— కోర్టు [illegible] ద్వారా నియామకాలు జరుగుతున్నాయి. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిలో పేరు రిజిస్టర్ చేసుకొని వారిని కూడా పిలవడం జరుగుటలేదని [illegible] చెప్పుకొన్నారు. అంటే దీని వలన ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిలలో రిజిస్టరు చేసుకొన్న వారికి అన్యాయం జరుగుతోందని వారు చెప్పుకొన్నారు. అలాంటప్పుడు కోర్టు తీర్పు కోసం వేచి చూడడం జరుగుతోందని అంటున్నారు కదా. కోర్టు తీర్పు వచ్చేవరకు నియామకాలపై బాన్ ఎందుకు పెట్టకూడదు? ఈ విషయంపై ప్రభుత్వం [illegible] చేస్తుందా?

శ్రీ ఎన్. టి. రామారావు :— గౌరవ సభ్యులు [illegible] కోర్టు తీర్పు రావలసి ఉన్నదని తెలిపారు. వారు ఆ కేసులో వాదించడం కూడా జరిగింది. ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిల ద్వారానే నియామకాలు జరగాలని కోర్టు తీర్పు [illegible] ఇస్తుందే [illegible] కాని యిప్పటివరకూ ప్రభుత్వానికి ఉత్తర్వులు రాలేదు. దీనిని పరిశీలించి అమలు పరచడానికి వెంటనే ఏర్పాట్లు చేయబోతున్నామని మనవిచేస్తున్నాను.

శ్రీ యం. సాంబయ్య :— ఇంకా కోర్టు తీర్పు రాలేదని మంత్రిగారు అన్నారు.

మిస్టర్ స్పీకర్ :— ప్రతి విషయం మంత్రిగారికి తెలియవలసిన అవసరం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :— కోర్టు [illegible] వల్ల ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిద్వారా కాకుండా అభ్యర్థులను [illegible] [illegible] వేలాదిమంది అభ్యర్థులు యింటర్వ్యూలకు రావడం జరుగుతోంది. [illegible] ఎలిమినేట్ చేయడానికి యం. డి. గారు ఒక ప్లాన్ వేయడం జరిగింది. [illegible] అభ్యర్థులను కొన్ని మైళ్ళ తరబడి పరుగెత్తించడం. దీనిని మానవతా దృష్టితో రిలాక్స్ చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే పరుగెత్తలేక చాలా మంది మధ్యలో పడిపోవడం, నెత్తురు కక్కుకోవడం వంటి సంఘటనలు జరుగుతున్నాయి. [illegible] అండర్‌గ్రౌండ్‌లో పని చేయడానికి యీ టెస్టు అవసరంలేదు. కాని అభ్యర్థులను ఎలిమినేట్ చేయడానికే ఈ ప్లాన్ వేయడం జరిగింది. కాబట్టి దీనిని రిలాక్స్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ యం. సాంబయ్య :— మంత్రిగారేమో కోర్టు తీర్పు రాలేదన్నారు. కాని ముఖ్యమంత్రిగారేమో తీర్పు వచ్చిందన్నారు. ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిల ద్వారానే

అభ్యర్థులను తీసుకోవాలని కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. అసలు ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజ్‌లతో అవసరం ఉందా లేదా ? వాటిని ఏం చేయదలచుకొన్నారు ?

శ్రీ ఎ. నరేంద్ర :— మంత్రిగారు చాలా చాకచక్యంగా యీ ప్రభుత్వంలో అవకతవకలు జరగలేదు, కాని గత ప్రభుత్వంలో అవకతవకలు జరిగాయి, అన్యాయాలు జరిగాయి, వాటిని కరెక్టుచేయడం జరుగుతోందని అన్నారు. నేను మనవి చేసేది ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా అధికారులు అక్రమంగా లక్షలాది రూపాయలు అర్జించారని చెప్పడానికి ఒక ఉదాహరణ ఉంది. అది చెపుతాను. మేము వేసిన మెయిన్ క్వశ్చన్ ఏమిటంటే సింగరేణి బొగ్గు గనుల కంపెనీ యాజమాన్యం ఖాళీలను ప్రకటించాలనే ఉద్యోగ నియమాలను ఉల్లంఘించి 1985 జులై లో కార్మికులను నియమించిన మాట నిజమేనా ? అని. దానికి లేదండీ అని స్పష్టంగా సమాధానం చెప్పారు. కాని నియమాలను ఉల్లంఘించి పత్రికా ప్రకటనద్వారా నియామకాలు జరిపి, అవకతవక విధానాలను అనుసరించి లక్షలాది రూపాయలు ప్రోగు చేసుకొని నియామకాలు జరిపిన మాట వాస్తవము. సింగరేణి కాలరీస్ ప్రభుత్వ సంస్థ ఆ సంస్థ ఉద్యోగుల నియామకం కోసం పత్రికలలో వేగ్‌గా ఒక ప్రకటన చేసింది. అలాంటప్పుడు ఆ ప్రకటన ప్రభుత్వ దృష్టికి రాలేదా ? ఆ ప్రకటన ఈ విధంగా ఉంది.

ప్రకటన

"ఒక ప్రభుత్వ సంస్థకు మంచి దేహ దారుఢ్యం కలిగి గనులలో గట్టి శారీరక శ్రమతో కూడిన పని చేయుటకు 25-35 సంవత్సరముల మధ్య వయస్సు గలిగిన యువకులు కావలెను. ఈ ప్రకటన వెలువడి వారంరోజులలోగా క్రింద ఇచ్చిన చిరునామాకు యీ క్రింది వివరాలు తెలుపుతూ మూడు ఫోటోలతో దరఖాస్తులు పంపవలెను"

ఈ విధంగా ఉంది పత్రికా ప్రకటన. దీనిలో సింగరేణి కాలరీస్ అని లేదు, గనులు అంటే ఏ గనులో అర్థం కావడం లేదు' వారందరినీ సింగరేణి గనులలో అపాయింట్ చేయడం జరిగింది. అభ్యర్థులను ఈనాడు, సోమాజిగూడా, అడ్రసుకు దరఖాస్తులు పంపమన్నారు. వేలాది మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు వచ్చారు. వారి దగ్గర డబ్బులు వసూలు చేసిన మాట వాస్తవం. వారిలో చాలా మందిని సెలక్టు చేసారు. కాని సమాధానంలో మాత్రం లేదు అని కొట్టివేయడం జరిగింది. ఇక నరసింహారెడ్డి గారు చెప్పింది చాలా కరెక్టు. ఈ ప్రభుత్వం అపాయింట్‌మెంట్స్ విషయంలో 6 పాయింట్ ఫార్ములాను ఉల్లంఘిస్తోందనడానికి అనేక ఉదాహరణలు ఉన్నాయి. ఆఖరికి పాత నగరములో ఉన్న కులీ కుతుబ్‌షా బోర్డులు ఆరుగురు చైర్‌మెన్‌లను అపాయింట్ చేస్తే అందులో ఒకాయన విశాఖపట్టణానికి చెందినవాడు. ఇది 6 పాయింట్ ఫార్ములాను ఉల్లంఘించడం కాదా ? 6 పాయింట్ ఫార్ములాను ఖచ్చితంగా పాటిస్తున్నామని ముఖ్య

మంత్రిగారు చెప్పారు. ఎక్కడ పోటీస్తున్నారు? ఈ విధంగా జరుగుతోంటే ఊరికే చూస్తూ కూర్చోవడం ఎట్లా సాధ్యమవుతుంది? తెలంగాణా ప్రాంత వాసులకు అన్యాయం జరుగుతోందా లేదా అనేది ప్రభుత్వం స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఏర్పడింది ప్రశ్నలోని ఏ భాగానికి లేదు ఈ సమాధానం ఎలా వచ్చిందో మంత్రిగారు క్లారిఫికేషన్ ఇవ్వవలసిన అవసరం ఉంది. నేను చెప్పిన పత్రికా ప్రకటనను మీకు పంపుతున్నాను.

(శ్రీ ఎ. నరేంద్రగారు సింగరేణి కాలరీస్ వారు ఉద్యోగాలకు దరఖాస్తులు కోరుతూ ఇచ్చిన పత్రికా ప్రకటనను స్పీకరుగారికి అందజేసారు.)

శ్రీ ఎన్. టి. రామారావు :— పత్రికాలో ప్రకటించారని గౌరవ సభ్యులు చెప్పారు. అలా అయితేనే అర్హులైనవారు దరఖాస్తులు పెట్టుకొనడానికి వీలు వుంటుంది, అభ్యర్థుల అర్హతను గుర్తించి ఎంపిక చేయడానికి అవకాశం ఉంటుంది. ప్రజాస్వామ్య సిద్ధాంతం ప్రకారం అలాంటి క్వాలిఫికేషన్స్ ఉన్న వారంతా అప్లికేషన్సు పెట్టుకోవచ్చు అర్హులయిన వారంతా ఇంటర్వ్యూకు రావాలంటే ఇంతకన్నా మంచి మార్గం మరొకటి లేదు. కాని ఈ విధంగా చేసి అధికారులు లక్షలాది రూపాయలు గడించారని నరేంద్ర గారు అన్నారు. దానికి సంబంధించిన ఆధారాలు వారి దగ్గర ఉంటే, నాకు పంపిస్తే పరిశీలించడం జరుగుతుంది. పక్షపాతం లేకుండా వ్యవహరించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

(అంతరాయము)

శ్రీ ఎ నరేంద్ర :— ప్రశ్న ఏమిటో ఒకసారి అర్థం చేసుకోండి. పత్రికలలో ప్రకటన చేయడం తప్పు అని మేము అనడంలేదు.

మిస్టర్ స్పీకర్ :— మీకు ప్రశ్న అడగడానికి ఇంతకుముందే అవకాశం ఇచ్చాను.

శ్రీ జి మల్లేష్ :— ముఖ్యమంత్రిగారు అపాయింట్‌మెంట్స్ సందర్భంలో కరప్షన్ జరగలేదని అన్నారు. మేము వాటితో ఏకీభవిస్తున్నాం. ఆ ప్రాంతానికి చెందిన ప్రతినిధిగా ఒక విషయం చెపుతాను. అక్కడ కరప్షన్ జరగలేదుకాని ఉద్యోగాలకోసం పేపర్లో ప్రకటన చేయడంవల్ల వారంరోజుల క్రితం ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజిలో పేర్లు నమోదు చేసుకొన్నవారు కూడా ఎంప్లాయిమెంట్ ఎక్ఛేంజితో నిమిత్తం లేకుండా రిక్రూట్ అయ్యే అవకాశం వచ్చింది. అంతేకాక దీనివల్ల అనేక సంవత్సరాలుగా బొగ్గు గనులలో పనిచేసిన కార్మికుల పిల్లలకు కూడా రిక్రూట్‌మెంట్స్‌లో ప్రాధాన్యత లేకుండా

పోయింది. బొగ్గు గనులలో పనిచేసి ప్రాణాలు కోల్పోయినవారి పిల్లలకు ఉద్యోగాలు
10-30 a.m. యిచ్చే అవకాశం ఇదివరకు ఉండింది. ఇప్పుడది లేకుండా పోయింది. వారికి ప్రాధాన్యం లేకుండాపోయింది. మన గౌరవనీయ ముఖ్యమంత్రి గారు గత అసెంబ్లీతో మాట్లాడినప్పుడు ప్రాస్పెక్టింగు డెవలప్‌మెంటు చేసినవారు ఎపాయింట్‌మెంటు వున్నా మేము తప్పనిసరిగా రెగ్యులర్ చేస్తామని ప్రామిస్ చేసినవి కొన్ని ఉన్నాయి. జెన్యుయన్‌గా, న్యాయంగా రావలసిన వారికి రాకుండా యినాడు ప్రకటన ద్వారా చాలా మందికి అన్యాయం జరుగుతున్నది అసంతృప్తి జరుగుతున్నది. మొత్తం సింగరేణి ఏరియా అంతా వున్నది. అసలు మేన్ పాయింటు-దాన్ని పరిశీలించడానికి ముఖ్యమంత్రి గారు ఏమి చేస్తారు?

మిస్టరు స్పీకరు :— తమరు స్పీచ్ యిస్తే ఎట్లాగండీ.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— ప్రభుత్వం పరిశీలిస్తుంది అధ్యక్షా.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— పరుగు పందాలు కాకుండా దీనికి ప్రత్యామ్నాయంగా ఏదైనా మెడికల్ టెస్టు పెట్టే అవకాశం వుందా?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయడానికి తగిన ఏర్పాట్లు జరుపుతాయి.

శ్రీ ఎ. నరేంద్ర :— జూలై నెలలో కార్మిక మంత్రి చెప్పారు. అసలు ఎపాయింటుమెంట్సు చేయలేదు.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— జూన్, జూలైతో ఎపాయింటుమెంటు కోసం నోటిఫికేషను జారీ చేయడం జరిగింది. కాని ఫైనల్‌గా ఎంపికచేయడం జరగలేదు. అది మరొకసారి స్పష్టం చేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :— దీనిపై హౌసు కమిటీ వేయవలసిన అవసరం వుంది, జూలై నెలలో రిక్రూట్ చేశారు. ఎంతమందిని తీసుకున్నారు హౌసు కమిటీని వేయండి అసలు, సరియైన న్యాయం జరుగుతుంది. అన్ని విషయాలు బయటకు వస్తాయి.

మిస్టరు స్పీకరు :— దాని మీద రిపోర్టు పంపించండి?

శ్రీ కె. ప్రభాకరరావు : — యిపుడు సభలో వుండే సభ్యులు, వివిధ పక్షాలవారుకూడా ఎంతో ఆవేదన కనపర్చారు. ఆ సందర్భంతో ఒక హౌసు కమిటీని వేసి నిజనిజాలు సేకరించి మంచి చేయడానికి ప్రయత్నం చేయాలి. యీ విషయంలో పంతాలు, పట్టింపులు మాత్రం వద్దు-మంచి కొసం కృషిచేస్తున్నాం. దయచేసి హౌసు కమిటీని ఏర్పాటు చేయండి.

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి :— హౌసు కమిటీ వేయడంవల్ల నష్టం ఏమి సార్? న్యాయం చేస్తున్నారు.

శ్రీ ఎన్.జి. రామారావు :— ఈ విషయంలో ఏమి అనుమానం లేదు, లేదన్నపుడు స్పష్టంగా జరిగినప్పుడు, నష్టం కింద వున్నప్పుడు హౌస్ కమిటీ వేయవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాము. అనుమానాలుంటే వ్రాసి యిస్తే చర్య తీసుకుంటాము.

శ్రీ కె. ప్రభాకరరావు :— ఒక డెమాక్రసీ సెటప్‌లో ఒక ప్రతిపక్షం వుంది, వివిధ పక్షాలవారు కూడా ఏకాభిప్రాయానికి వచ్చినప్పుడు కావాలని కోరినపుడు పంతాలకు, పట్టింపులకు వెళ్ళవద్దని అవసరం లేదన్నారు. కేబినెట్ మినిస్టరుగారు ఏమో స్టే రాలేదు అంటున్నారు, స్టే వెకేట్ చేయలేదంటున్నారు. ముఖ్యమంత్రిగారు వెకేట్ చేశారంటు న్నారు. అటువంటప్పుడు దయచేసి ఎందుకు పంతాలకు పోయి చేస్తున్నారు ?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— ఉద్యోగాలు ఎంపిక జరగనప్పుడు అనుమానాలకు సమంజసం లేదు అధ్యక్షా.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— దీనికి రెస్పాన్స్ రావడం లేదు. మాకు అభ్యంతరం లేదు. అధ్యక్షా, గతంలో వారు ఒక వాగ్దానం చేశారు. దానికి భిన్నమైన ప్రకటనలు యిప్పుడు జరుగుతున్నాయి. దానివల్ల హార్డు కాఅది, ఎంప్లాయిమెంటుకు నష్టం వాటిల్లుతున్నది. లోకల్ క్యాండిడేటుకు అందులో పనిచేసి అపకతి అయిపోయిన వారికి యిందులో నోటిఫికేషన్‌ద్వారా వారిని కనిసిడర్ చేసేటట్టుగా లేదనిచెప్పి స్పష్టంగా తెలుస్తున్నది. ముఖ్యమంత్రిగారు చెప్పేది ఏమిటంటే, అసలు కమిటీ వద్దు అంటున్నారు. మీరు వేయకపోండిగాని, మీరు గతంలో యిచ్చినమాటకు, వాగ్దానానికి యిప్పుడు మీరు తీసుకుంటున్న యీ కార్యక్రమానికి వారికి నష్టం జరుగుతూ వుంది. మీకు కావలసిన కాండిడేట్సు అందులో సెలక్షన్ కాలేదు. కనుక మీరు యిచ్చినటువంటి వాగ్దానం నిర్వీర్యం అవుతుంది. మీరు కమిటీ వేస్తే ఫర్వాలేదు. వేయకపోయినా, మేము దయా దాక్షిణ్యంపై కూర్చోవడానికి అభ్యంతరం లేదు. ఎందుకంటే, రిపర్‌కషన్ మీరు ఫేస్ చేయండి. కొత్తగూడెం మైన్ వుంది. బెల్లంపల్లి, మందమర్రి వుంది యీ మైన్స్‌లో. అందులో చనిపోయినవారి పిల్లలు వున్నారు. ఎంప్లాయిమెంటు లేక బాధపడుతూ జీవనో పాధి లేకుండా చస్తున్నారు. అయితే కమిటీని వేసి పరిశీలిస్తే పొయ్యేది ఏమీ లేదు. బై పాస్ చేయాలంటే, అది మీరు ఫేస్ చేయండి. గతంలో మీరు అన్న మాట క్లియర్‌గా గత అసెంబ్లీ రికార్డులలో వుంది.

శ్రీ ఎం. ఓంకార్ :— సింగరేణి కాలరీస్ మేనేజ్‌మెంటు మీద, నష్టాల మీద, తరువాత ఎంప్లాయిమెంటులో జరుగుతున్న అరాచకాల మీద ప్రభుత్వమే

దీని గురించి అనుమానించడం, ఎన్నో చర్యలు తీసుకోవడం జరిగింది. దాన్ని పరిశీలించి హౌసు కమిటీ వేయడానికి పూనుకోవడం చాలా సమంజసమైనది. ఎన్నో లక్షల, స్కాండల్స్ ఇన్‌వాల్వు అయినవి. కాబట్టి మీరు పరిశీలించవలసిందిగా కోరు తున్నాను.

శ్రీ జి. వెంకటేశ్వరరావు :— చాలా అవకతవకలు రుజువు అవుతున్నా, హౌసు కమిటీ వేయడం వల్ల నష్టం లేదు. ప్రభుత్వం ప్రతిష్ట కోసం ప్రాకులాడ కూడదు.

శ్రీ డి. శ్రీపాదరావు :— యిపుడు సింగరేణి కాలరీస్‌లో సెలక్షన్ అనేది మా ప్రాంతంలో వుంది, నాలుగు తీరుల సెలక్షన్ పెట్టారు. ఒకటి, ఎన్‌టిపిసి భూములు పోయిన వారికి. రెండు, కోర్టు ఆర్డర్స్ వున్నవారికి, మూడు, ఎంప్లాయిమెంటు నుంచి నాలుగవది డైరెక్టు పబ్లికేషన్-ఎప్లికేషన్ తీసుకున్నారు. దాంతో యిపుడు మనకు వచ్చిన ఆందోళన ఏమిటంటే, ఇంతవరకు ఎంప్లాయిగా వున్నవారు, రిటైర్ అలున తరువాత వారి పిల్లలకు దొరక్కపోవడం, ఎన్‌టిపిసి భూములు పోయిన వారికి, సింగరేణి భూములు పోయిన వారికి, మొత్తానికి ఉద్యోగాలు రాకాపోవడం.

మిస్టర్ స్పీకర్ :— ఉపోద్ఘాతాలు చేయకూడదు.

శ్రీ డి. శ్రీపాదరావు :— ఎంప్లాయిగా వుండి, రిటైరు అయిన వారి చనిపోయిన వారి పిల్లలకు ఎన్‌టిపిసి భూములు పోయిన వారికి ఉద్యోగాలు దొరికాయా లేదా క్లారిఫి కేషన్ యివ్వండి ?

శ్రీ యం. ఓంకార్ :— పాయింట్ ఆఫ్ సబ్‌మిషన్ సర్. సమస్య చాలా సూటిగా వుంది. ఇది ఎంప్లాయ్‌మెంట్‌కు సంబంధించిన విషయం. ఇందులో రెండు పాయింట్సు యిన్‌వోల్వ్ అయి వున్నాయి. ఎంప్లాయిమెంటు ఎక్చేంజ్ ద్వారా నార్మల్ రూల్స్ ప్రకారం తీసుకుంటారా లేదా అనేది ఒకటి. హైకోర్టు ఆర్డర్ దానికి భిన్నంగా వుంటే అని ప్లాష్ అయిపోయింది కనుక ఎంప్లాయిమెంటు ద్వారా తీసుకోవచ్చు. ఆర్డర్ అలా పాస్ అయింది.ఇంకా గవర్నమెంటుకు రాలేదు అన్నారు. ఆర్డర్ పాస్ అయాక వెనువెంటనే తీసుకోవడానికి పెద్ద ఆలస్యం వుండదు. ఒకటి, రెండు రోజుల్లో తీసుకోవచ్చు. ఖచ్చితంగా పద్ధతి ప్రకారం ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్ ద్వారా తీసు కుంటామని కేటగారికల్ అస్యూరెన్సె ఒకటి కావాలి. ఆందులో ఇదివరకే పని చేస్తున్న వారి పిల్లలకు, చనిపోయిన వాళ్ళకు గానే, అంగవైకల్యం పొందిన మరియు గనుల క్రింద భూములు కోల్పోయిన వారికి గానీ ఉద్యోగాలు ఇచ్చే విషయంతో మిత్రులు రజబ్ అలీ గారు చెప్పినట్లుగా ముఖ్యమంత్రిగారు శాసనసభకు హామీ యిచ్చారు.

అది నిలబెట్టుకోవడం కనీస ధర్మం. ముఖ్యమంత్రిగారు హామీని పునరుద్ఘాటించి చెబితే బాగుంటుంది.

శ్రీ యస్. ఎ. రామారావు :— అధ్యక్షా, దీని విషయంలో యిదివరకే రామిరెడ్డి గారి కమిటి వేయడం జరిగింది. రిపోర్టును కూడా గౌరవనీయమైన సభా టేబుల్ మీద పెట్టడం జరిగింది. దాని విషయంలో తగు చర్యలు తీసుకోవడం జరిగింది. ఇప్పుడు కోల్ ఇండియా నుండి సింగరేణి నిర్వహణ మీద ప్రత్యేకమైన అభినందన కూడా ప్రభుత్వానికి అందచేయడం జరిగింది. ముఖ్యంగా యస్. టి.పి.సి. సంగతి చెప్పారు. దాని విషయం మన రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో లేదు. అక్కడ ఉద్యోగుల నియామకం పూర్తిగా కేంద్రప్రభుత్వానికి సంబంధించినది. మిగిలిన వారు చెప్పినవి హైకోర్టు విషయంలో నేను మనవి చేశాను. ఇంతవరకు ప్రభుత్వానికి డాఫీదులు అందలేదు. వెంటనే తప్పింపి అమలు చేయడానికి ప్రయత్నిస్తాను. తప్పకుండా ప్రయత్నిస్తామని హామీ యివ్వడం జరిగింది. ఎవరయినా దిక్కులేని వారు, చెప్పలేనివారు ప్రాణాలు పోగొట్టుకున్నవారు వుంటే వారి విషయాలు గమనించవలసిందిగా ఉత్తర్వులు యివ్వడం జరిగింది. ఇంకా ఎవరికైనా అన్యాయం జరిగిందని గౌరవసభ్యులు వివరాలు తెలుపుతే దయచేసి నాకు అందచేయవలసిందిగా కోరుతున్నాను. దాని విషయంలో పూర్తిగా చర్య తీసుకోవడం జరుగుతుంది. ఏమీ సమస్య లేనప్పుడు దాని విషయంలో హౌస్ కమిటీ వేయడం అనవసరం అని నా భావాన్ని వ్యక్తపరుస్తున్నాను.

శ్రీ యస్. నరసింహారెడ్డి :— ముఖ్యమంత్రిగారికి సమస్య లేకపోయినా మాకు వుంది అధ్యక్షా, ఇప్పటికి రూ. 5000 నుంచి రూ. 10,000 వరకు అపాయింట్‌మెంటు కొరకు వసూలు చేశారు. దాని మీద హౌస్ కమిటి వేసి మీ ప్రభుత్వం మంచితనం మీరు చూపించుకుంటే దానివల్ల నష్టం ఏమి వుంది?

శ్రీ ఎ. నరేంద్ర :— సమస్య లేకుండానే హౌస్‌లో ఒక గంట చర్చ ఎందుకు వచ్చింది. ఇందులో చాలా సమస్యలు యిమిడి వున్నాయి. కార్మికులు చనిపోతే వారి బిడ్డలకు మీరు యిచ్చిన హామీ నిలుపుకోండి.

(Interruptions)

Mr. Speaker :— I am not going to yield.

(Interruptions)

Since the Hon'ble Chief Minister has categorically stated that at the present juncture, no Committee is required,

(Interruptions)

You cannot insist on it.

(Interruptions)

I am not allowing anybody.

120–B

## Mosquito Menace in Twin Cities

SNQ. No. 1347-G :— Sarvasri P. Janardhan Reddy, R. Damoder Reddy, V. Rambhupal Choudary, M. V. Mysura Reddy, Y.S. Rajasekhara Reddy, Baddam Bal Reddy, A. Narendra, Ch. Vidyasagar Rao, R. S. Vasu Reddy, and R. Ravindranath Reddy :– Will the Minister for Municipal Administration be pleased to state :

(a) whether the Government are aware of the fact that the people of Twin Cities of Hyderabad and Secunderabad are facing severe mosquito menace; and

(b) if so, the steps taken by the Government to eradicate the mosquito menace ?

మున్సిపల్ పరిపాలన శాఖా మంత్రి (శ్రీ కె. కళా వెంకటరావు)

(ఎ) ప్రారంభంలో పడిన వర్షాల మూలంగా కుంటలలో నీరు నిలిచి ఉన్నందున ఆ తరువాత వర్షాలు లేకపోవడంతో ఆ నీరు కొట్టుకొని పోనందువల్ల ఈ సంవత్సరం ఆగస్టు నుండి దోమలు తీవ్రంగా పెరిగిపోయాయి.

(బి) ప్రతిరోజు సాయంత్రం వేళల్లో మలాథియాన్ పొగ వదలడానికి మూడు పొగ వదిలే యంత్రాలను ఏర్పాటు చేయడం జరిగింది, 15 రోజుల కాలంలో జంట నగరాలలో ఈ పొగను వదలడానికిగాను జంట నగరాలను మూడు మండలాలుగా విభజించడం జరిగింది. 1985 జూలై ఆఖరు వారంలో ముమ్మరంగా పొగను వదిలే కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెండవసారి పొగ వదిలే పని జరుగుతున్నది. అవసరమైన ప్రాంతాల్లో పైరెత్రం మందును చల్లడం జరిగింది. ఈ మూడు మండలాలలో 85 దళాలు వారానికి ఒకసారి లార్వాల నిర్మూలన కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి.

నిల్వ ఉన్న నీళ్ళలో మలేరియా ఆయిల్‌ను చల్లడం. కలుషితమైన నీటి గుంటలలో పెరుక్కున్న మందు చల్లడం, రోజూ ఉపయోగించే ఓవర్ హెడ్ ట్యాంకులతో పైరుమోఫాస్ మందు చల్లడం, బావులు మొదలైన వాటిలో గంబూజియా చేపలను, గప్పీ చేపలను వదలడం, మూసీ నదిలోను, మరో మూడు ప్రధాన మురికి కాల్వల్లోను లార్వా నిర్మూలన కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతున్నది. నీరు నిలిచే పల్లపు ప్రాంతాలనుకూడా హైదరాబాదు మునిసిపలు కార్పొరేషను పూడ్చి వేస్తున్నది. దోమల బెడదను తగ్గించ డానికి ముమ్మర పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— వర్షాలు పడడం వల్ల మురికి కాల్వలు నిండాయని మంత్రిగారు చెప్పారు. మళ్ళీ వర్షాలు పడలేదు. మురికి కాల్వలలో నీరు పారేదు. అధ్యక్షా మీరు హైదరాబాదు నియోజకవర్గమునకు చెందినవారే, ఈ దోమల సంగతి మీకూ తెలుసు. ఈ దోమలతో ఎంతో బాధగా వుంది. హుసేన్‌సాగర్‌లో ఐ.డి.పి. యల్ నుండి డ్రయినేజ్ ద్వారా మురికినీరు వచ్చింది. హైదరాబాదులో ప్రతి చోటా మురికినీరు నదిలా ప్రవహిస్తుందని మీకూ తెలుసు. అందువల్ల దోమలు రోజురోజుకు పెరుగుతు న్నాయి. మంత్రిగారు దోమలకు ఏమీ పేరు పెడతారో తెలియదు. ఏ దేశంలో దోమలో? మద్రాస్ దోమలా. తెలుగు దోమలా అని అడుగుతున్నాను. దోమల విషయంలో మందులు చల్లుతున్నామని మంత్రిగారు చెబుతున్నారు. మా నియోజకవర్గంలోగాని, నగరంలో గానీ మందు చల్లుతున్న సంగతి తెలియదు ప్రతి చోట దోమలు వున్నాయి. దాని గురించి యిప్పటివరకు మందు చల్లి నివారించామని చెబుతున్నారు. దోమలు చావలేదు. దోమలు చవడానికి ప్రయత్నాలు- మందుచల్లడం గాని. హుసేన్‌సాగర్‌లోకి మురికి నీరు రాకుండా ఆపడం గానీ చేస్తారా ? నగరంలో డ్రయినేజ్ కాల్వలు తరచు లీకు అవుతున్నాయి. దాని గురించి ప్రయత్నం చేస్తారా ? మూసీనది మూలంగా కూడా దోమలు పెరుగుతున్నాయి. మంత్రిగారు దయచేసి సమాధానం చెబుతారా ?

మిస్టరు స్పీకరు జనార్ధన రెడ్డిగారు :— తమరు మాట్లాడినప్పుడు తెలుగు దోమలు అంటూ మాట్లాడడం, తెలుగువారిని కించపరచినట్లు అవుతుంది. అటువంటి మాటలు ఉపయోగించవద్దు.

డాక్టరు వై. యస్ రాజశేఖర రెడ్డి :— తెలుగు బట్ట, తెలుగు వృక్షం, తెలుగుబిడ్డ తెలుగు తల్లి అంటున్నప్పుడు తెలుగు దోమలు అనడం తప్పు కాదు.

మునిసిపల్ పరిపాలనాశాఖమంత్రి శ్రీ కె. కళా వెంకట్రావుగారితరఫున సహకార శాఖామంత్రి శ్రీ వై. రామకృష్ణుడు :— అధ్యక్షా. ఈ దోమలు ప్రత్యేకంగా ఈ సంవత్సరమే వున్న దోమలు కావు. గత 30 సంవత్సరాలుగా వున్న దోమలేనని చెబుతున్నాను. అధ్యక్షా. ఏది ఏమయినప్పటికి ఈ దోమల నివారణ గురించి తగు

చర్యలను ప్రభుత్వం తీసుకోంటుంది. మూసీనది వెంబడి యిదివరలో వెట్ కల్టివేషన్ జరుగుతున్న సంగతి గౌరవసభ్యులు అందరికి తెలుసు. ఆ వెట్ కల్టివేషన్ను నిర్మూలిస్తే దోమల బెడద తగ్గే అవకాశం వుందనే వుద్దేశ్యంతో వెట్ కల్టివేషను బ్యాన్ చేస్తూ (మునిసిపాలిటి లిమిట్స్ లో) లెజిస్లేచరులో బిల్ పాస్ చేయడం జరిగింది డ్రయినేజ్ డ్రయినేజ్ ప్రాబ్లం మన ట్విన్ సిటీస్‌లో ఎక్కువగా వుంది. అండర్ గ్రౌండ్ డ్రయినేజు పూర్తిగా నెరవేర్చాలనే వుద్దేశంతో ప్రభుత్వం ఒక పథకం చేపట్టడం జరిగింది. ఆ పథకాన్ని చేపట్టాలనే సమయంలో కోర్టులో ఈకేస్ పెండింగులో వుండడం వల్ల డ్రయినేజ్ కార్యక్రమం చేపట్టడానికి అనుకూలంగా ఈ రోజు లేదు. అదే విధంగా ఈ సానిటేషన్ గురించి గాని గార్‌బేజ్ గాని వీటి విషయంలో మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు ఎప్పుటికప్పుడు తీసుకుంటోంది. ఇన్‌టెన్సివ్ సానిటేషన్ జరుగుతుంది. గార్‌బేజ్ నిల్వ లేకుండా పూర్తిగా ఏ రోజుకు ఆ రోజు క్లీన్ చేసే కార్యక్రమం మున్సిపల్ కార్పొరేషన్ వారు చేపట్టడం జరిగింది. ఈనాడు ఏంటీ లార్వా కార్యక్రమం చేపట్టడం జరిగింది. దోమల బ్రీడింగ్ ప్లేస్ అయిన మూసీ నదిలో ఈ కార్యక్రమానికి అవసరమయ్యే చర్యలను తీసుకొని సాధ్యమైనంతవరకు ఈ దోమల బెడదను తొలగించడానికి మున్సిపల్ కార్పొరేషన్ చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి :— అధ్యక్షా, ఈనాడు దోమలను నివారించడానికి మున్సిపల్ కార్పొరేషన్ వారు ఎంతో శ్రద్ధ తీసుకుంటున్నారని మంత్రిగారు చెప్తున్నారు. స్పెషల్ ఆఫీసరుగా అర్జునరావుగారు ఉన్నప్పుడు పని చేయడానికి అవకాశం వస్తోంది. కాని కొన్ని సంవత్సరాల నుంచి ఎత్తా చెదారం పేరుకుపోతూ ఉన్నా అధికారులు దానిని క్లీన్ చేయించడం లేదు కొన్ని సంవత్సరాల నుంచి ఈ కోలసీన్‌లో సానిటేషన్ సంగతి పట్టించుకోవడంలేదు. డ్రయినేజ్, రెయిన్ వాటర్‌లో రోడ్ల మీద ఓవర్ ఫ్లో అవుతూ ఉంటుంది. దోమల నిర్మూలనకు మందు చల్లడానికి ఏ మాత్రం శ్రద్ధ వహించడం లేదు. హైదరాబాదులో మూసీ నదిలో గుర్రండెక్క పెరిగిపోతూ ఉండడవల్ల దిన దినానికి దోమల బెడద కొనసాగుతూనే ఉంది. హుసేన్‌సాగరు నది మధ్యలో కూడా గుర్రం డెక్క ఉంది. వీటి నుంచి ఈ గుర్రం డెక్కను తీయించడానికి ప్రభుత్వం ఏమైనా యంత్రాంగాన్ని ఏర్పాటు చేసిందా లేకపోతే ఏమైనా పథకాన్ని తయారు చేసిందా అని అడుగుతున్నాను.

**Mr. Speaker :—** The simple question would be "What are the steps that are going to be taken for the eradication of mosquito menace?."

శ్రీ వై. రామకృష్ణుడు :— నేను ఇంతకు ముందే చెప్పడం జరిగింది. హుసేన్ సాగర్‌లో గుర్రపు డెక్క గురించి మున్సిపల్ కార్పొరేషన్ వారు తగిన చర్యలు తీసుకుంటారు. ఆ విధంగా ప్రభుత్వం ఆదేశాలు ఇస్తుంది. రు. 75 కోట్లతో డ్రెయినేజ్

విషయంలో ఒక పథకాన్ని చేపట్ట వలసినది వుంది. దాని విషయములో ఇప్పుడు కోర్టులో కేసు ఉంది. కోర్టులో కేసు తేలిన తరువాత ఈ డ్రెయినేజ్ పథకం చేపట్టడం జరుగుతుంది. డ్రెయినేజ్ స్కీమ్ చేపట్టడానికి ట్విన్‌సిటీలో ఈ మురుగు కాల్వలన్నిటిని సిటీ బయట ఒకేచోట కలపడానికి, అండర్ గ్రౌండ్ డ్రెయినేజ్ పథకం చేపట్టడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. వి. మైసూరారెడ్డి (కమలాపురం) :— దోమలు మందు, పొగ పెడుతున్నాము అన్నారు. పిపా దశలో చనిపోవడానికి క్రిమి సంహారక మందులు చల్లాము అన్నారు కాని ఏమైనా రెసిస్టెన్స్ డెవలప్ అయింది అన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ఈ దోమల మందులు పని చేయడం లేదన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

శ్రీ పై రామకృష్ణుడు :— దోమల మందు పని చేస్తున్నదా లేదా అన్నది చేపట్టవలసినది మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంటు. అది నేను చెప్పవలసినది కాదు, మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించినంతవరకు దోమల నిర్మూలనకు అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

**Sri P. RamachandraReddy (Sanga Reddy) :— Sir, I am trying in vain to draw the attention of the Chair. I am lamenting that parents of people like me did not anticipate that their children would one day become Members of the Assembly and had, therefore, christened them with a name that ranked down in the alphabetical order. Such Members have become back-benchers and rarely catch the eye of the Chair**

శ్రీ ఎ. నరేంద్ర :— ఇప్పుడు మంత్రిగారు సమాధానం చెపుతూ 35 సంవత్సరాల నుంచి ఈ దోమలు ఉన్నాయి అన్నారు. అయితే కాంగ్రెస్ వారు వదలి పెట్టిన దోమలను తెలుగుదేశం వారు పెంచుతున్నారా ? పోషిస్తున్నారా ? ముఖ్యమంత్రి గారి దగ్గరకు విషయం అడగడానికి పోతే ఉపన్యాసాల బాధ, మంత్రుల దగ్గరకు పోతేవాగ్దానాల బాధ ఉంది. మున్సిపాలిటీ వారి దగ్గరకు పోతే దోమల బాధ, ఏ బాధలతో చావమంటారు ప్రజలను ? నా నియోజకవర్గములో మూసీ నది హుసేన్ సాగరు సర్‌ప్లస్ నాలా. డ్రెయినేజు అంతా వీటిల్లోకి పోతోంది. ఈ డ్రెయినేజీలు పోవడం వల్ల నీరంతా దుర్గంధం అయిపోతోంది. మూసీ క్రింద నీళ్ళతో వ్యవసాయం కూడా సాగిస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాదు నగరములో బోన్ ఫ్యాక్టరీ వుంది. ఆ చుట్టుప్రక్కల పోలేరు, ఉండలేరు. ఈ బొమికలు వేయడం వల్ల భరించలేని వాసన. వారి లైసెన్సు కేన్సిల్

పెస్తామని వాగ్దానము చేశారు. కాని అది ఇంకా నడుస్తునే ఉంది. మున్సిపాలిటీ ఏమి చేస్తున్నది ? దీని గురించి పట్టించుకొనే వారు లేరు. సాయంత్రం అయితే ముక్కు నాలాలు మూసుకోవాలి. అన్నం తినడానికి నోరు తెరిస్తే అన్నం పోదు, దోమలు పోతున్నాయి. దోమల నిర్మూలనకు ఈ సంవత్సరములో యుద్ధ ప్రాతిపదిక మీద వాహనాలు ఏర్పాటు చేశాము అన్నారు. నా నియోజకవర్గంలో రెండు నెలలకు ఒకసారి కూడా రాదు, ఈ వాహనం. మున్సిపల్ అధికారుల మీద ప్రెషర్ తీసుకువస్తే రెండు నెలల తరువాత పంపుతారు. కాని ఆ వాహనం ఎం.ఎల్.ఏ క్వార్టర్స్‌కి మాత్రమే పోతుంది సందుల్లోకి, గొందుల్లోకి పోదు ? మెయిను రోడ్స్ మీద కొడితే దోమలు పోతాయా ? సందుల్లో, బస్తీలలో కొట్టడానికి మనిషి భుజాన వేసుకొని తీసుకుపోయే యంత్రాలు వుండాలి. అవి మన దగ్గర లేవు. అందుకని వాహనాలు కాకుండా మనుష్యులు తీసుకు పోయే విధంగా యంత్రాలు ఇచ్చి సందుల్లోకి పోవడానికి మురికి వాడలకి పోవడానికి వీలుగా ఏర్పాట్లు చేయడానికి ఆలోచన చేస్తారా ?

Mr. Speaker :— From tomorrow I am going to strictly adhere to the timings, It may be only today that we exceed time.

11-00 a.m. శ్రీ కుడిపూడి ప్రభాకరరావు :— మైసూరారెడ్డిగారు ముఖ్యమైన ప్రశ్న వేశారు. దోమలకు ఇప్పుడు వాడుతున్న మందులను రెసిస్టు చేసుకునే పవర్ పెరిగిందేమో సైంటిస్టులచేత ఎగ్జామిన్ చేయిస్తారా?

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :— అధ్యక్షా, తమరు సిటి కాన్‌స్టిట్యుయాన్సి నుండి గెలిచారు. సిటిలో 13 కాన్‌స్టిట్యుయన్సీలు వున్నాయి. ఇక్కడ దోమల బాధ ఎంత ఎక్కువగా వున్నదో తమకు తెలుసు. ఇప్పుడు మందుకొట్టే మిషనులు ఎన్ని సిటిలో వున్నాయి ? ఎప్పుడెప్పుడు కొడతాయి ? అటు ఇందిరా కాంగ్రెస్ దోమలంటున్నారు. ఇటు తెలుగు దేశం దోమలు అంటున్నారు. మధ్యలో ప్రజలు బాధ పడుతున్నారు.

శ్రీ వి. రామభూపాలచౌదరి :— హైదరాబాదు సిటీను తప్పించి రాష్ట్రంలోని మిగిలిన పట్టణాల గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. అన్ని జిల్లాలలోను దోమల బాధ ఎక్కువగా వుంది. చాలా మునిసిపాలిటీలు పొగ విడిచే మిషన్సు కోసం డబ్బు కట్టటానికి సిద్ధంగా వున్నాయి. వాటి కోర్కెను మన్నించి వాటికి శాంక్షను చేస్తారా ? కర్నూలు మునిసిపాలిటి డబ్బు కట్టటానికి అంగీకరించినా ప్రభుత్వం అంగీకరించలేదు.

మిస్టర్ స్పీకర్ :— ఈ ప్రశ్న జంట నగరాలకు సంబంధించింది.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ రిపోర్ట్ చూస్తే ఇండియాలో, ముఖ్యంగా హైదరాబాదులో మలేరియా రిస్ట్రైన అయినట్లు తెలుస్తుంది. మంత్రిగారు తీసుకున్న స్టెప్స్ గురించి చదివారు అది సరిపోదు కాదు. నేను క్వార్టర్సులో వుండకుండా సంగారెడ్డిలో వుంటాను కాని రాత్రులు పడుకుని ఉదయమే వస్తాను.

మిస్టర్ స్పీకర్ :— సంగారెడ్డిలో దోమలు లేవంటారా ?

శ్రీ పి. రామచంద్రారెడ్డి :— ఎక్కువగా వున్నాయి. బేగంపేటలో చూస్తే రోడ్డు మీద పొగవదులుతున్నారు గాని లోపలకు రారు, అడిగితే మాకు ఆర్డర్స్ అలా వున్నాయని అంటున్నారు. మలేరియా గ్రేడ్ రాకుండా చూడాలి. కదా.

డాక్టరు పి. రాజకుమార్ అల్లాడి (సికింద్రబాదు) మెయిన్‌రోడ్స్ మీద పెద్ద వాహనాలు తిరుగుతాయి. చిన్న చిన్న సందులలో హేండు పంప్సులో స్ప్రే చేయవచ్చును కదా వాటిని ఎక్కువగా ఉపయోగించవచ్చును కాదా ?

శ్రీ వై. రామకృష్ణుడు :— వార్ ఫుట్టింగ్ లో దోమల నివారణకు మునిసిపల్ కార్పొరేషను చర్యలు తీసుకుంటున్నది. జంట నగరాలను మూడు జోన్సుగా విభజించడం. మూడు జోన్సులో మూడు మిషనులు ఉపయోగించడం జరుగుతుంది. మరో రెండిటింకి ఆర్డర్ ఇవ్వడం జరిగింది. మెయిన్ రోడ్లపై స్ప్రే చేస్తున్నప్పుడు ఆ పొగ సందులలోనికి కూడా వెడుతుంది. ఇండ్లలోకి వెడుతుంది. రెసిస్టెన్సు గురించి టెస్టు జరుపుతామని మనవిచేస్తున్నాను. అదే విధంగా మునిసిపల్ కార్పొరేషను విషయం కూడ చెప్పడం జరిగింది.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్ సాహెబ్. మిషన్సు మూడు వున్నవని చెప్పారు సిటిలో 13 నియోజకవర్గాలు వున్నవి. 30 లక్షల పాపులేషను వుంది. యింకా మిషన్సును కొంటారా ?

**Dr. Vilarat Rssool Khan** :— Sir, I am a d ctor by profession. so, I may guide and brief someth ng about this, because this is very important.

**Mr. Speaker** :— This is not a research centee. This will not be allowed. Please sit down. Now the Minister will go ahead please.

శ్రీ వై. రామకృష్ణుడు :— రాష్ట్రములో మునిసిపల్ కార్పొరేషన్సుకు వెహికల్స్, మిషనరీ కొనడానికి పర్మిషను యిస్తే బాగుంటుందని సూచించారు. తప్పు

కుండా అటువంటి ప్రపోజలు ప్రభుత్వం వద్ద వుంటే ఆ వెహికల్స్ పర్మిషను యిచ్చే ఏర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాను. మూడు మిషన్లు వున్నవని యింతకు ముందు చెప్పడం జరిగింది. మరో రెండు మిషన్లకు ఆర్డరు యివ్వడం జరిగింది. అంతేగాకుండా ఒక్కొక్క యిండివిడ్యువల్ పర్సన్ ఒక్కొక్క స్ప్రేయర్ పట్టుకొని తిరగడం జరుగుతోంది. దాదాపు 85 స్క్వాడ్స్‌ను పెట్టడం జరిగింది. ఈ మిషన్లు గాకుండా పర్సనల్‌గా స్ప్రేయర్స్ పట్టుకొని కొట్టేవి వేరే వున్నవి. దాదాపు 85 స్క్వాడ్స్‌ను ఎపాయింటు చేయడం జరిగింది. అంతేగాకుండా ఒక విధంగా క్యాటిల్‌ను వీటి నుండి షిఫ్టు చేస్తే బాగుంటుదనే ఆలోచన ప్రభుత్వం ముందు వుంది. అదే విధంగా క్రిందటి సంవత్సరం పెట్ కల్టివేషను గురించి బ్యాన్ పెట్టడం జరిగింది. ఇటువంటి అవసరమైన చర్యలు అన్ని ప్రభుత్వం తీసుకొంటున్నది. గౌరవసభ్యులు చేసిన సూచనలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని తదనుగుణంగా మునిసిపల్ కార్పొరేషనుకు అన్ని విధాల ఆదేశాలు యివ్వడం జరుగుతుంది. ఇకనుండి అన్ని ప్రాంతాలతో సమానంగా జరిగేటట్లు చూస్తూ ఎక్కడైతే ఎక్కువ దోమల బెడద వుందో అక్కడ ఎక్కువ సార్లు చల్లేటట్లు ఏర్పాటు చేస్తామని గౌరవసభ్యులకు చెబుతున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా, ఇంతవరకు దోమల కాటు అన్నారు. ఈ సభ మీద ఉదయం, కాటు పడింది. దాని గురించి ప్రివిలేజ్ మోషను యిచ్చాము. అది సభామర్యాదలకు భంగకరమైనటువంటిది. అది మీకు పంపిస్తున్నాను.

## WRITTEN ANSWERS TO QUESTIONS

### Lift Irrigation/Comprehensive Scheme on Kushasthali River

51—

325 Q.—Sri R. Chenga Reddy: Will the Chief Minister be pleased to state:

(a) whether there are any proposals before the Government to start Lift Irrigation or comprehensive scheme for drinking water on Kushasthali River near Sathrawada in Chittoor District; and

(b) if not, whether the Government will consider the above proposal ?

325 A.—(a) No, Sir.

(b) The suggestion will be examined.

Construction of Saparallapothidi Project in Adilabad District

52—

416 Q.—Sarvasri Ch. Vidyasagar Rao and V. Sri Ramulu: will the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that Government have initiated proposal for the construction of Saparallapothidi Project in Utnoor taluk, Adilabad district.

(b) If so, when; and

(c) If not why ?

416 A.—(a) and (b) There is no proposal for a scheme by name Construction of Saparallapathidi Project, Utnoor taluk by the Irrigation Department. But Investigation of a scheme by Name "Formation of New Tank across local stream near Chpral Mathadi near Lakkaram village, Utnoor taluk was taken up on the representation of Sri Ambaji Jadev, M. L. A., Khanapur Constitutency and the preliminary Investigation Report is under scrutiny.

(c) Does not arise.

Comprehensive Scheme for Drought Relief in Rayalaseema

53—

458 Q.—Shri R. Chenga Reddy: Will the Minister for Revenue be pleased to state:

(a) whether the Government have prepared any comprehensive scheme for the permanent drought relief in Rayalaseema; and

(b) if so, the particulars thereof ?

458 A.—(a) No, Sir.

(b) Does not arise.

Development of Coastal Road Between Kakinada and Ongole

54—

658 Q.– Sri M. B. Chouhan: Will the Minister for Transport, Roads and Buildings be pleased to state:

(a) whether the Government requested the Union Government for sanction of funds to upgrade and to develop the Coastal road between Kak·nada and Ongole for better communications; and

(b if so, whether the Union Government conceded our request ?

658 A —(a) Yes, Sir.

(b) A reply has been received from the Union Government stating that the matter is being looked into·

Construction of Building for Bus Stand in Bellampalli

55—

1-K-Q.—Sri G. Mallesh: Will the Minister for Transport, Roads and Buildings be pleased to state:

(a) whether the Government have received the representations regarding the construction of a building for the bus stand in Bellampalli town;

(b) if so, the action taken by the Government; and

(c) when the work will be started ?

A.—(a) Yes Sir.

(b) The A. P. S. R. T. C· had selected a site measuring 10 acres and the authorities of Singareni Collieries had also given their consent to the effect that they would give the site to the A.P.S. R.T.C free of cost. But later it was informed by them that the land would be given on sub-lese· Since then, the matter was under correspondence between A.P.S.R.T.C., Singareni Collieries and Government· The Government in their G.O. No. 258, dated6-6-1985, Industrier. Commerce & Power (Mines III) Department has permitted the Singareni Collieries to sub-lease 10 acres of land to A.P.S.R.T.C. In viem of the above, the A.P.S.R.T.C. is taking over the land.

(c) After taking the land from Singareni Collieries, the A.P.S. R.T.C· will proceed further to takeup construction of Bus Station at Bellampalli.

Bus Stand in Manthani Village And At Mahadevapuram

56—

I-N-Q.—Sri D. Sripada Rao: Will the Minister for Transport, Roads and Buildings be pleased to state:

(a) the reasons for not completing the construction of the bus stand in Manthani village even after the lapse of two years of its starting;

(b) when it will be completed; and

(c) whether steps will be taken for the construction a bus stand at Mahadevapuram ?

I-N-A.—(a) and (b) With a view to locate a bus station at Manthani in Karimagar District, the A.P.S.R.T.C. had acquired land measuring 2.19 acres and accorded administrative sanction of Rs.2·10 lakhs with a plinth area of 2·582 Sq ft (covered space). The work was awarded to a contractor, who commenced it in May 1977. The Contractor, after laying the roof slabs for main building, kitchen and toilet blocks, did not make efforts to complete the remaining works of the bus station till 1979 and later abandoned the worn· As such. his contract was closed in 1980 and an amount of Rs. 1.31 lakhs was spent·

The entire scheme has been reviewed and the A P.S.R.T.C. took a decision to increase covered space of the Bus Station from 2,582 Sft. to 3,397 Sft· and sanctioned an amount of Rs. 4.99 lakhs. The A.P.S·R.T.C. is taking steps to complete work as per the revised sanction. A provision of Rs. 2.00 lakhs has been made for this work in 1985-86.

(c) The A·P.S.R·T.C. had drawn up priorities to provide passenger amenities by construction of Bus Station as detailed here-under :—

(1) On-going works;

(2) District Headquarter;

(3) Sub-divisional Headquarters;

(4) Old taluk headquarters;

(5) New taluk headquarters and important traffic junctions which are not taluk headquarters; and

(6) Other places.

In view of the above explained priorities, the APS RTC has no immediate proposal to locate Bus Station at Mahabevarpuram in Karimnagar District. However, the APS RTC is on the look out for a suitable site at this place for constructing a Bus Station at an appropriate time.

## Amount Spent on Forest Development in Drought Prone Area programme

57—

720 Q.—Sri C. Narasi Reddy: Will the Minister for Panchayat Rij and Rural Development be pleased to state:

(a) the total amount spent on Forest Development in Drought Prone Area Programme from the inception; and

(b) the result achieved under the said programme ?

A—(a) The total expenditure on Forest Development under Drought Prone Area Programme from the inception of the pragramme is Rs 835 17 lakhs i e, from 1875-76 to 1984-85

(b) Following are the achievemnts under Drought Prone Areas Programme. since inception of the Programme. 5th Five Year Plan i.e. from 1975-76 to 1979-80.

| | | | |
|---|---|---|---|
| (1) | From Forestry, Raising and Distribution of seedlings | | 79.75 lakh bag plants |
| (2) | Avenue plantations | | 576 k.m. |
| (3) | River Bank plantations. | | 578 k.m. |
| (4) | Canal Bank Plantations. | | 128 k.m. |
| (5) | Tank foreshore plantations. | | 2,906 ha. |
| (6) | Cattle pastures | | 15,240 ha. |
| (7) | Sheep pastures | | 8,987 ha. |
| (8) | Afforestation | | 10,812 ha. |
| (9) | Seed multiplication forms | (a) | 200 ha. dry |

| | | |
|---|---|---|
| | (b) | 200 ha irrigated. |
| (10) | Development of parks | 7 parks |
| (11) | Immprovement to water resources | 244 Nos. |
| (12) | Fire Tracing operation | 50 k.m. |
| (13) | Hay Collection | 599 tonnes |

6th Five-Year Plan period i.e. from 1980-81 to 1984-85.

| | |
|---|---|
| Afforestation | 20,851 ha. |
| Avenue, Tank foreshoere plantations | 1,200 KM |
| Distribution of Seedlings. | 561.19 lakhs. |

Closure of Milk Chilling Centres at Jagatiyal and at Laxettpet

58—

413 Q—Sarvasri Ch. Vidyasagar Rao and A. Narendra ;—Will the Minister for Agriculture and animal Husbandry be pleased to state :

(a) whether it is a fact that Milk Chiling Centres at Jagatiyal of Karimnagar district and Laxettpet of Adilabad district are closed :

(b) if so, the reasons therefor ;

(c) whether there are any proposals to reopen both centres: and

(d) if not, the reasons therefor?

A—(a) Yes Sir.

(b) The two Milk Chillng Centres were closed due to very low milk procurement and high operational costs resulting in

heavy losses to the Federation. The Milk Chill'ng Centre at Jagatial was established with a capacity of 12,000 lts per day. At the time of clousre, the procurement of milk per day is 549 litres. The Milk Chilling Centre at Laxettepet was established with handling capacity of 6,000 liters per day. But at the time of clos- ure, the procusement of milk per day is 270 litres.

(c) & (d) The above two centres will be reopend as and when they become viable.

Rehabilitation Schemes For Brides of Hyderabad Married to by Arabs

59—

96 Q—Sri K. Nageswara Rao :— Will the Minister for Home be pleased to state :

(a) whethter it is a fact that the Central Government have asked the State Government to conduct survey of the brides of Hyderabad married to and subquently abandoned by Arabs from Gulf countries and draw up rehabiltation schemes for them? and

(b) if so, the results of the survey?

A—(a) No, sir.

(b) Does not arise.

Torture of A Harijan of Nidamarru (V) by Police and Revenue Officials

60—

200 Q.—Sarvaari N. Raghava Reddy and A. Lakshmi Narayana: Will the Minister for Home be pleased to state :

(a) whether it is a fact that the police and Revenue offic- ials have tortured one harijan of Nidamarru (v) Mangalagiri Taluk, Guntur District during the night on 3-4-1985;

(b) whether the Government conducted any enquiry on the above incident; and

(c) the action taken against the guilty ?

200 A.—(a) N , S r.

(b) Does not arise.

(c) Does not airse.

### Dacoities on National Highways

61—

288 Q.—Sarvasri Koneru Nageswaro Rao and C. Narsi Reddy: Will the Minister for Home be pleased to state:

(a) the number of dacoities committed on the national highways in the State during the period from January 1983 to April 1985;

(b) the number of cases in which culprits were booked; and

(c) the step taken to prevent dacoities on national highways ?

288 A.—(a) Year-wise dacoities on the highways is as follows:—

| | | | |
|---|---|---|---|
| | 1983 | ... | 9 cases |
| | 1984 | .... | 8 cases |
| | 1985 up to April | | 3 cases |
| (b) | 1983 | ... | 8 cases |
| | 1984 | .... | 6 cases |
| | 1985 | .... | Nil. |

(c) Effective highway patrolling vehicular checking during nigets and beats by police arranged.

Burning of Giruan Lady

62—

485 Q.—Sarvasri Baddam Balreddy and A. Narendra: Will the Minister for Home be pleased to srate:

(a) whether it is a fact that some harijans of Mungapadu (v) Kurnool Taluq have poured kerosene and butnt alive a Nilshikari girijan lady by name Smt. Neelamma belonging to the same village in April 1985: and

(b) the reasons for the same and action taken against the guilty?

62—

A. — (a) Yes Sir.

(b) Sri Eswar husband of Smt. Neelamma wanted to sell his one acre land under the cultivation or Sri Gorantla. Sri Gorantla treatened Sri Eswar not to sell the property. Smt. Neelamma abused Sri Gorantla and his friend Sri Papanna. On 9-4.1985 at about 20.30 hours Gorantla and Papanna poured kerosene on Smt. Neelamma and set fire to her clothes and her house. At about 21.30 Hrs. H.C. 435 recorded the statement of injured Smt. Neelamma and registeted the case vide Cr. No. 66/85, Kurnool Police station. The injured was sent to Government General Hospital for treatment, where she succumbed to injuries on 11.4-1985 at 20.30 Hrs. Post mortem certificate revealed that the death is due to shock of extensive burns. Both the accused were arrested on 23.4-1985 and the case was charged vide P.R.C. 16/85.

Appointment of Chief Engineer in the State Port Department

63—

116 Q.—Sri M. Gopalakrishna : Will the Minister for Small Scale Industries. Textiles, Commerce and Marketing be pleased to state :

(a) whether it is a fact that the State Port Department is working without a Chief Engineer of its own and utilising the services of a person of Visakhapatnam Port Trust :

(b) is it a fact that the Government is incurring huge amounts due to this :

(c) is it also a fart that the Chief Engineer on deputation is drawing more than other Engineer in the State · and

(d) whether the Government is considering to appoint a qualified and deserving Engineer as regular Chief Engineer ?

A. (a) , Yes, Sir.

(b) and (c) Deputy Chief Engineer of Visakhapatnam Port Trust is working on deputation in Port Department as Harbour Project Engineer in charge of Fishing Harbour Project. His salary is Rs- 4,718/-. In view of greater responsibility attached to this post, the payment of the above salary is justifiable.

(d) No Sir.

Reduction of Handlooms

64—

526 Q.—Sri M.B. Chowhan : Will the Minister for Small Scale Industries, Textiles. Commerce and Marketing be pleased to state :

(a) whether it is a fact that ten thousand looms and thirty thousand weavers were working up to 1980, which number has reduced to only to three thousand looms and eight thousand weavers at present :

(b) the reasons for such deterioration of the Handloom Industty; and

(c) the action taken by the Goevrnment to provide alternate employment to those who have lost their employment and for the development of Handloom Industry?

A. (a) No, Sir.

(b) Does not arise.

(c) The State Government are implementing various programme for development of weavers through handloom co-operatives. The important Schemes are:

(i) Sanctioning loans to weavers to enrol themselves into weavers co-operative societies and to pay requisite share value;

(ii) Strengthening share capital base of primary and apex weavers co-operative societies so that they could secure increased working capital credit from State/Central Co-operative Banks:

(iii) Subsidising interest on working capital credit provided by Co-operative Central Banks so that the societies could get credit at concessional rate of 7 1/2 per cent per annum:

(iv) Financial assistance to weaver members of societies to modernise the looms or acquire improved looms:

(v) Provide market support by sanctioning rebate on sale of handloom cloth produced by societies:

(vi) Assist the Co-operative Spinning Mills to augment yarn production:

(vii) Establish pre-loom and post-loom processing facilities:

(viii) Provide assistance to weaver members of Handloom Co-operatives under Welfare schemes like Thrift Fund-cum-Savings and Security Scheme:

(ix) Providing assistance for construction of workshed-cum-houses.

Submersion of Villages in HiraMandalam Reservoir

65—

385 Q.— Sri D Narayana Rao : Will the Minister for Major and Medium Irrigation be pleased to state :

(a) the names of the villages which would be submerged on account of construction of Hiramandalam Reservoir which is proposed to be constructed during the second phase of Vamsadhara Project :

(b) whether the Government have any proposals to take up the construction of permanent housing scheme for the affected weaker section people of submerged villages, since the completion of second phase would take more than 10 years.

A —(a) Sri under Heeranandalam Reservoir of Vamsadhara Project Stage-II about 21 villages will be affected under submergence with the FRL at + 220 M. Out of the 21 villages only the following (15) villages will have to be rehabilitated as the buildings and lands of these villages will get submerged. These are (1) Tulagam (2) Garlapadu (3) Padala (4) Duggaparam (5) Chinnasaukili (6) Gadabapeta (7) Chinnakollala (8) Peddasankili (9) Duggurajapuram (10) Bh..avaram (11) Barripeta (12) Krishnapuram (13) Adivikoturu (14) Irapadu and (15) Peddamadi. The remaining (6) villages are (1) Anthili (2) Labba (3) Neradi (4) Kollivalasa (5) Hiranandalam (6) Korada and Kondakorada in which some portion of lands will get affected and consequently some population alone will get affected but not the entire populations of these villages. The actual population that will be affected may be less than 20,000 in all the villages mentioned above.

(b) Yes. The Vamsadhara Project Stage-II has yet to be cleared by Central Water Commission. However a provision of Rs. 22 lakhs has been made towards rehabilitation charges for

the benefit of these affected villages in the Revised Project Report of Vamsadhara Project Stage-II. sent to Central Water Commission in April 1983.

Declaration of Krishna and Godavari as National Water Ways

66—

556 Q.— Sri G. Mallesh: Will the Minister for Major and Medium Irrigation be pleased to state :

(a) whether the Central Government have declared the Krishna and Godavari rivers of our State as National Water ways :

(b) if so, the recurring and non-recuring expenditure to be incurred for their development : and

(c) the amount of expenditure to corne by the Central Government?

66—

A (a) No. Sir.

(b) and (c) Does not arise.

Lockout of Industries

67—

567 Q—Sri V. Narayana Rao :— Will the Minister for labour and Employment be pleased to state ;

(a) tha number of industries declared lockouts during the 1984-85;

(b) the number of industries in which the labourers went the labourers went on strike during 1984-85 to achieve their demands;

(c) the number of Mandays lost due to lockouts and strikes;

(d) what are the strict measures being taken by the Government to see that management will not declare lockouts and to meet the demands of the workers.

A.—(a) 16.

(b) 82.

| | | |
|---|---|---|
| (c) Due to strikes | .. | 17,27,723 |
| Due to lockouts | ... | 7,59,186 |
| Total | .. | 24,86,909 |

(d) As and when lockout is apprehended, the conciliation officers concerned are immediately convening conciliation meetings with the parties concerned. In case, efforts at the conciliation stage failed, joint meetings are convened at my level at to arrive at a settlement. If efforts are failed even at my level, the lockouts declared by the management are being prohibited, while referring the demands of the workers for adjudication to the Labour Court/Industrial Tribunal under the provisions of the I. D. Act.

Transfer of Lands and Other Properties to Non-Tribals

68—

977 Q.—Sri Ch. Vidyasagar Rao: Will the Minister for Tribal Welfare be pleased to state:

(a) whether the Government is proposing to take up a Legislation to permit a non-tribals to sell their lands and other immovable properties to non-tribals in the notified tribal areas of Adilabad and other districts; and

(b) if not, the reasons thereof ?

A.—(a) No, Sir

(b) Government after careful consideration amended the A.P. Scheduled Areas Land Transfer Regulation, 1959 in 1970 prohibiting transfer of immovable properties in favour of non-tribals irrespective of the fact whether the transferor is a member of Scheduled Tribe or not.

Legal aid to Poor

69—

266 Q.—Sri V. Rambhupal Choudary :— Will the Minister for Law and Courts be pleased to state :

(a) whether the Government have any plans to provide Legal Aid to the Poor; and

(b) If so. District-wise beneficiaries of the Legal Aid ?

A.—(a) The Government have already been implementing the Degal Aid Schemes since, 1966.

(b) The particulars for the last four years are furnished in the annexure to this answer*

Appointment of Judges in Courts at Gurajala

70—

888 Q.—Sri G. Mallesh :— Will the Minister for Law and Courts be pleased to state :

(a) whether it is fact the five hundred criminal cases in the II Class Additional Magistrate Court and four hundred eighty civil and criminal cases in the 1 Additional Munsiff Magistrate court at Gurajala in Guntur District are pending; and

(b) if so, whether the Government will take steps to appoint required number of Judges to dispose of the cases without delay?

A.—(a) The pendency as on 31-3-1985 on the file of the I Additional and II Additional Munsiff Magistrate Courts at Gurajala in Guntur District is as follows :

| Nature of cases | | I Addl. | Addl. |
|---|---|---|---|
| O.S. | .... | 279 | .... |
| P.R.Cs. | .... | 6 | 24 |
| C.Cs. | .... | 215 | 429 |
| S.T.Cs. | .... | 10 | 67 |
| Total | .... | 510 | 520 |

(b) Yes, Sir.

E. SADASIVA REDDY,
Secretary to Legislature

DISTRICT-WISE BENEFICIARIES OF THE LEGAL AID

Number of persons benefitted

| Sl. No. | District | 1981-82 | 1982-83 | 1983-84 | 1984-85 | Total |
|---|---|---|---|---|---|---|
| 1. | Anantapur | 5 | 17 | 3 | 1 | 26 |
| 2. | Adilabad | 24 | .... | 1 | 37 | 62 |
| 3. | Cuddapah | .. | .... | 24 | 2 | 26 |
| 4. | Chittoor | 7 | 2 | 11 | 15 | 35 |
| 5. | Rajahmundry | 12 | 4 | 12 | 22 | 50 |
| 6. | Guntur | .... | 6 | .... | 41 | 47 |
| 7. | Krishna | 1 | 2 | .... | 23 | 26 |
| 8. | Khammam | ... | 2 | 6 | 10 | 18 |
| 9. | Kurnool | ... | 2 | 1 | .. | 3 |
| 10. | Karimnagar | .... | .... | 1 | 21 | 22 |
| 11. | Medak | 10 | 14 | 8 | 9 | 41 |
| 12. | Mahaboobnagar | 28 | .... | 30 | 33 | 91 |
| 13. | Metropolitan | 3 | 24 | 29 | 60 | 116 |
| 14. | Nellore | 8 | 37 | 80 | 73 | 198 |
| 15. | Nalgonda | 8 | 16 | 7 | 1 | 32 |
| 16. | Nizamabad | 6 | 3 | 5 | 8 | 22 |
| 17. | Ongole | .... | .... | 5 | 24 | 29 |
| 18. | Ranga Reddy | .... | .... | .... | 4 | 4 |
| 19, | Srikakulam | 56 | 103 | 21 | .... | 180 |
| 20. | Visakhapatnam | 6 | 71 | 63 | 82 | 222 |
| 21. | Vizianagaram | .... | .... | 22 | 23 | 45 |
| 22. | Warangal | ... | 158 | 251 | 416 | 825 |
| 23. | West Godavari | .... | .... | 7 | 28 | 35 |
| 24. | High Court Committee | .... | 6 | 14 | 12 | 32 |
| | Grand Total : 2.187 | 174 + | 467 + | 601 + | 945 = | 2187 |

Mr. Speaker :— Questions and Answers are over

## PRIVELEGE MOTION

### re ; Cartoon appeared in "Udayam" Telugu Daily.

శ్రీ సి. నర్సిరెడ్డి :— అధ్యక్షా, ఇది తీవ్రమైనటువంటి సమస్య. ఈ శాసన సభా గౌరవానికి, హక్కులకు భంగం కలిగే విషయాన్ని తమ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఈ సందర్భములో తమరి అనుమతిని కూడా యింతకు ముందే పొందడం జరిగింది. ఈ నెల 12వ తేది "ఉదయం" పత్రిక రన్నింగ్ కామెంటరీ అనే శీర్షిక పైన

"కొత్త సీట్లు కొత్త మైకు
అతి నవీన భవనం
శాసనసభ షోకు చూచి
అదురుతోంది భువనం
తనివి తీర కతుక్కోండి
తెలుగు గంగ మురికి,
కారంచేడు మిగులిద్ధి
ఇంత చేసి చివరికి"

అనే విషయాన్ని యీ పత్రిక వ్రాస్తూ ఒక చిత్రాన్ని కూడ వేయడం జరిగింది. అందులో యీ శాసనసభలో ఒక ఆసనం, ఆ ఆసనం పైన ఒక శునకాన్ని కూర్చుండబెట్టి పైన ఒక చెప్పు వ్రేలాడదీసి ముందు ఒక మైక్‌ను పెట్టి యీ విధంగా శాసనసభ చాలా అగౌరవపరిచి అభాసుపాలు చేసినట్లుగా నేను భావిస్తున్నాను. ఈ పత్రిక యీ విధమైనటువంటి ప్రకటన చేయడం జరిగింది. ఈ పత్రికను తమకు అందజేస్తున్నాను. ఇదిచాలా తీవ్రమైనటువంటి విషయము. ఈ సభా హక్కులను భంగపరచడమే గాకుండా అవమానించినట్లుగా కూడా దీనివల్ల విధితం అవుతుంది. కాబట్టి దీనిని ప్రివిలేజ్ క్రింద తేస్తున్నాను. దీనిని ప్రివిలేజ్ క్రింద స్వీకరించి తమరు తగిన చర్య తీసుకోవాలని ప్రార్థిస్తూ యీ పత్రికను తమకు పంపిస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా. ఇప్పటివరకు మనం దోమలకాటు గురించి మాట్లాడాం కాని ఆరు కోట్ల ప్రజానీకానికి ప్రతీకంగా వున్నటువంటి ఈ సభను ఈ విధంగా చిత్రీకరించి, అందులో ఒక సింహాసనాన్ని పెట్టి దాని మీద ఒక శునకాన్ని కూర్చుండబెట్టి దానికి కిరీటం పెట్టి చెప్పును గురించి ఆలోచిస్తున్నట్లుగా చిత్రీకరించడం

చాలా పెద్ద నేరం, చాలా పెద్ద అపరాధం, అది క్షమించరానటువంటి విషయం. ఇంత మంది సభ్యులను అవమానపరిచే సంఘటన గాబట్టి మేమంతా ప్రివిలేజి నోటీసు ఇవ్వడం చేశాము. అది డిస్కషనుకు రావాలి.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి :— అధ్యక్షా, ఆ ఉదయం పేపరును నేను కూడ చూశాను. అందులో సభా భవనములో ఒక ఆసనం వేసి ఆ ఆసనం మీద కుక్కను కూర్చుండబెట్టారు. ఆ కుక్క పైన ఒక చెప్పు వుంది. అది మంచిది కాదు. క్రింద వ్రాసిన భాష అంత యిబ్బందికరముగా లేదు గాని ఈ కార్టూన్ మాత్రము మన సభా హక్కులను భంగం కలిగించే విధంగా వుంది. అందువల్ల ప్రివిలేజెస్ కమిటీకి స్ట్రైట్ ఎవేరెఫర్ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

Mr. Speaker :— I have already received a notice from Sri Narsi Reddy and other Members. I am admitting it suo moto and it will come first before the Privileges Committee.

## BUSINESS OF THE HOUSE

శ్రీ యం.వి. మైసూరారెడ్డి :— అధ్యక్షా, తమ దృష్టికి ఒక విషయం తీసుక రావాలనుకుంటున్నాను.

Mr. Speaker :— You must give notice Mr. Myscora Reddy.

శ్రీ యం. వి. మైసూరారెడ్డి :— ఇది జీరో అవరు. మిమ్ములను ఒక క్లారిఫికేషను అడుగాలనుకుంటున్నాము. గౌరవనీయ సంజీవరెడ్డిగారు అయితేనేమి, మావలాంకర్ గారు అయితేనేమి, స్పీకరుగా ఎన్నిక అయిన తరువాత తమ పార్టీకి రాజీనామా యిచ్చి సభలో వుండే అందరు సమానం అని చూపించారు, అలాగే మీరు రాజీనామా చేయకపోయినా గాని ఈ సభలో వున్న మేమందరము ఒకటే అని, అన్ని పార్టీలు ఒకటే అనే గౌరవాన్ని కాపాడుతున్నారని మేమందరము అనుకుంటున్నాము. అటువంటి సమయంలో న్యూస్ టైము అనే పేపరులో........

Sri M. V. Mysoora Reddy :— "Is it a holy cow?"

అనే ఒక ఆర్టికల్ వచ్చింది-మీతో యింటర్వ్యూ చేసినటలనిది. అందులో, మీరు చెప్పారో లేదో తెలియదు గాని తప్పుడు ప్రింటు వేశారని మేము అనుకుంటున్నాము. అందులో ఏముందంటే-గౌరవనీయ బాగారెడ్డిగారు వున్నారు, రాఘవరెడ్డిగారు వున్నారు రాజేశ్వరరావు గారు వున్నారు, నరేంద్ర గారు వున్నారు, ఇంద్రసేనా రెడ్డి గారు వున్నారు, అమానుల్లా ఖాన్ గారు ఉన్నారు.

యింత మంది యీ సభలో అనుభవం వున్న వారువున్నారు- వారు కూడా ఓరియంటేషను తీసుకుంటే బాగుంటుందేమో అని అర్థం స్ఫురించేట్లు యీ యింటర్‌ప్రూ వచ్చింది.

Mr. Speaker :— I will look into it.

శ్రీ యం. వి. మైసూరారెడ్డి :— అది మీరు చెప్పారో లేదో పొరపాటుగా వచ్చింది ...

Mr. Speaker :— I will check it up.

శ్రీ యం. వి. మైసూరారెడ్డి :— అది పొరపాటుగా ప్రచురిస్తే ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేయాలనుకుంటున్నాము. దాని గురించి క్లరిఫికేషను అడుగుతున్నాము.

Dr. Y. S Rajasekhara Reddy :— They follow the T D.P. Example.

శ్రీ యస్. నర్సింహారెడ్డి :— అధ్యక్షా, అది రికార్డులోకి పోకూడదన్నారు. ఎందుకు ?

మిస్టరు స్పీకరు :— అది రికార్డులోకి రాదు .

శ్రీ యస్. నర్సింహారెడ్డి :— ఎందుకురాదు ?

మిస్టరు స్పీకరు :— మోషన్ లేదు, ఏమీ లేదు, ఎట్లా పోతుంది అది.

(ఇంటరప్షన్స్)

I will look into it, I said- I will look into it.

డాక్టరు వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— తమరు డిక్టేషను యిస్తే సరిపోతుందనుకుంటే ఎట్లా ?

శ్రీ వసంత నాగేశ్వర రావు :— సభాపతి గారి గౌరవాన్ని కాపాడవలసిన పరిస్థితి వుంది. వారు ఏమన్నారంటె, నేను చెకప్ చేసి చెబుతాను అని- అప్పటివరకు అది రికార్డులోకి రాదు అన్నప్పుడు ... ....

(ఇంటరప్షన్స్)

సభాపతి గారి గౌరవాన్ని కాపాడవలసిన బాధ్యత మనందరి మీద వుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ సి. నర్సిరెడ్డి :— స్పీకరు గారి రూలింగును క్వశ్చన్ చేసే అధికారం ఎవరికీ లేదు ఈ హౌస్‌లో. అది రైటా రాంగా అనేది వేరే విషయం. కనుక రూలింగు ఇచ్చిన తరువాత ఆ రూలింగును క్వశ్చన్ చేసే అధికారం ఏ సభ్యుడికి వుండదు గాబట్టి దీని మీద చర్చ లేకుండా ముందుకు పోతే బాగుంటుంది.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— అధ్యక్షా, ఒక పర్సను మీద డెరొగేటరీ రిమార్క్సు వుంటే రికార్డ్సు నుండి తీసి వేయండి. కాని మీరు చెప్పింది రికార్డులో వుంటుంది, మీకు నచ్చనిది రికార్డులో వుండదు అంటే ఎట్లా ? ఏమిటీ, మాకు అర్థం కావడం లేదు. అదికాదు, ఈ విధంగా మీరు అన్నారని మా మెంబరు ఎవరూ చెప్ప లేదు. ఈ విధంగా పేపరులో వచ్చింది అని చెప్పడం కూడా-అది చెప్పినంత మాత్రాన రికార్డులోకి పోకూడదు అంటే ఏమిటి ? Are we not of a democratic country ? Are we not adopting democracy here ? మీకు కావలసింది రికార్డులో వుంటుంది, మీకు అక్కరలేనిది రికార్డులో వుండకూడదా ?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— స్పీకరు గారిని వివాదాస్పదమైనటువంటి వ్యక్తిగా మార్చకూడదని కోరుతున్నాము. ఆయన తనపేర ప్రకటించిన విషయాన్ని గురించి చెకప్ చేస్తారు. నేను లెజిస్లేచర్ ఎఫైర్సు మినిస్టరుగా రిక్వెస్ట్ చేస్తున్నాను.

(ఇంటరప్షన్సు)

**Mr. Speaker** :— I will solve it. If you are all really serious about it, let it go in toto on record. It is alright and I have no objection. When some of the conventions are not followed let it go on record. Now no interruption please. I am not allowing further discussion.

శ్రీ మహమ్మద్ జానీ :— అధ్యక్షా, సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి పది రోజులు అయింది. బయట జనానికి తెలుస్తున్నది. ఇక్కడ తెలియడం లేదు.

**Mr. Speaker** :— You give a motion separately please. Now, I will not allow you. You give a motion for that.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— అధ్యక్షా, మొన్నటి రోజున కర్నూలులోని శివబాలయోగి అధ్వర్యాన నడుస్తున్న విద్యాసంస్థల గురించి క్వశ్చన్‌కు ఆన్సర్ చేయడం జరిగింది. రామభూపాల్ చౌదరి గారి ప్రశ్నకు విద్యాశాఖ మంత్రిగారు ఆన్సర్ చెప్పారు. దానికి సంబంధించి శివబాలయోగి గారు రాజమండ్రిలో ఒక ప్రెస్‌మీట్ పెట్టి జ్ఞానశూన్యుడిని మంత్రి గారిని మతి లేనివారుగా ఆ సభలో ప్రకటించారని పేపరులో

ప్రకటన ఇవ్వటం జరిగింది. నిన్న ఓ స్థానిక దిన పత్రికలో ఆంధ్రభూమి, ప్రభలలో రావటం జరిగింది. ఆ విషయంలో మేము ప్రివిలేజు మోషను మూవు చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను.

## MATTER UNDER RULE 329

re : s.c ke of 200 workers of Lakshmi Starch Factory sinre 16-7-1985.

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి :— అధ్యక్షా, గతనెల 15వ తేదీనుండి లక్ష్మి స్టార్చ్ ఎంప్లాయిస్ తమ కోరికల సాధన కొరకు వేజ్ రివిజన్ కొరకు 600 మంది వర్కర్సు అంటే 200 మంది పర్మనెంటు వర్కర్సు, 200 మంది కాంట్రాక్టు లేబర్, 200మంది బిల్డింగు వర్కర్సు-సమ్మె చేస్తున్నారు. ఈవిషయములో లేబరుడిపార్టుమెంటువద్దచర్చలు జరిగాయి. ఫలితం లేదు. ఈ ప్రభుత్వం కార్మికుల పైన సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నది, కార్మికుల సమస్యను వెంటనే పరిష్కారం చేసేదానికి చేయవలసిన ఎఫర్టులో జాప్యం చేయడం జరుగుతున్నది. దానివల్ల 40 రోజుల నుండి కార్మికులు తిండి లేకుండా తమ భార్యా పిల్లలను పోషించుకోలేక మలమల మాడిపోతున్నారు. ఇటువంటి సీరియస్ సిట్యుయేషనులో యిబ్బంది పడుతున్నారు పైగా పోలీసులను తీసుకువచ్చి వారిపైన రెండుసార్లు లాటీ చార్జి చేయటం జరిగింది. డి. ఎస్. పి. సి. ఐ. మేడ్చల్, నాలుగైదు సర్కిల్సునుండి తీసుకువచ్చి రెండుసార్లు వర్కర్సును అరెస్టు చేస్తే బేల్ మీద విడిపించడం జరిగింది. లాటీ చార్జి చేస్తే ఇద్దరు కార్మికులు తీవ్రముగా గాయపడ్డారు. మేనేజ్‌మెంటు మొండి వైఖరి తీసుకున్నది. 70 రూపాయలు వేజ్ రివిజన్ రూపంగా యిస్తామన్నారు. అది ఏ విధంగా సరిపోతాయి? 200 రూపాయలకుపైగా వారి చార్టర్ ఆఫ్ డిమాండ్సులో అడిగితే 70 రూపాయలు యిస్తామన్నారు. అంతకంటే ఎక్కువ యివ్వము అనే మొండివైఖరి తీసుకున్నారు. ఆ మేనేజిమెంటు గుజరాతువారిది. అక్కడ నుండి వచ్చి యిక్కడ యిండస్ట్రీపెట్టి కోట్ల రూపాయలు లాభాలు సంపాదించి ఆ యిండస్ట్రీయే గాక మరో రెండు యిండస్ట్రీస్‌ను పెట్టారు. లోకల్ వర్కర్సుద్వారా లాభాలు సంపాదించి వారి న్యాయ సమ్మతమైనటువంటి వేజి రివిజను యివ్వమంటే యివ్వడం లేదు. మొండి వైఖరి అవలంబించి కూర్చున్నారు. వారి మీద ప్రభుత్వం, లేబరు డిపార్టుమెంటు చర్య తీసుకోకుండా, పైగా వారికి పోలీసుల ప్రొటెక్షను యిచ్చి కార్మికులను కొట్టే కార్యక్రమము తీసుకుంటున్నారు. ఇది చాలా అన్యాయం. కార్మికుల మీద చాలా దౌర్జన్యం చేస్తున్నారు పోలీసుల యింటర్‌ఫియరెన్సు లేకుండా చూడాలని మంత్రిగారిని కోరుతున్నాను. వారు శాంతియుతంగా సమ్మె చేస్తున్నారు. 40 రోజులనుండి ఒక యిన్ని

re Strike of 200 workers of Lakshmi Starch Factory since 16-7-1985.

మెంటు జరుగలేదు. అయినప్పటికి మేనేజిమెంటు పోలీసుల సహాయం తీసుకొని హెరాస్ చేసి కార్మికులను అన్యాయం చేసి కష్టం పాలుచేసే కార్యక్రమం చేస్తున్నారు. ఈ మేనేజిమెంటును చర్చకు పిలవడానికి మంత్రిగారు ఎవర్ని తీసుకుంటున్నారు? అక్కడ సమ్మె జరుగుతుందంటే మంత్రిగారు. మేనేజిమెంటు పిలుస్తారు లేదు డిపార్టుమెంటుద్వారా చర్చలు జరుపుతామన్నారు. అది ఏదీ అయినది. పర్మినెంటు ఫెయిల్ అయింది. ఏ విధంగాను మేనేజిమెంటు ముందుకు రావడం లేదు. 40 రోజుల నుండి సమ్మె జరుగు తున్నది. అక్కడ దాదాపు 1500 కుటుంబాలవారికి ఆకలిబాధల పరిస్థితి ఏర్పడింది. కార్మిక శాఖ మంత్రిగారు వెంటనే ఈ విషయములో చర్య తీసుకొని పోలీసుల యింటర్ ఫియరెన్స్ లేకుండా చేసి వారి చట్టసమ్మతమైనటువంటి న్యాయమైనటువంటి పే రివిజన్ వారి సమక్షంలో చేయించాలని కోరుతున్నాను. అట్లాగాకుండా జాప్యం జరిగితే కార్మికు లలో అసంతృప్తి పెరిగి వయొలెన్సుకు దారి తీసే ప్రమాదం వుంది. వయొలెన్సు మీద మాకు నమ్మకం లేదు సమస్యలను ఆ విధంగా పరిష్కరించుకోలేము. కాని కడుపు కాలిన వారు ఏదైనా చేస్తారు. దేనికైనా తెగిస్తారు. అటువంటి అవకాశం లేకుండా కార్మికులకు న్యాయము చేయాలని కోరుతున్నాను. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే కార్మికులకు మేలు జరుగుతుందని వారందరు ఎదిరి చూశారు. కాని తీరా చూస్తే కాంగ్రెసులో జరిగిన పద్ధ తులే యిప్పుడు జరుగుతున్నాయి. కాబట్టి ముఖ్యమంత్రిగారు, కార్మిక శాఖ మంత్రిగారు కార్మికుల గురించి శ్రద్ధ తీసుకొని వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాను. వెంటనే వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను. వెంటనే చర్య తీసుకొని పోలీసు యింటర్ఫియరెన్సు లేకుండా చేసి మేనేజిమెంటును పిలిపించి సెటిల్మెంటు వచ్చేట్లు చేయాలని కోరుతున్నాను.

శ్రీ నర్సిరెడ్డి :— అధ్యక్షా, నర్సింహారెడ్డిగారు చెప్పినట్లుగా లేబరుపట్ల చాలా అన్యాయం జరుగుతున్నది. మేనేజిమెంటు అవలంభించే పద్ధతి ఏమీ బాగా లేదు. లేబరు సఫర్ అవుతున్నారు. మంత్రిగారు దీని విషయములో స్టేటుమెంటు చేసిన తరువాత క్లారిఫికేషన్సు అడుగుతాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— అధ్యక్షా, లక్ష్మి స్టార్చి ఫ్యాక్టరీలో యాజమాన్యం 11-30 a.m.
కార్మికులు ఇదివరకు కుదుర్చుకున్న ఒప్పందం 31-12-1984 తేదీతో ముగియడంవల్ల వేతనాలు, ఇంటి అద్దె, భత్యం మొదలైనవి సవరించాలని కోరుతూ హైదరాబాద్లోని లక్ష్మి స్టార్చి ఫ్యాక్టరీ ఉద్యోగుల సంఘంవారు యాజమాన్యంవారికి ఒక కోరికల జాబి తాను సమర్పించింది. ఆ సంఘం, మేనేజిమెంటు ద్వైపాక్షిక చర్చలు జరిగినప్పటికి

ఆ చర్చలవల్ల ఎట్టి ఫలితాలు చేకూరలేదు. రంగారెడ్డి జిల్లాలోని కార్మికశాఖ డిప్యూటీ కమీషనరు 12-7-1985న ఆ కోర్కెలపై రాజీ చేయడానికి ఒప్పుకున్నారు. కాని రాజీ ప్రయత్నాలు విఫలం అయినాయి. రాజీ ప్రయత్నాలు విఫలం అయినట్లు ప్రభుత్వానికి 17-7-1985 న నివేదిక పంపించారు. ఈలోగా కార్మికులు 16-7-1985 నుంచి సమ్మెకు పూనుకున్నారు. నివేదిక సమర్పించిన తరువాత కూడా రాజీ అధికారి 29-7-85 30-7-85 31-7-85 తేదీలలో మళ్ళీ సమావేశాలు జరిపారు. కాని ఫలితం సమకూరలేదు. తరువాత రాజీ అధికారి, కార్మికశాఖ జాయింటు కమిషనరు ఇరువర్గాలవారితో ఈ విషయమై చర్చలు జరుపుతున్నారు. త్వరలో ఈ విషయంలో పరిష్కారం కుదురుతుందని భావించడం జరుగుతున్నది ఒకవేళ ఆ వివాదం ఆ లెవెల్‌లో పరిష్కారం కాకపోతే నేను స్వయంగా కార్మికులు, యజమానులతో సమావేశం ఏర్పాటుచేసి పరిష్కారం చేస్తానని మనవి చేస్తున్నాను. ఈ విషయంలో ప్రభుత్వం ఏ మాత్రం ఉదాసీన వైఖరి అవలంభించదని కూడా మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి :— అక్కడ వైలెన్సు ఏమీ లేకపోయినా అనవసరంగా పోలీసులు వస్తున్నారు. వచ్చి కార్మికులను ప్రొవొకేట్ చేస్తున్నారు. రెండు సార్లు లాఠీఛార్జి చేసారు. ఒకసారి 40 మందిని, ఇంకొకసారి 40 మందిని అరెస్టు చేయడం జరిగింది. నేను రాత్రి 2 గంటలకుపోయి కార్మికులను విడిపించుకొని వచ్చాను. అక్కడ పోలీసుల ఇంటర్‌ఫియరెన్సు లేకుండా మంత్రిగారు ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— పోలీసులు ఆ విధంగా చేయుటకు పరిస్థితులు ఏ విధంగా దారి తీసాయో తెలియదు. కార్మికుల విషయంలో వారు జోక్యం చేసుకోకుండా వారికి విజ్ఞప్తి చేస్తాము.

## 2. re . Seduction and attempt to sell seven girls from the Tribal Welfare Hostel, Kadiri to the brothel house.

డా ఎన్. చంద్రమౌళి :— అధ్యక్షా, ఈ నెల 13 వ తేదీన కదిరిలో ఈ దుస్సంఘటన జరిగింది. వి. ఎ. ఎన్. రావు అనే ఆయన ప్రభుత్వ గిరిజన బాలికల హాస్టలుతో ఉన్నటువంటి ఏడుమంది 17, 18 సంవత్సరాల వయసుగల బాలికలను ఒక బస్ ఎక్కించి ఒక బ్రోతల్ హౌసుకు పంపించే ప్రయత్నంలో ఉండగా అదృష్టవ

re : Seducation and attemt to
sell seven girls from the
Tribal welfare Hostel,
kadiri to the brothel house

శాస్త్రి ఆ బస్‌లో ప్రయాణం చేస్తున్నటువంటి సాంఘిక సంక్షేమశాఖ సహాయ డైరెక్టర్ చూసి దానిని నివారించడం జరిగింది. వి. ఎ. ఎస్. రావు అనే అతను డాక్టర్ వంటి వాడని చెబుతున్నారు. ఆయన ఈ హాస్టలులో వార్డెను ఉద్యోగానికి ప్రయత్నం చేయగా అది ఫలించలేదు. 2 మాసాల తరువాత అక్కడ వార్డెను ఉద్యోగానికి ప్రయత్నం సఫలమై-హానరోరియం ఇప్పుడు ఇచ్చేసి, తరువాత ఉద్యోగం ఇచ్చారు. ఆయనను అక్కడ నియమించడం జరిగింది. మాట్రన్ చెప్పిన ప్రకారం రాత్రి 8 గంటలనుంచి ఒంటిగంట వరకు ఈ బాలికలకు చదువు చెప్పే నెపంతో అక్కడ ఉండడం జరుగుతున్నది. ఆయన అక్కడున్నటువంటి ఏదో మహిళా సంఘంలో పార్టుటైం లెక్చరర్‌గా లెక్చర్సు ఇస్తున్నాడని రిపోర్టు చేయడం జరిగింది. ఆ హాస్టలులోని బాలికలకు ఎడ్యుకేషను స్టాండర్డ్సు తక్కువగా ఉన్నాయని, తక్కువ మార్కులు వస్తున్నాయని ఆయన అక్కడ చేరడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో రకాల హాస్టళ్ళ నిర్మాణాలకు, హాస్టళ్ళ పరిస్థితులు మెరుగు పరచడానికి అనేక విధాలుగా ప్రయత్నం చేస్తున్నా హాస్టళ్ళలో ఉన్నటువంటి అధికారులు సరైన పద్ధతులలో నడవక పోవడంవల్ల, వారు సహకారం ఇవ్వకపోవడంవల్ల ప్రజలకు ప్రభుత్వంపై దురభిప్రాయం కలిగే అవకాశం ఉందని మనవి చేస్తున్నాను. కొన్ని హాస్టల్సులో మరుగు దొడ్లు ఉండవు, సదుపాయాలు ఏమి ఉండవు, వాచ్‌మెన్ ఉండరు. అనేక తతంగాలకు అలవాటు అవుతున్నాయి. దీనిని గురించి 4, 5 సంవత్సరాల క్రితం-కాంగ్రెస్ ప్రభుత్వం కాలంలో ఒక ప్రముఖ పత్రిక నాలుగు సీరియల్సుగా వ్రాసి పరిశోధనాత్మక జర్నలిజంలో అవార్డులు పొందడం మనకు తెలుసు. అక్కడ పరిస్థితులు బాగుండడం లేదని ఎప్పటికప్పుడు రిపోర్ట్సు వస్తున్నాయి. ఇంతకీ ఈ దుర్ఘటనకు సంబంధించిన వి. ఎ. ఎస్. రావు ఎవరు ? ఆయన కార్యకలాపాలేమిటి అని విచారణచేసి ఆయనను ఇంతవరకు ఎందుకు అరెస్టు చేయలేదు. ఈ మాట్రన్ ఎందుకు విధులను నిర్లక్ష్యంగా చేస్తున్నదనే విషయంఆలోచించాలి. ఈసంఘటన దృష్ట్యా మిగిలిన హాస్టల్సు అన్నింటిలో కట్టుదిట్టమైనచర్యలుతీసుకోవాలి.లేకపోతేతల్లిదండ్రులుతమఆడపిల్లలనుహాస్టల్సుకుపంపించడానికి సుముఖంగా వుండరు. కనుక కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. హాస్టల్సులో కంపౌండు వాల్సు, మరుగుదొడ్లు చాలా అవసరం. అదేవిధంగా వాచ్‌మెన్ కూడా చాలా అవసరం అని మనవిచేస్తున్నాను. ఈ సంఘటనతో బాధ్యులైనవారిమీద తగు చర్య తీసుకోవాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

re : Reduction and attempt to sell sever girls from the Tribal welfare Hostel, kadiri to the brothel house.

శ్రీ బి సి హెచ్. గరటయ్య (అద్దంకి) :— ఈ నెల 13వ తేదీన కదిరి పట్టణంలో జరిగిన సంఘటన అందరికీ ఎంతో ఆవేదన కలిగించింది. గిరిజన బాలికల హాస్టలులో వున్నటువంటి ఈ పేద విద్యార్థినులకు ఒక వ్యక్తి ట్యూషన్ను చెబుతాననే మిషతో వారిని ఉమ్మడిగా కలెక్టరు దగ్గరకు తీసుకొని వెళుతున్నాననే కారణం చెప్పి వారిని ఆ పట్టణం నుంచి తరలించే సందర్భంలో అసిస్టెంటు సోషల్ వెల్ఫేరు ఆఫీసరు వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించటం జరిగింది. వి ఎ ఎస్. రావు అనే వ్యక్తి ఏవిధంగా ఈ బాలికల హాస్టలులోకి ప్రవేశించగలిగాడనే విషయం గమనించాలి. ఏ పరిస్థితిలలోను మాట్రిను జెంట్సును బాలికల హాస్టలులోకి ఎలా చేయకూడదనే నిబంధనలు వున్నాయి. అతనికి మాట్రిన్ ఎలాగ పర్మిషను ఇచ్చిందనే విషయం ఆలోచించాలి. మాట్రిన్ ఈ వ్యక్తి గురించి పై అధికారులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదు ? ఒకవేళ ఆమె ఫిర్యాదు చేస్తే అధికారులు యాక్షను తీసుకోలేదా ? మాట్రిన్ ఈ వి.ఎ.ఎస్. రావుతో కలసి ఈ వ్యవహారం చేసిందా అనే విషయం దర్యాప్తు చేయించాలని మనవిచేస్తున్నాను. వారి యొక్క పేదరికాన్ని దృష్టిలో వుంచుకొని వారిని ఏదోవిధంగా ప్రలోభపెట్టి బ్రోతల్ హౌసుకు పంపించుటకు ప్రయత్నం చేశారు. గతసంవత్సరం దర్శి, పొదిలి తాలూకాలలో ఉద్యోగాలు ఇపిస్తామని పేద బాలికలను బొంబాయి తరలించడం జరిగింది. కనుక వెంటనే తగు కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని హాస్టలులో వున్న బాలికలను భద్రత కల్పించవలసిన అవసరం వుందని మనవిచేస్తు న్నాను. ఈ సందర్భంలో పోలీసులు కేసు రిజిష్టరు చేయలేదని అంటున్నారు. ఎందుకు చేయలేదు ? మాట్రన్ ఎందుకు ఈ విషయాన్ని దాచిపెట్టిందనేది కూడా గమనించవలసిన అవసరం వుంది. ఈ విషయంలో గట్టి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

.. .....

గిరిజన సంక్షేమ శాఖా మంత్రి (శ్రీ జి. రామరావు) :—

గిరిజన సంక్షేమ శాఖకు చెందిన కదిరిలోని బాలికల హాస్టలు నుండి 7 మంది బాలికలను వ్యభిచార గృహానికి అమ్మివేయాలనే ఉద్దేశంతో వారిని ప్రలోభ పెట్టి ఒక బస్సులోకి బలవంతంగా ఎక్కించారనే ఇటీవల తెలియవచ్చింది. ఈ విషయంలో అనంతపురం జిల్లా కలెక్టరుతో విచారణ జరిపించారు, అనంతపురం జిల్లా కలెక్టరు ఈ క్రింది విధంగా నివేదించారు.

re : Reduction and attempt to sell seven girls from the Tribal welfare House, kadiri to the brothel house.

అనంతపురం జిల్లాలోని షెడ్యూలు తెగల విద్యార్థి బాలికల హాస్టళ్ళలో పార్ట్ టైం ట్యూటర నియామకం కోసం అనంతపురం జిల్లా గిరిజన సంక్షేమ అధికారి 31-1-1985న ప్రతిపాదనలను కోరారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలోని ఉపాధ్యాయుల నుండి దరఖాస్తులు అందవలసిన కదిరి షెడ్యూలు తెగల బాలికల హాస్టలు మేట్రిన్ శ్రీ వి.ఎ.ఎస్. రావుతో ఆయన సహాయంతో తయారైన మరో ముగ్గుర పెట్టి కొన్ని దరఖాస్తులను సమర్పించింది. శ్రీ వి.ఎ.ఎస్. రావు, కదిరి [illegible] అనే ఒక కోచింగ్ సెంటరును నడుపుతున్నారు. ఉపాధ్యాయుల దరఖాస్తులను మాత్రమే పంపవలసిందని కోరుతూ అనంతపురం జిల్లా గిరిజన సంక్షేమ అధికారి 10-7-85న ఆ దరఖాస్తులను త్రిప్పి పంపారు....అయితే, షెడ్యూలు తెగల బాలికల హాస్టలులో పార్టుటైం ట్యూటర్లుగా పనిచేసేందుకు ఉపాధ్యాయులెవరూ సమ్మతించటం లేదని తెలియజేస్తూ మేట్రిన్ అవే దరఖాస్తులను సమర్పించింది. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఆ దరఖాస్తులను త్రోసిపుచ్చుతూ, బాలికల హాస్టలులోనికి మగవారిని ఎవ్వరిని అనుమతించకూడదని మేట్రిన్‌కు ఆదేశాలు జారీ చేశారు. అటుపిమ్మట జిల్లా గిరిజన సంక్షేమ అధికారి హాస్టలులోని బోర్డర్లకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయవలసిందిగా కదిరిలోని జిల్లా పరిషత్ బాలికోన్నత ప్రధాన ఉపాధ్యాయునికి 29-7-85న ఒక లేఖ వ్రాశారు.

ఈ విషయం ఇలా వుండగా, కదిరిలోని సహాయ సాంఘిక సంక్షేమ అధికారి 30-7-85న కార్యాలయం పనిపై అనంతపురం వెళ్ళుతూ శ్రీ వి.ఎ.ఎస్. రావుతో పాటు కదిరి షెడ్యూలు తెగల బాలికల హాస్టళ్ళకు చెందిన 7 మంది బాలికలు బస్సు ఎక్కుతుండగా వారిని గుర్తించారు. ఆయన వాళ్ళను ప్రశ్నించగా కదిరి హాస్టలులోని షెడ్యూలు తెగల బోర్డర్లకు ట్యూటరుగా శ్రీ వి.ఎ.ఎస్. రావును నియమించమని కలెక్టరును కోరడానికి తాము అనంతపురం ఆయనతో వెళుతున్నామని చెప్పారు. సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఆ బాలికలను మందలించి హస్టలుకు త్రిప్పి పంపించారు. ఆయన శ్రీ వి.ఎ.ఎస్. రావును పోలీసులకు అప్పగించారు. కదిరి వదలి వెళ్ళవలసిందిగా హెచ్చరించి పోలీసులు ఆయన్ను వదిలేశారు. బాలికలు 30-7-85న హాస్టలు నుండి ఎలా వెళ్ళగలిగారో తెలియ జేయవలసిందిగా మేట్రిన్‌ను అడుగగా వారు తమ స్వగ్రామాలకు వెళ్ళుతున్నామనే సాకుపై సెలవుకు దరఖాస్తు చేశారని ఆమె వివరించింది?

re : Seduction and attempt to sell seven girls from theTribal welfare Hostel. kadiri to the brothel house.

కలెక్టరు గారు ఈ కేసును తరుపరి దర్యాప్తుకై పోలీసులకు అప్పగించారు. శ్రీ వి. ఎ.ఎస్. రావు పరారీలో వున్నట్లు తెలిసింది. పెనుగొండ పోలీసు అసిస్టెంటు సూపరింటెండెంటు ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల నుండి నివేదిక అందవలసి ఉంది.

శ్రీ ఎస్. ఇంద్రసేనా రెడ్డి :— పోలీసులు ఊరిలో నుంచి వెళ్ళిపొమ్మని అతన్ని ఎందుకు వదిలిపెట్టారు ? ఏవిధమైన కేసు రిజిస్టర్ చేశారు ? ఇతనికి పోలీసులకు ఏవిధమైన సంబంధము వున్నది ? రాత్రిళ్ళు మేట్రన్ బంధువులు కూడా హాస్టల్లోకి రాకూడదు- ఇతను ట్యూషను చెప్పడానికి ఎలా వెళ్ళాడు ? మేట్రను మీద ఏవిధమైన చర్య తీసుకుంటున్నారు? హాస్టలుకు లేట్రిన్, కంపౌండు వాల్ ఏర్పాటు చేయడానికి ఏమి చర్య తీసుకుంటున్నారు ?

శ్రీ జి. రామారావు :— నేరస్థులను శిక్షించమని ఎస్.పి. కి ఆదేశాలు ఇస్తాము. దర్యాప్తు చేసి నేరస్థులను తప్పకుండా శిక్షించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎస్. ఇంద్రసేనా రెడ్డి :— మేట్రన్ మీద ఏమి చర్య తీసుకున్నారు ? సస్పెండ్ చేయడమో డిస్మిసు చేయడమో చేయాలి- ఎందుకు చేయలేదు ? పోలీసులు అతన్ని ఎందుకు వదిలివేశారు ?

శ్రీ జి. రామారావు :— మేట్రన్ తప్పు వుంటే సస్పెండు చేయడానికి సిద్ధంగా వున్నాము. లేట్రిన్, కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేస్తాము,

శ్రీ మహమ్మద్ రజబలి :— వారికి బాగా వచ్చిన భాషలో చెప్పమనండి. ఈ అపశబ్దాలు ఎందుకు ? - ప్రయోజనం ఏమిటి ?

శ్రీ జి. రామారావు :— తప్పకుండా మేట్రన్‌ను సస్పెండ్ చేయిస్తాము.

డా. ఎన్. చంద్రశేఖర్ :— ఇందులో స్పష్టమైన ఆరోపణలు చేయడం జరిగింది. హాస్టల్స్‌లో ఎడ్యుకేషన్ స్టాండర్డ్సు పూర్‌గా ఉన్నాయి. మేట్రన్ చర్య తీసుకోవడం లేదని తెలుస్తున్నది- కాంపౌండు వాల్ లేదు. వాచ్‌మన్ లేడు. మరుగు దొడ్లు లేవు. అటువంటి చోట హాస్టల్ ఎలా పెట్టారు? మేట్రన్ అనుమతి లేకుండా రాత్రి

11-00 గంటల వరకు ఈ పి.ఏ.ఎస్. రావు వచ్చి చదువుతుండేవాడు. పైన అధికారుల దృష్టికి ఎందుకు ఈ విషయం తీసుకురాలేదు ? ప్రకాశం జిల్లాలో కూడా ఇలా జరుగు తున్నాయి. 18, 19 సంవత్సరాల బాలికలను ఎక్కువగా ఉపయోగించుకోవడం జరుగు తున్నది. మేట్రిన్‌కు, పి.ఏ.ఎస్. రావుకు ఏవిధమైన సంబంధం ఉంది ? వారి మీద ఏమి చర్య తీసుకుంటారు ?

శ్రీ జి. రామారావు :— సంబంధం ఏమీ లేదట. చర్య తీసుకుంటాము. హాస్టల్సు తొందరలో ఏర్పాటు చేస్తాము. కాంపౌండు వాల్, బ్లాక్స్ కట్టిస్తాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— క్రిమినల్ కేసును నమోదు చేస్తామని చెప్పి

Mr. Speaker :— The S. P. has been directed to take action.

శ్రీ పి.హెచ్. జోగారావు రాజపురం :— ఒక పాయింట్ కావాలి. ఇప్పుడు వారు ఇచ్చిన సమాధానంలో ఆ పిల్లలు ఆ కలెక్టరుగారికే శ్రీ పి. ఎ ఎస్. రావును ట్యూషను ప్రకారం వారికి నియమించమని చెప్పినట్లు పెట్టి వున్నట్లుగా స్టేట్‌మెంటులో ఉంది. కాని మేట్రిన్ ఇచ్చిన స్టేట్‌మెంటులో వారు ఇంటికి వెళుతున్నారని చెప్పి నారు. ఆ పిల్లలు అడిగితే ట్యూషన్ చెప్పమని సిఫారస్సు చేయడానికి వెళుతున్నామని అంటే అది యిక్కడ అబద్ధంగా కనపడుతోంది. మేట్రిన్‌కు, ఆయనకు ఎట్లా సంబంధం ఉన్నది అర్థం కావడంలేదు. ఆ మేట్రిన్‌ను ఎందుకు సస్పెండ్ చేయలేదు. అక్కడ వున్నటువంటి అధికారులతో లాలూచీ ఉందా ? ఈ హాస్టల్‌లో చాలా దారుణాలు జరుగుతున్నాయి. కనుక ఆ మేట్రిన్‌పైన పై అధికారులు తగు చర్య తీసు కోవాలి.

మిస్టర్ స్పీకర్ :— మంత్రిగారు చెప్పడం జరిగింది. సస్పెండు చేయిస్తా మన్నారు.

## CALLING ATTENTION MATTERS

(1) re ; Leasing out of Government vacant lands and big buildings like Ritz Hotel etc., in twin cities to the private persons by the previous Government.

రవాణా రోడ్లు, భవనాలశాఖామంత్రి (శ్రీ కె. జానారెడ్డి):—

వివిధ ప్రైవేటు వ్యక్తులకు, సంస్థలకు కౌలుకు ఇచ్చిన భవనాలు, భూముల వివరాలను తెలిపే వివరణను దీనికి అనుబంధించి సభాసమక్షంలో ఉంచడమయింది.

ఆ వివరణ ప్రకారం, 25 కేసులకుగాను, ఈ క్రింది 10 కేసులు జంట నగరాంలోని వివిధ కోర్టులలో పెండింగులో వున్నాయి-

1. మెస్సర్స్ రిట్జు హోటల్ మేనేజిమెంటు వారికి స్విమ్మింగు పూలుతోపాటు కౌలుకిచ్చిన హిల్ ఫోర్టు పేలస్ ప్రభుత్వ భవనం.
2. హైదరాబాదు బోటు క్లబ్‌కు కౌలుకిచ్చిన ప్రభుత్వ భవనము, స్థలం.
3. అబిడ్సు రోడ్డులోని ప్రభుత్వ భవనం-అమీర్ గ్యారేజీలు.
4. ప్రభుత్వ ఉద్యానవనాలు-సిఫ్ టెన్నిస్ క్లబ్.
5. మాజీ సైనికుల బేకరీ, హైదరాబాదు.
6. డా॥ కిషోర్ రాయ్ సేకరించిన మాజీ సైనికుల బేకరీ స్థలం.
7. హైదరాబాదులోని ఎర్రమంజిల్ కాలని వద్ద వున్న పోచమ్మ దేవాలయం.
8. కూరగాయల దుకాణం నడపడం కోసం మహమ్మదు లైన్సు వద్ద గల ప్రభుత్వ స్థలం.
9. హైదరాబాదు సైఫాబాదు, చింతలబస్తి వద్దగల స్థలము, భవనం.
10. హైదరాబాదు గోషామహల్ వద్దగల మసోనిక్ లాడ్జి.

re : leasing out of Government vacant lands and big buildings like Ritz Hotel etc, in twin cities to the Private persons by the previous Government.

మిగిలిన 15 కేసులలో ప్రస్తుత ప్రభుత్వం కౌలు కాలాన్ని పొడిగించిన కేసులు, కౌలుకాలం ఇంకా అమలులో వున్న కేసులు ఉన్నాయి. కౌలుదార్లు కౌలు షరతులను ఉల్లంఘిస్తే తప్ప మామూలుగా కౌలు గడువు పూర్తి అయ్యేదాకా కౌలుదార్లను ఖాళీ చేయించడానికి వీలుపడదు. నాంపల్లిలోని మెస్సర్స్ డైలీ న్యూస్ ఆక్రమణ క్రింద వున్న ప్రభుత్వ భవనాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని నగరపాలక సంస్థకు అప్పగించడం జరిగింది. రిడ్జి హోటల్‌కు సంబంధించి క్రింది కోర్టు ఇచ్చిన తీర్పుపై, ప్రభుత్వం హైకోర్టులో అప్పీలు దాఖలు చేసింది. కేసు లిస్టులో వున్నప్పటికి, తుది విచారణకు ఇంకారాలేదు. అడిషనలు అడ్వకేటుజనరలు ఈ విషయాన్ని పరిశీలిస్తున్నారు. ఈ శాఖ అడ్వకేటు జనరలుతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తున్నది.

re : leasing out of Government vacant lands and big buildings like Ritz Hotel etc, in twin cities to the private persons by the previous Goverment.

Pertaining to Government

| S. No. | Name of Govt. Bldg. Land with area and location. | Rent per month/ per annum | Date of commencement of lease with ref. to the orders. |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| 1. | Govt. Bldg. Hill Fort Palace with Swimming Pool. | Rs. 13,431.00/- P.M. | 1955 vide lease deed dt. 1-5-55 |
| | | 1,266 00 | for (5) years. |
| | | P.M. | ii) 1959 vide lease deed dt. 16.11.59 for 10 years. |
| | | | iii) 1967 vide lease deed dt. 5-7-67 upto 30-9-81 |

re; leasing out of Government vacant landa and big buildings like Ritz Hotel etc., in twin cities to the private persons by the previous Government.

Building and Lands

| Date of expiry of lease period. | Name of the Party. | REMARKS Regarding extension of lease or otherwise with the present stage of case, if any. |
|---|---|---|
| (5) | (6) | (7) |
| 30-9-1981 | M/s Ritz Hotel (P) Limited. | The Hill Fort Palace was acquired by the Govt., from Nizam This building was leased out to M/s Ritz Hotel (P) Ltd., in the year 1955 for a period of (5) years. First lease deed was dt. 1-1-1955 and subsequetly extended upto 30-9-1981. The Govt. in G.O.Ms. No. 224, dt, 10-7-81 had issued instructions to take over possession of the Hill Fort Palace on expiry of lease period. M/s Ritz Hotel have filed a suit in O.S-No. 1032/81 before the Chief Judge, City Civil Court, against above Govt. Order and Court has passed orders on 24-3-83 in favour of petitioners. The matter has been referred to Govt. Pleader again and obtained his opinion and filed the case in the High Court. The Additional Advocate General who is dealing the case in A. P. High Court informed the case is included in the list and it may come for hearing on any day before end of July, 1985. |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 2. | Govt. land to the West of Mukramjahi Road, Hyderabad. known as Exhibitton Grounds. 20.16 Acres. | Rs. 23,808-00 P.A. | |
| 3. | Govt. Bldg. Hyderabad Boat Club Land :— 1.78 Acres. Bldg. :— 6,896-75 Sft. | 150-00 P.M. | 31-12-68 to 31-3-72 (GOMS No. 1184, Dt. 28-8-69) 1-4-72 to 31-3-82 vide GOMS No. 774. Dt. 18-5-72. |
| 4. | Govt. Building-Ameera Garrages in Abids Road. | — | — |
| 5. | Govt. Gardens-Asif Tennis Club. 1690.00 Sq. Yds. | — | — |
| 6. | Ex-Serviecmen Bakery, Hyderabad. 1276.00 Sq. Yds. | — | — |

| (5) | (6) | (7) |
|---|---|---|
| | | But the case has not come for hearing and Additional Advocate General is pursuing. |
| 31-3-1986 | Exhibition Society, Hyd. | Lease period extended from 1-4-1984 to 31-3.1986 vide G.O.Ms. No. 268. Dt. 28-8-1984. |
| 31-3-1982 | The Secretary, Hyderabad Boats Club. | The Additional Advocate General is dealing the case in A. P. High Court. Counter for this case, has been filed on 6-8-85. Case was heard on 7-8-85 and further posted for final hearing on 2 9-1985. |
| — | — | The case is pending in A. P. High Court. Govt. Pleader has to prepare the Counter. Estate Officer is the I st party. parawise remarks are being prepared by Estate Officer. |
| — O.S.No. 1262/ 1978. | Asif Tennis Club. | The case is pending in Vth Asst. Judge, City Civil Court. Case is posted for hearing on 9-9-85. Records are with Govt. Pleader. |
| — O.S.No. 3019/ 1982 | Secretary, Ex-Servicemen Bakery. | The Case is pending in Chief Judge, City Civil Court, Hyd. and the case is posted for hearing on 9-9-1985. |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 7. | Ex-Servicemen Bakery Land acquired by Dr K sh re Roy 333 00 Sq. Yds. | — | — |
| 8. | Pochamma Temple at Irrummanzil Colony, Hyderabad. 169.00 Sq Yds. | Rs. 38-00 P.M. | 1-10-76 |
| 9. | Government Land at Mohammadi Lines, for running vegetable stall. 27.50 Sq. Yds. | 16.00 P.M. | 17-9-82 |
| 10. | Land and Building at Chintal Basti, Saifabad, Hyderabad. 1145.00 Sq. Yds. | 0-50 P.M. | 30-10-1953 for 30 years. |
| 11. | Masonic Lodge at Goshamahal, Hyderabad. | | |
| 12. | Govt. Bldg. No. 293/11, at A. C. Guards Hyd. bad. 6,559.72 Sq. Yds. | Re. 1/- P.M. | 2-2-1953 |

re, leasing out of Government vacant lands and big buildings like Ritz Hotel etc., in twin cities to the private persons by the previous Government.

| (5) | (6) | (7) |
|---|---|---|
| — O S.No. 154 of 1984 | Dr. Kishore Roy (Illegal Occupant) | The Case is pending in 2 nd Addl. Judge, City Civil Court, Hyderabad and posted for next hearing on 30-8-1985. |
| — W.P.No. 2045/ 1984 | Sri G.Basava Raja, Swamy Founder Poojari. | The Case is pending in A. P. High Court, Hyderabad. para wise replies furnished to Sri G. Ramakrishna, Govt. Pleader to file counter affidavit. |
| 16-5-85 OS. No. 3634/83 | Sri Mohd. Azam. | The case is pending in V Asst Judge, city civil Court, Hyderabad. Counter is filed by Sri M. Laxman Rao, Asst. Govt. pleader. Case is posted on 28-8-1985. |
| 30-10-1983 | The President, Hanuman Mandir. | The Case is pending in Chief Judge, City Civil Court. Hanuman Mandir Trust Committee approached the Govt. to extend the lease for further period of 99 years from 30-10-1983. Case is posted on 29-8-1985. |
| — WP No. 2752 of 1982. | Masonic Lodge Committee, Hyderabad. | Case is pending in A. P. High Court. |
| — 1-2-2052 | Rev. Mother Flamima for Holy Mary School. | The Collector, Hyderabad has entered lease deed with Holy Mary Convent for long lease of 99 years from 2-2-1953. |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 13. | Hill Fort Annexe Bldg. at Hyd. Basheerbagh, Hyd. 9,179.62 Sq. Yds. | 1152 00 P.M. | 1-10-67 (30 years) GOMS No. 1215 Dt. 3-8-67) |
| 14. | Govt. Bldg. No. I. S. 15, at Irrummanzil | — Rs. 106-00/- P.M. | — |
| 15. | Govt. Bldg. No. 213-Old Customs Naka. Nampally, Hyd: 2095.00 Sq. Hyd. | — | — |
| 16. | Govt. Bldg. No. 11-4-635, at A. C. Guards, Hyd. 2,823.08 Sq. Yds. | 944.00 P.M. | — |

re : leasing out of Government vacant lands and big buildings like Ritz Hotel etc, in twin cities to the private persons by the previous Government.

| (5) | (6) | (7) |
|---|---|---|
| 30-9-97 | M/s Andhra Patrika. | The lease is in force. |
| 31-9-1980 | The President, Government Servants Co-op. Stores. | The quarter was leased out to A. p. State Civil Supplies Corporation for 3 years as per Govt. Memo No. 782/B/79-12, dt. 30-12-1980. Now it is occupied by A. p. Essential Commodities Corporation from 19-8-81, which is sister concern of ApSCSC. They are paying the rent at Rs. 106/-p. M. The ApECC has been addressed to obtain extension of lease beyond 30-12-1983. |
| — | M/s Daily News. | The Daily News management have beem evicted on 19-2-83 by the Dy. Tahsildar. One Sub tenant by name M/s Chandrasekhara press was also evicted and handed over to MCH as per Govt. orders. |
| 9-2-1986 | All India Radio, Hyd. | Govt. have extended loase period for further period of 2 years from 10-2-84 to 9-2-1986 vide G. O. Ms. No. 157/Accom. B/84. dt. 30-4-84. |

re : leasing out of Government vacant lands and big building like Ritz Hotel etc, in twin cities to the private persons by the previous Government.

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 17. | Govt. Bldg. No. 293/9 at A. C. Guards, Hyd. 14,798.00 Sq. Yds. South Bldgs. Divn. | Re. 1-00 P.M. | 7-3-1977 (for 30 years) |
| | South Bldgs Divn. | | |
| 18. | Govt. Building occupied by Public School at Begumpet Hyderabad. Plinth area-106500 SFT. Land area-185 Aeres. | Re. 1-00 P.A. | 15-6-1964 vide G.O.Ms. No. 202, Edn., dt.22-2-1978. |
| 19. | Govt. Bldg. bearidg No. 12.2.460 at Malakapur, Hyd. occu ied by Hyd. Science Society. Plinth area -6490 Sft Land area -3 ares. | Rs. 1539/- per month | 1-12-1984 |
| 20. | 5 acres land at Osmania University Campus to Americam Studies Research Centre. | Rs. 10/- P.M. | 99 years with effect from 1-12-70 |

| (5) | (6) | (7) |
|---|---|---|
| 6-3-2007 | Mahaveer Memorial Trust. | The Collector, Hyderabad District has entered in to lease with Mahaveer Hospital Committee for a period of 30 years from 7-3.1974. |
| 14-6-2004 | Principal, Hyd. Public School, Begumpet. | The Govt. in G. O. Ms. No. 202, Education, Dt. 22-2-1978 read with G. O. Ms. No. 1884, Education, dt, 4-6-1960 extended lease period for this institution on nominal rent of Re/-1per annum for the balance period of forty years, which will expire in the year 2004 A. D. This rent is boing paid by the Institution right from its occupation as per orders of orstwhile Hyd State Govt. |
| 30-11-86 | Secretary, Hyd. Science Society. | The Govt. Bldg. occupied by Hyd. Science Society more than decade back and the rent is being paid annually by Direetor of public Education Under Grant-in Aid. |
| 30-11-2069 | American Studies Research Centre. | 5 acres of land at O. U. Campus was leased out to American Studies Research for constrnction of Library Buildings. |

| (1) | (2) | (3) | (4) |
|---|---|---|---|
| 21. | 0-72 acre of land at Govt. Building Lady Hyderi Club, Hyderabad. North Bldgs. Dlvn. | Rs. 2/- per sq. yd. per annum | 99 years with effect from 29-7-85 vide G.O.Ms. No. 259, TR & B. Dt. 29-7-1985 |
| | North Bldgs. Divn. | | |
| 22. | PWD Bldg. No. 137 and ancillary building leased out to APDAOs Association (area 1062 Sft. or 98.50 Sqm.) | Rs. 5/- P.M. | 16-4-72 |
| 23. | Accommodation residential colony Govt. Quarters B/4 at patigadda Secunderbad. Area-833 Sft. or 77.38 Sqm. | Rs. 70/- P.M. | 2-6-80 |
| 24. | Bldg. Community Hall at Patigadda Colony Secunderabad. Area 1050 Sft. or 97.54 Sqm. | | 10-5-81 |
| 25. | Buliding known as Tea pavilion located at Kohe Moula Ali. Area 1209.69 Sft. or 112.38 Sqm. | Rs. 157/- P.M. | 14-8-77 |

re : Leasing out of Government vaeant lands and big building like Ritz Hotel ect, in twin cities to the private persons by the previous Government.

| (5) | (6) | (7) |
|---|---|---|
| 25-7-2084 | The president, Lady Hyderi Club, Hyd. | As per orders of Supreme Court in Suit S. L. No. 148 of 1979 on 4-4-83 Govt. allotred O.72 acre of land to Lady Hyderi Club vide G.O.Ms.No.250 TR&B., dt. 29-7-85 and lease deed is to be executed. |
| 15-4-85 | A.P.DAOs Association. | The D.A Os. Association has been addressed to vacate the building. |
| 2-6-84 | Smt. Hemalata Sukumar. | party has been addressed to conclude the fresh lease deed beyond 6/84. |
| 9-5-84 | Patigadda Quarters Association. | Fresh lease deed to be concluded beyond 1984 and the party was addressd to remit the rental arrears and to conclude the lease deed. |
| 13-8-79 | Miss Farzana Abidi Zaidi. | The Estate Officer was addressed to collect the rental arrears beyond 1979 and to take action to evict the occupant. |

re ; leasing out of Government vacant lands and big buildings like Ritz Hotel etc , in twin cities to the private persons by the previous Government.

శ్రీ జి. నాగిరెడ్డి (ధర్మవరం) :— మన ప్రభుత్వ ఆఫీసులకు బిల్డింగ్సు కట్టుకోవడానికి స్థలాలు లేకనో లేక తగిన బిల్డింగ్సు లేవనో చాలా యిబ్బందిగా వుంది [illegible] ...ంచి నష్టం వస్తూ వుంటే [illegible] భవనాలను ప్రయివేటు వ్యక్తులకు తక్కువ ధరకు లీజుకు యిస్తూ వారి [illegible] పడుతున్నారనే అభిప్రాయం ప్రజలలో వుంది. కాబట్టి యీ లీజు విధానంలో పూర్తిగా మార్పు తీసుకువచ్చి యీ ప్రభుత్వ భవనాలు స్వాధీనం చేసుకొని ప్రభుత్వానికి వచ్చే నష్టాన్ని త్వరలో పూర్తి చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? దీనికి సమాధానం రావాలి.

శ్రీ కె. వీరయ్య (వేమూరు) :— మేము అడిగిన ప్రశ్నలో యిది ఎంతమంది ప్రయివేటు వ్యక్తులకు యిచ్చినారని అడగడం జరిగింది. దీనివల్ల ప్రభుత్వానికి ఎంతో నష్టం వస్తుంది. ప్రభుత్వానికి సంబంధించిన ఆఫీసులు పెట్టుకోవడానికి బిల్డింగ్సు లేవు. మనకు వున్న బిల్డింగ్సు ప్రయివేట్ వారికి లీజుకు యిస్తున్నారు. ఈ సమస్య చాలా తీవ్రమైనది. దీనికి లా పర్మిట్ చేస్తుందా? లేదా అనే విషయంలోనికి వెళ్ళవలసిన అవసరం లేదు. దీనికి సంబంధించిన లీగల్ యాక్టును ఎమెండ్ చేయడం. సత్వర చర్యలు తీసుకోవడం ద్వారా యీ లాంగు టరమ్ లీజును రద్దు చేయడానికి తీవ్రంగా ఆలోచించాలి.

శ్రీ ఎ. రామనారాయణ రెడ్డి (రాపూర్) :— ఈనాడు ప్రభుత్వ భవనాలను ప్రయివేటు వ్యక్తులకు లీజుకు యివ్వడం జరిగిందని యిదివరకు ప్రస్తావించడం జరిగింది. పి. శివ మల్లారెడ్డి గారు వివరంగా నోట్ సభ ముందుకు తీసికొని వచ్చినారు. వీటిలో గమనించవలసింది ఏమిటంటే హిల్ ఫోర్టు పాలెస్, అదేవిధంగా గవర్నమెంటు బిల్డింగు బోట్ క్లబ్‌కు యిచ్చిన విషయం చూస్తే మొట్టమొదట దీనిని 1955లో లీజుకు యివ్వడం, 1959లో 10వ సంవత్సరముకు లీజుకు యివ్వడం, 1969 నుంచి 1981 వరకు మరల లీజుకు యివ్వడం జరిగింది. ఈ బోట్ క్లబ్‌కు యిచ్చింది. కూడా రివైజు చేస్తూ ఆ లీజును ఎక్స్‌టెండ్ చేయడం కూడా జరిగింది. ఈనాడు ప్రభుత్వ భవనాల గురించి అద్దె మీద మనము ఖర్చు చేస్తున్న వ్యయం ఆలోచిస్తే దాదాపు కొన్ని లక్షల రూపాయలు ప్రయివేటు వ్యక్తుల దగ్గర తీసుకున్న భవనాలలో డైరెక్టరేట్సు యితర ఆఫీసులు పెట్టి [illegible] నిర్వహించుకోవడం జరుగుతున్నది. ప్రయివేటు వ్యక్తులకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఆ నాడు ప్రభుత్వాలు ఆలోచించినాయో లేక మనకు వ

re : leasing out of Government vacant lands and big buildings like Ritz Hotel etc, in twin cities to the Private persons by the previous Government.

కాబోంతా పోతున్నాయనో లేదా ప్రభుత్వ భవనాలు ప్రయివేటు వారికి లీజుకు యివ్వడం జరుగుతున్నదో అర్థం కావడం లేదు.

ఈనాడు మన ప్రభుత్వ భవనాలు [illegible] లీజుకు యిచ్చినవి తిరిగి తీసుకోవడానికి చట్టపరంగా యేమైనా అడ్డంకులు వున్నప్పటికి చట్టపరంగా యీ అడ్డంకులను తొలగించుకొని ముందు వచ్చేటట్టు చూడవలసిన అవసరం వుంది. ఈనాడు కోర్టులో వాటికి సంబంధించిన కేసులు పెండింగులో ఉన్నాయని ఎలా రాజారావుగారు చెప్పడం జరిగింది. చట్ట పరంగా అటువంటి అడ్డంకులను తొలగించుకొని ప్రభుత్వ భవనాలను స్వాధీనం చేసుకోవడానికి అవకాశం వుందేమో పరిశీలించాలని కోరుతున్నారు. ఈ హిల్ ఫోర్టు ప్యాలెస్ లేదా బోట్ క్లబ్‌కు యిచ్చిన బిల్డింగు గురించి మళ్ళీ మళ్ళీ లీజు యివడం జరిగిందా ? ఒకటికి రెండు సార్లు లీజు ఎక్స్‌టెండ్ చేస్తూ పోవడం, 1983 తర్వాత అట్లాగే ప్రభుత్వ భవనాలు ఎక్స్‌టెన్షను ఆఫ్ లీజు యివ్వడం జరిగిందా అనేది తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. జనార్దన్‌రెడ్డి :— గౌరవ సభ్యులు వీరయ్యగారు మిది ప్రయివేటు వ్యక్తులకు యిచ్చినవి వివరణ యిమ్మన్నారు. ఈ లిస్టు వివరణ చదివితే వుందో మొత్తం జంట నగరాలలో ప్రభుత్వ భూములను ప్రయివేటు వ్యక్తులకు యిచ్చిన లిస్టు అని గమనించాలని కోరుతున్నాను అవి వాటికి యిచ్చినటువంటి పీరియడు దాటక ముందు ప్రభుత్వ అవసరాలకూ వెంటనే స్వాధీనం చేసుకోవడానికి చట్టాలను ఎమెండు చేసి కోర్టులలో వున్న కేసులు ఎక్స్‌పిడైట్ చేసి వెంటనే ప్రభుత్వ ఆస్తులకు భద్రత కలపడమే కాకుండా వాటిని ఉపయోగించుకోవాలని గౌరవసభ్యులు చెప్పినట్లు గమనిస్తున్నాను. వీటిపై వెంటనే నేను అధికారులతో, సరైన ఆ కోర్టులలో వున్నటువంటి కేసులను ఎక్స్‌పిడైట్ చేయడం. ఉన్నటువంటి లీజును కేన్సిల్ చేసి ప్రభుత్వ అవసరానికి వాటిని వినియోగించుకోవడానికి సరైన మార్గాలు అన్వేషిస్తానని, యీ రిట్జ్ హోటల్ గురించి చెప్పు వరకు లీజ్ ఉన్నదనేది అందులోనే ప్రకటించింది. 1981 వరకు ఉంది. ఆ తర్వాత ప్రభుత్వం యిమ్మని అడిగినప్పటికీ వారు కోర్టుకు పోయి స్టే పొందడంవల్ల అది కోర్టులో కేసు నడవడంవల్ల యింతవరకూ యేమీ చేయ లేదు. అదేవిధంగా బోట్ క్లబ్ గురించి లీజు ఆఖరు డేట్ 1982 వరకు వుంది. ఆ తర్వాత వారు కూడా కోర్టుకు పోయి స్టే తెచ్చుకున్నారు. అడిషనల్ అడ్వకేట్ జనరల్ గారిని నియమించి కోర్టులో ఉన్న దానిని సాధ్యమైనంత తొందరలో ఎక్స్‌పిడైట్ చేయడానికి యేర్పాటు చేస్తామని మనవిచేస్తున్నాను

re: leasing out of Government vacant lands and big buildings like Ritz Hotel etc., in twin cities to the private persons by the previons Government.

12-00 noon

శ్రీ ఎ. రామ్‌నారాయణరెడ్డి :— 1983 తరువాత ఈ ప్రభుత్వము భవనాలకు లీజు ఎక్స్‌టెన్షన్ చేయడం జరిగిందా?

శ్రీ కె. జానారెడ్డి :— 1983 సంవత్సరము తరువాత ఈ ప్రభుత్వము మూడు భవనాలకు లీజు ఎక్స్‌టెన్షన్ చేయడం జరిగింది. సభ్యులకు యిచ్చినటువంటి ప్రశ్నములోని ఐటము 16కు, 19, 21 మాత్రం యివ్వడం జరిగింది. 16 ఐటము ఆల్ ఇండియా రేడియో. దానికి ఎక్స్‌టెన్షన్ యివ్వడం జరిగింది. 19 ఐటము అయినటువంటి హైదరాబాదు సైన్సు సొసైటీస్ సంస్థకు సెంట్రల్ గవర్నమెంటు ఆటమిక్ ఫండ్సు ఆర్గనైజ్ చేస్తూ ఎడ్యుకేషన్ గ్రాంట్సుతో ట్రెయినింగు స్కూలు నడుపుతున్నటువంటి సంస్థకు రెండు సంవత్సరములు ఎక్స్‌టెన్షన్ యివ్వడం జరిగింది. మూడవది అయినటువంటి ఐటము నెం. 21 లేడీ హైదరు క్లబ్‌కు సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆ భూములు స్వాధీనము చేసుకుని అందులో కొంతభూమిని అంటే 0-71 సెంట్సు భూమిని 99 ఏండ్లకు లీజు యిచ్చి మిగతా భూమిని మెడికల్ కాలేజీకి హేండ్ ఓవరు చేయడం జరిగింది.

శ్రీ కొశాలి వీరయ్య :— లేడీ హైదర్ క్లబ్ స్థలము గురించి అడిగాను. దాని గురించి మంత్రిగారు చెప్పలేదు....

శ్రీ కె. జానారెడ్డి :— లేడీ హైదర్ క్లబ్‌కు చెందినటువంటి స్థలము సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు స్వాధీనముచేసుకొని అందులో 0-72 సెంట్సు లేడీ హైదర్‌క్లబ్‌కు యిచ్చి మూడు యకరాలలో మిగతా భూమిని మెడికల్ కాలేజీకి హండ్ ఓవరు చేయడం జరిగింది.

శ్రీ వి. నరసింహరావు (కొత్తూరు) :— మిగతా భూమిని మెడికల్ కాలేజీకి యిచ్చామన్నారు.........ఒక చిన్న క్లారిఫికేషను

మిస్టర్ స్పీకర్ :— కాల్ ఎటెన్షన్‌లో క్లారిఫికేషన్సు ఉండవు. దయచేసి సభ్యులు కూర్చోండి.

re: Illegal Lockout of Sirsilk Factory at Khagaznagar, Adilabad District.

re: Leasing out of Government vacant lands and big buildings like Ritz Hotel etc, in twin cities to the private persons by the previous Government.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :— అధ్యక్షా,

సర్ సిల్కు ఉద్యోగుల సంఘంవారు సర్ సిల్కు పేపరు మిల్లుల సిబ్బంది సంఘంవారు 31-5-84 తేదీన సిర్పూర్ కాగజ్‌నగర్‌లోని సిల్కు లిమిటెడ్ ప్రెసిడెంటుకు తమ కోర్కెల జాబితా నోటీసుతో సమర్పించారు. ఆ కోర్కెల జాబితాలో ప్రత్యేక భత్యాలను కరువు భత్యం ఇంటిఅద్దె భత్యం వార్షిక బోనస్ మొదలగు వాటిని పెంచవలసిందిగా వారు కోరారు.

16-11-84 తేదీన వరంగల్ లోని కార్మిక శాఖ డిప్యూటీ కమీషనర్ పై కోర్కెల విషయంలో రాజీ చేసేందుకు ఒప్పుకున్నారు. కార్మిక సంఘం, యాజమాన్యాల మధ్య చర్చలు ఇంకా కొనసాగుతున్నందున, కొన్ని అంశాలను పరిష్కరించుకోవడానికి కొంత గడువు కావాలని, రాజీ కార్యకలాపాలను వాయిదా వేయాలని కోరుతూ ఇరు వర్గాల వారు సమ్మతి లేఖను రాజీ అధికారికి అందచేశారు.

ఇరు వర్గాలవారు 17-11-1984 తేదీన తమలో తామే కొన్ని అంశాలను పరిష్కరించుకొని, ఒక ముసాయిదా ఒప్పందాన్ని తయారు చేసుకొన్నారు. అయితే, తమను బెదిరించి బలవంతంగా ఈ ఒప్పందానికి సమ్మతింపచేశారనే కారణంగా పారిశ్రామిక వివాదాల చట్టంలోని (8) (1) విభాగం క్రింద లేదా (2) (3) విభాగం క్రింద ఒప్పందం పైన సంతకం చేయడానికి నిరాకరించింది.

రాజీ కుదిర్చే ప్రయత్నాలు విఫలమైన తరువాత, అల్కహాలు సరఫరా లేదని, అధిక నష్టాలు వచ్చాయని, విద్యుత్ కొరత ఉన్నదనే వంకతో యాజమాన్యం 16-4-85 తేదీ నుండి లాకౌటును ప్రకటించింది. రాజీ ప్రయత్నాలు విఫలమైనట్లు తెలియచేస్తూ రాజీ అధికారి ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు. కార్మిక సంఘం కోరికలను జాగ్రత్తగా పరిశీలించి, ఈ విషయంలో తీర్పుకోసం 27-5-1985 తేదీన హైదరాబాదులోని పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు నివేదిస్తూ లాకౌటు కొనసాగింపును నిషేధించింది.

సర్ సిల్కు యాజమాన్యం వారు లాకౌటు ఎత్తివేయడానికి బదులు, ప్రభుత్వ ఉత్తర్వులపై హైకోర్టులో ఒకరిట్ పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు 11-6-85 తేదీన ప్రభుత్వ ఉత్తరువులను నిలుపుదల చేస్తూ ఉత్తరువు చేసింది.

re: Leasing out of Government vacant lands and big buildings like the Hotel etc, in twin cities the private persons by the previous Government

ఫ్యాక్టరీని యాజమాన్యం తప్పనిసరిగా తిరిగి తెరిచేట్లు చూడడానికి వీలుగా ఈ విషయంలో హైకోర్టు ఇచ్చిన స్టే ఉత్తరువును తొలగించడానికి చర్యలను తీసుకొంటున్నాం.

శ్రీ పి. నరేంద్ర :— అధ్యక్షా, ఈ సమస్య పది మాసాలుగా సాగుతున్నది. ఇది నిత్యసత్యంగా జరుగుతున్నది. ఆరు మాసాలు లేఆఫ్ ఉంది. నాలుగు మాసాలు లాకౌట్ ప్రకటించింది. ప్రభుత్వము ఆదేశాలు యిచ్చినా కూడా వాటిని ఖాతరు చేయకుండా కోర్టుకు వెళ్ళి మేనేజిమెంటు స్టే తీసుకుని వచ్చిందని మంత్రిగారు తెలిపారు. లే ఆఫ్ చేయడం జరిగింది. ప్రభుత్వము ఆదేశాలు యిచ్చినా దానిని ఖాతరు చేయకుండా యాజమాన్యము రెండవసారి ఇల్లీగల్‌గా లాకౌట్ ప్రకటించడం జరిగింది. ప్రభుత్వము దీనిమీద తీసుకున్న చర్యలు ఏమిటి? యాజమాన్యాన్ని శిక్షించే విషయములో లేబరు ఏక్టు చాలా బలహీనంగా ఉంది. ఇది చాలా అన్యాయంగా ఉంది. ఈ ఏక్టులో యాజమాన్యాన్ని శిక్షించే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఇది చాలా పాత కంపెనీ. మొట్టమొదట నుంచి దీని చరిత్ర చూస్తే చాలా ఆశ్చర్యంగా కలుగుతుంది. 1940-49 సంవత్సరము వరకు ఇది హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ కంపెనీగా ఉంది. 1949-53 సంవత్సరము వరకు నిజాం ట్రస్టు ఆఫీసు హైదరాబాదు పేర ఉండేది. 1953 నుంచి 1973 వరకు బిర్లా బ్రదర్సు పేర ఉండేది. 1972 నుంచి డైరక్టర్సుగా ఉన్నటువంటి బిర్లా యాజమాన్యం నడుపుతూ ఉంది. బిర్లా బ్రదర్సు కేవలం 8 శాతం ఇన్వెస్టిమెంటు పెట్టారు. 21 శాతం వేరే వారు ఇన్వెస్టిమెంటు పెట్టారు. 27 పర్సెంటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇన్వెస్టిమెంటు పెట్టారు. నిజాం ట్రస్టు 45 శాతము ఇన్వెస్టిమెంటు పెట్టారు. అధిక మొత్తములలో మన ప్రభుత్వ పెట్టుబడి ఉన్నా తక్కువ పెట్టుబడి పెట్టినటువంటి బిర్లా బ్రదర్సు దీనిమీద ఆధిపత్యము వహిస్తూ అక్కడ పని చేస్తున్నటువంటి కార్మికుల యొక్క రక్తాన్ని పీల్చుతున్నారు. అది పూర్తిగా అడవి ప్రాంతము. ఆ అడవిలో ఉండి వీరు ఏమి రాక్షసత్వము చేస్తున్నది తెలియని పరిస్థితి. అంతా చీకటి. వీరు గత 80 సంవత్సరాలుగా ఆధిపత్యము వహిస్తూ ఉన్నారు. చార్టరు ఆఫ్ డిమాండ్సు పెట్టినప్పుడల్లా అయిదు రూపాయలు, పది రూపాయలు పెంచుకుంటూ వస్తున్నారు తప్ప అంతకన్నా ఎక్కువ పెంచడంలేదు. ఎన్నో సంవత్సరాలుగా అక్కడ కార్మికులు పని చేసినా ఈ రోజున నెలసరి జీతము వారికి 20 రూపాయలు మాత్రమే. ఈ రోజులలో అతను 280 రూపాయలతో ఏ విధంగా బ్రతుకుతాడు? ఈ విషయం ఆలో

ంచాలి. 250 రూపాయలు చాలవు డిమాండు పెట్టినపుడు యాజమాన్యం లేఆఫ్, లాకౌట్ ప్రకటించారు. సిమెంటు వలన, అప్పులు వలన నష్టాలు వస్తున్నవి అని కంపెని నడపలేమని మూసి వేశారు. లేబరు కమీషనరు ఇచ్చినటువంటి రిపోర్టులో తన రిమార్క్సు ఈ విధంగా చెప్పారు. స్పిన్నింగ్ అండ్ వీవింగ్ సెంటర్సు యాజమాన్యము నడపలేని కారణముగా వేతనము ఇచ్చే పరిస్థితి లేదు అని మూసి వేస్తున్నామని అన్నారు. వేతనాలు ఎందుకు యివ్వరు? అక్కడ ఎప్పుడు కూడా ప్రొడక్షన్ పెరుగుతూనే వుంది. అప్పుడోలు పూర్తిగా ఎవరూ గుర్తించడం లేదు. తక్కువ విలువ గుర్తించని లాభాలు గడిస్తున్నారు. 1980-81లో 6 లక్షల 81 వేల రూపాయలు, 1981-82 లో 10 లక్షల 77 వేల రూపాయలు వరద మరమ్మత్తుల కోసము పెట్టారు. ఎ.ఎం. క్రింద 8 లక్షల రూపాయలు మాఫీ. 1983 లో టర్నోవర్ 12 కోట్ల 60 లక్షల రూపాయలు అంటే రు. 2 కోట్ల 70 లక్షలు ఎక్కువ అయింది. అలాంటప్పుడు 1983 లో 14 కోట్ల 60 లక్షల రూపాయలు నష్టము ఎందుకు వస్తుంది? కార్మికులు వాళ్ళ కడుపులు కాల్చుకొంటూ ఈనాడు రోడ్డు మీదకు వచ్చారు. భార్యల మంగళ సూత్రాలను అమ్ముకొనే పరిస్థితి వచ్చింది. యాజమాన్యానికి వ్యతిరేకంగా కార్మికులు ఉద్యమలు ప్రారంభించి, హంగర్ స్ట్రైక్ చేశారు. మీద్వారా ప్రభుత్వానికి పిటిషన్ కూడా యిచ్చాము. ప్రభుత్వము దానిమీద ఏమి చర్య తీసుకొంది? ఇన్ని నెలలు గడచినా చర్యలు తీసుకొంటున్నాము, కమిటీ వేశాము అంటున్నారే గాని ఆ కమిటీ ఎక్కడుంది? బిర్లా మానేజిమెంటును తీసివేయమని చెప్పినా, ఇంతవరకు ఎందుకు తీసివేయలేదు? వేసిన కమిటీ ఇంతవరకు మీట్ కాలేదు. కమిటీలో ప్రభుత్వము తరపున ఒకరిని మెంబరుగా వేసి, తిరిగి సడన్‌గా ఆయన్ను తీసివేశారు. ఇంకొక మెంబరును చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రిగారు, ఈ విషయం ఏమైందని, తెలుసు కోడానికి ఎంత కాలం పడుతుంది? పేదల కోసము మా ప్రభుత్వమున్నదని అంటున్నారు. అలాంటప్పుడు ఎందుకు ఇంతవరకు కార్మికుల విషయంలో చర్యలు తీసుకోలేదు? కార్మికులు ఈనాడు రు 2-3 ల కూలి కోసం రాళ్ళ పనికి వెళ్తున్నారు. బిర్లా మేనేజి మెంటు ఇపుడు వర్కర్స్ క్వార్టర్సును మరొకరి పేరుతో మారుస్తున్నారు. శ్రీమన్ కమిటీ ఏమి చేస్తున్నది? అది హైదరాబాదులోనే వుంది అక్కడ ఏమి జరుగుతున్నదో తెలియదు; ఎవరికి? బిర్లా మేనేజిమెంటు వారు స్టాకును, మెషినరీని మెల్లిగా తొలగిస్తు న్నారు. కార్మికులు అడ్డుపడితే ప్రక్కకు నెట్టుతున్నారు. కంపెనీ దివాళా తీసే పరిస్థితిలో వుంది, ఎన్నోసారులు, నిన్న కూడా ముఖ్యమంత్రి గారితో మాట్లాడాము. త్వరలో కమిటీ వస్తుందని, చెబుతూనే వున్నారు ఒక చిన్న కమిటీ వస్తుందని అనగానే యాజ

re: leasing out of Government vacant lands and big buildings like Ritz Hotel etc., in twin cities to the private persons by the previous Government.

మాన్యము తరపున ఊరిలో రేపు 16 వ తేదీ నుండి నీరు, కరెంటు రాదని దండోరా చేయించారు. ఇది వాస్తవము. ఒక్కొక్కరు కొట్టుకొని, రక్తపాతం అయ్యే పరిస్థితి వుంది. సిరుపూర్ కాగజ్‌నగర్ పోలీసు స్టేషన్ ముందు ఎస్.ఐ.ని ఎక్స్‌ట్రిమిస్టులను హత్య చేశారు. ఎక్స్‌ట్రిమిస్టులు లోపలకు దూరే పరిస్థితివచ్చింది. వాటర్, విద్యుచ్ఛక్తి, క్వార్టర్సు మరియు కార్మికుల జీవన విధానం అంతయూ బిర్లా చేతిలో వుంది. ఆంధ్రప్రదేశ్ వచ్చి 30 సంవత్సరాలు అయినా అదిలాబాదులోని సిరుపూర్ కాగజ్‌నగర్ ఇప్పటికి ఈ దుర్భర పరిస్థితిలో వుందని అంటే శోచనీయంగా వుంది. ఎపుడు ఓపెన్ చేయబోతున్నారు? యాజమాన్యానికి, కార్మిక సంఘాల ద్వారా ఏదో ఒప్పందం జరిగింది. దానిని కుదిర్చి, కార్మిక వేతనాలను ఎరియర్స్‌తో సహా ఇస్తున్నామని తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్‌అలీ :— అధ్యక్షా, నరేంద్ర గారు చాలా వివరంగా చెప్పారు. వారితో నేను ఏకీభవిస్తున్నాను. మనరాష్ట్రములో అనేక పరిశ్రమలు మూలబడ్డాయి దానికి వ్యతిరేకంగా కార్మికులు విసిగి వేసారి, తమ వేతనాలకోసము సమ్మె చేస్తే, యాజమాన్యము వారిని లొంగదీయడానికి పెద్ద ప్రయత్నము చేస్తున్నది. కార్మికులు అనామకులైనారు లాకౌట్ ప్రకటించారు. సమయస్ఫూర్తితో ప్రభుత్వము పూనుకోవడంలేదని నా యొక్క బలమైన అభిప్రాయంగా వ్యక్తం చేస్తున్నాను. యాజమాన్యము బాగా అప్పుపాలయినట్లుగా నటిస్తున్నారు. బ్యాంకుల్లోని అప్పులు తీర్చకుండా బిర్లా ఏమి చేశారంటె ప్రభుత్వమిచ్చిన నోటులో కొద్దిగా వుంది. వచ్చిన ఆల్కహాలును పూర్తిగా వినియోగించుకోకుండా గ్వాలియర్ రవాణా చేస్తున్నారు. ఫ్యాక్టరీని నాలికి వదలిపెట్టి, పైగా ప్రభుత్వము మీద వత్తిడి తెస్తున్నారు. అది ఏమిటంటే మాకు వచ్చిన ఆల్కహాలు నిలువ చేసుకోడానికి లైసెన్సు, మరియు ఆర్థికపరమైన వనరులు సమకూర్చాలి. అని గట్టిగా అడుగుతున్నారు ప్రభుత్వము ఎందుకు సర్‌సిల్కు ఫ్యాక్టరిని స్వాధీనము చేసుకోకూడదని కార్మికులు అడుగుతున్నారు. తటపటాయింపులు ప్రభుత్వానికి వుండవలసిన అవసరము లేదు, తక్షణమే ఇఫ్స్ ఎండ్ బట్స్ లేకుండా బిర్లా దగా కోరు కనుక, స్టోరేజికి లైసెన్సు యివ్వకుండా అతని రాబడులు లీడింగ్ బ్యాంకులలో కనుగొని, ప్రభుత్వానికి వచ్చేవి వసూలు చేసి, కార్మికులకు న్యాయం చేయాలని కోరుతున్నాను. లేకపోతె 3 వేల మంది కార్మికులు అనాధలై పోతారు. లాకౌటు ఇంత వరకు కొనసాగుతున్నది. పరిశ్రమ ఎడల కార్మికుల డిస్‌పూట్స్ తొలగించడానికి ప్రభుత్వము తక్షణమే చర్య తీసుకోవాలని కోరుతున్నాను. మంత్రిగారి జవాబులో పరిష్కార

మార్గం నాకు కనిపించలేదు. కార్మికులు అమాయకులు, వారి పేరుల ఎగ నెట్టి బజారంగా అంటూ తిరిగేటట్లుగా యాజమాన్యము కనబడుతున్నది.

శ్రీ సి. రామచంద్రారెడ్డి (ఆదిలాబాదు) :— అధ్యక్షా, ఆదిలాబాదులో జరుగుతున్న సర్‌సిల్కు ఫ్యాక్టరీలో బిర్లా వ్యవహారము మీ దృష్టికి తెస్తున్నాను ఆదిలాబాదు జిల్లా వెనుకబడిన జిల్లా. 1946లో ఈ పరిశ్రమను స్థాపించడం జరిగింది. బిర్లా 1950 లో తీసుకొన్నారు. వారి షేర్ 8 శాతం మాత్రమె వుంది. స్టేట్ బ్యాంక్ [illegible] శాతం ప్రభుత్వము యొక్క షేర్ 26 శాతం. నిజాం ట్రస్టు షేర్ 46 శాతం. ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్సు షేర్ 13 శాతం మొత్తం 100 శాతం [illegible] అక్కడ. ఇంత తక్కువ షేర్సు కలిగిన బిర్లా నలుగురైదుగురు కార్మికులకు ఇప్పటి వరకు రు. 280లు మాత్రమే జీతం ఇస్తున్నారు. వ్యవసాయ పనులకు బజారులో కూలిపని చేసేవారికి మినిమం వేజెసు వుంటె బిర్లా ఆటువంటి అవకాశాన్ని కార్మికులకు కల్పించకుండా, కొందరి వ్యక్తులతో కుమ్మక్కయి, దాన్ని నడిపిస్తున్నారు. కార్మికులకు న్యాయం చేయడానికి ప్రభుత్వ అధికారులు మేనేజిమెంటుతో ప్రయత్నము చేశారు. కన్‌సల్టేటివ్ మీటింగులో మాటేమిటంటే [illegible] న్యాయం జరుగకుండా చేశారు. పార్లమెంటు ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రిగారు [illegible] ఎన్నికలయిన తరువాత ఓపెన్ చేయిస్తానని అస్యూరెన్సు ఇచ్చారు. కార్మికుల బాగుకొరకు ఇండ్ల నిర్మాణ కార్యక్రమం. ఈ కార్యక్రమం చేస్తున్నామని పేపర్లు మనము చూస్తున్నాము. అయితే ఇంతవరకు ఈ 6 వేల కార్మికులకు న్యాయం జరుగలేదు బిర్లా మేనేజిమెంటును తీసివేసి, ప్రభుత్వం దాన్ని టేకప్ చేయాలి. చాలా మంది కార్మికులు మహారాష్ట్రకు, గుజరాతుకు వెళ్ళుతున్నారు. ఎరుకుల [illegible] ఆత్మహత్య చేసుకొంది. భాస్కరరావు అనే కార్మికునికి పిచ్చి వచ్చింది. ఫిట్టరు అయిన మహబూబ్ [illegible] దాదా ఆయన భార్య వేదవతికి పిచ్చి వచ్చింది. తమ హక్కులను రక్షించుకోడానికి యూనియన్ ప్రయత్నిస్తే యాజమాన్యము లాకౌటు ప్రకటించింది. కార్మికులను కొట్టాడు ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే ప్రభుత్వము వెంటనే ఆ ఫ్యాక్టరీని టేకప్‌చేసి. కార్మికులకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీరాములు (వర్ధన్నపేట) :— అధ్యక్షా, సర్‌సిల్కు ఫ్యాక్టరీ కార్మికుల గురించి నరేంద్రగారు వివరంగా చెప్పారు. వెనుకబడిన, గిరిజన ప్రాంతములో వున్న [illegible] ఆ ఫ్యాక్టరీలో 4 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. కార్మికుల

కొత్త యూనియన్ ఏర్పడి కొన్ని డిమాండ్లను పెట్టి. అందులో ముఖ్యమైన అంశము జీతాలు రు. 280 నుండి పెంచవలసిందిగా డిమాండు చేసినప్పుడు. రు. 260కు పైస్తే చేయడానికి వీలు లేదని అంటున్నారు. 4 వేల కార్మికులలో ఇప్పటికే వెయ్యిమందికి పైగా మిగతా ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు. ప్రతి ఫ్యాక్టరీలో మినిమం వేజెస్ యాక్టు అమలులో వుంది. ఇక్కడ లేదు. కేవలం రు. 250 లు జీతం మాత్రం ఇవ్వడం అన్యాయంగా వుంది. వీరి సంసారం గడవడం లేదు. ప్రభుత్వము యాజ మాన్యంపై ఏమి చర్యలు తీసుకోలేదు. ప్రత్యేకంగా లేబర్ యాక్టులో ఒక మార్పును తీసుకొని వచ్చి, యాజమాన్యంపై గట్టి చర్య తీసుకోవలసిన అవసరం ఎంతయినావుంది. రు. 4 లక్షల నుండి 14 కోట్ల రూపాయలు లాస్ వచ్చిందని చెబుతున్నారు. ఇందుకు ప్రధాన కారణం మిస్‌మేనేజిమెంటే. కేవలం రు 400 జీతం మీద వచ్చిన ఈ లాకౌట్ కోట్ల రూపాయలు కలిగిన పరిశ్రమ యజమానిగా, లాకౌటేగా వున్నాడీనాడు సిరపూర్ కాగజ్‌నగర్ ఫ్యాక్టరీలో వున్న కెమికల్స్‌ని కాటసీ ప్రొడక్షన్ 10 టన్నులు పర్ డే వుంటే దానిని 6 టన్నులకు తగ్గించాడు. హైదరాబాదులో వున్న తన ఫ్యాక్టరీని అంటే సాయిబాబా సెల్యులాయిడ్ ఫ్యాక్టరీని వృద్ధి చేస్తున్నాడు. అక్కడ కోట్లు ఆర్జిస్తున్నాడు. అక్కడకు మెషినరీని సబ్సిడీమీద తెచ్చారు. మహారాష్ట్ర నుండి వచ్చే ఆల్కాహాలును తగ్గించారు. బరోడా నుండి వచ్చే ఆల్కాహాలు కూడా తగ్గించారు. బినామీ పేర్లతో రెండు ప్లాంట్లు నడుపుతున్నాడు. కోట్లాది రూపాయలు ప్రాఫిట్ చేస్తున్నారు. ఈ లాకౌట్

12-30 p.m. ఈ విధంగా లూటీ చేస్తే మేనేజింగ్ కమిటీలోని ప్రభుత్వం అధికారులు ఏమి చేస్తున్నారో అర్థం కావడం లేదు. వారు. నిద్రపోయారా లేక మేనేజుమెంట్‌తో కుమ్మక్కు అయ్యారా అని అడుగుతున్నాను. లాకౌట్‌ని అరెస్టు చేసే ధైర్యం ప్రభుత్వానికి ఉందా అని అడుగుతున్నాను. మొత్తం ఫ్యాక్టరీని నాశనం చేయడానికి, లూటీ చేయడానికి స్వంత ఫ్యాక్టరీ పెట్టుకొన్నాడు, స్వంత ట్రాన్స్‌పోర్టు పెట్టుకొన్నాడు. ఆయన స్వంత ఫ్యాక్టరీ పెట్టుకొన్నందునే ఈ ఫ్యాక్టరీ దివాలా తీసింది. అందువల్ల కార్మికుల డిమాండ్లను అంగీకరించి తెరిపించి కార్మికులను కాపాడవలసిందిగా, వెంటనే లాకౌట్‌ని అరెస్టు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి ఇంద్రారెడ్డి :— అధ్యక్షా, ఇల్లీగల్ లాకౌట్ విషయంలో సభ్యులు అడిగిన సమాచారాన్ని పూర్తిగా అందించడం జరిగింది. ఈ విషయంలో కార్మిక శాఖ అన్ని చర్యలూ తీసుకోవడం జరిగింది. ఇక సర్ సిల్క్ మిల్లును తెరవడానికి పరిశ్రమల శాఖ అన్ని విధాలైన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉంది. మిల్లును తెరవడానికి

రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొనడానికి ఆలోచిస్తోందని మనవిచేస్తున్నాను. ఇక కార్మికుల విషయంలో ప్రభుత్వం ఉదాసీన వైఖరిని అవలంభిస్తోందని గౌరవ సభ్యులు అన్నారు. యాజమాన్యం ప్రకటించిన లాకౌట్‌ను ప్రభుత్వం ప్రొహిబిట్ చేయడం జరిగింది కాని అతను హైకోర్టు ఆర్డరుద్వారా లాకౌట్‌ను కొనసాగించడం జరుగుతోంది. ఏమైనప్పటికీ యాజమాన్యాన్ని, కార్మికులనూ మరొకసారి ప్రభుత్వ పరంగా చర్చలకు పిలిపించి సమస్యను పరిష్కరించడానికి అన్ని చర్యలూ తీసుకోవడం జరుగుతోంది. నేను చేసిన ప్రకటనలో అన్నీ వివరంగా తెలియజేయడం జరిగింది కాబట్టి ఇక ప్రశ్నలు, జవాబులకు తావు లేదు.

శ్రీ ఎ. నరేంద్ర :— దేనికైనా పరిశీలిస్తాము, చేస్తాము అని చెప్పడం మామూలు అయిపోతే ఎట్లా ? ఇది సీరియస్ మాటర్. మిల్లును ఎప్పుడు తెరిపిస్తారు ? కార్మికులకు జీతాలు ఎప్పుడు చెల్లిస్తారు ? ఇలాంటివి స్పెసిఫిక్‌గా రెండు, మూడు క్వశ్చన్స్ ఉన్నాయి. తమరు మా రెస్క్యూకు రావాలి.

Mr. Speaker ;— Do you want only one item to be taken up throughout the day ?

శ్రీ ఎ. నరేంద్ర :— ఐదువేల మంది కార్మికులకు సంబంధించిన సమస్య ఇది. అందే 35 వేల మంది జీవితాలకు సంబంధించిన సమస్య ఇది.

మిస్టర్ స్పీకర్ :— అది కరెక్టే.

Mr. Speaker :— How can you expect the Minister to give an assurance, when it is a calling attention motion ?

(అంతరాయము)

శ్రీ ఎ. నరేంద్ర :— లేకపోతే ఎట్లా ? 'చూస్తాం, పరిశీలిస్తాం' అంటే ఇక ఈ సభలో ప్రశ్నలు వేయడమే అనవసరం. కార్మికుల టర్మినేషన్‌కు నోటీసులు ఇస్తున్నారు. దానిని ఆపుతారా ? ఎంక్వయిరీ నోటీస్ అని చెప్పి వర్కర్స్‌ను హరాస్ చేస్తున్నారు. వర్కర్స్ పని చేయడంలేదు, వారు బయట ఉంటున్నారు.

మిస్టర్ స్పీకర్ :— పెద్దగా ప్రొలాంగు చేయకండి.

శ్రీ ఎ నరేంద్ర :— మేనేజ్‌మెంటను ఛేంజు చేయడానికి నిర్ణయం తీసుకొన్నారు సంతోషం. మేనేజుమెంటును ఛేంజు చేసేలోగా అన్యాయాలు జరిగిపోతున్నాయి. దానికి ఆపడానికి ఏమి చేస్తున్నారు వీటికి కార్మిక మంత్రిగారు జవాబు చెప్పలేకపోతున్నారు.

Mr. Speaker ;— You cannot expect an assurance. You cannot expect an answer more than this.

శ్రీ ఎ నరేంద్ర :— 'చూద్దాం, చేద్దాం' అంటే సమస్య పరిష్కారమవుతుందా? మమ్మల్ని ఏమి చేయమంటారు? అసెంబ్లీ ముందు కూర్చోవాలంటే కూర్చుంటాం, లా అండ్ ఆర్డర్ ప్రాబ్లం క్రియేట్ చేయమని మీరే నేర్పిస్తున్నారు. ఇది చాలా సీరియస్ ఇష్యూ.

మిస్టర్ స్పీకర్ :— మీరు ఎంత అశపడ్డా— I will not allow you.

(అంతరాయం)

శ్రీ ఎ నరేంద్ర :— ఇది ఆకలిమంట, కడుపు మంట.

(ఈ సందర్భంలో ఎజెండాలోని తరువాత కార్యక్రమాన్ని తీసుకొంటున్నట్లు స్పీకరుగారు ప్రకటించారు. ప్రతిపక్ష సభ్యులు తీవ్ర అంతరాయాన్ని కలిగించారు.)

Mr. Speaker ;— If the intention is that whatever the member wants should be done immediately, it is not possible.

మీరు అన్నట్లు ఇది అనేక సంవత్సరాలుగా పెండింగులో ఉంది.

(అంతరాయము)

శ్రీ ఎ. నరేంద్ర :— సభలో చర్చ ఎందుకు జరగాలి? మీ ఉద్దేశం ఏమిటి? సభలో చర్చ జరిగిన తరువాత ప్రశ్నకు సరైన జవాబు రావలసిన అవసరం ఉందా లేదా? ఇది 35 వేల మందికి సంబంధించిన సమస్య. ప్రభుత్వానికి తేలు కుట్టినట్లు లేదు. ఇది అన్యాయం. ఈ ఆకలిని భరించలేం. మీరు మా రిస్క్యూకు రావాలి. సమాధానం చెప్పించాలి.

Mr. Speaker :— Yon are a senior-most member. Help us to conduct the business smoothly. I have given half an hour to the calling attention motion. We have to follow certain procedure. If any member wants that only this should continue, how is it possible ? I have given enough time.

(అంతరాయము)

శ్రీ ఎ. నరేంద్ర :— కాల్ ఎటెంషన్ తీసిపారెయ్యండి, సాంప్రదాయాన్ని కాలరాయండి.

శ్రీ యం. బాగారెడ్డి :— మంత్రిగారు స్పెసిఫిక్‌గా సమాధానం చెపితే ఇంత గొడవ జరిగే అవకాశంలేదు.

Mr. Speaker :— How do you expect so much time only for one item ? We have other business also.

డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్‌రెడ్డి :— మంత్రిగారు స్పెసిఫిక్‌గా వుండక పోవడంవల్ల ఇంత టైం పట్టింది. ఎట్లా ఇది ?

Mr. Speaker :— As I have already said, we have to follow certain rules and procedure. What do you expect me to do in this matter ?

(అంతరాయము)

శ్రీ ఎ. నరేంద్ర :— సమస్యను అర్థం చేసుకోండి.

మిస్టర్ స్పీకర్ :— సమస్యను అర్థం చేసుకొన్నామండి.

శ్రీ యం. బాగారెడ్డి :— మంత్రిగారు ఏమైనా స్పెసిఫిక్‌గా చెప్పగలిగితే చెప్పమనండి.

శ్రీ ఎ. నరేంద్ర :— ఏమి చేయబోతున్నారో చెప్పమనండి, తప్పు ఏమిటి? కార్మికుల సాటిస్‌ఫాక్షన్ కోసం సభలో వాగ్దానం చేయకపోతే ఎట్లా ?

శ్రీ సి హెచ్. విద్యాసాగర్‌రావు :— ఈ విషయంలో ముఖ్యమంత్రిగారిని సమాధానం ఇవ్వమనండి. మీరు ముఖ్యమంత్రిగారు సమాధానం ఇవ్వరు అని అనడం మంచి పద్ధతికాదు.

మిస్టర్ స్పీకరు :— స్టార్ అన్‌స్టార్డ్ క్వశ్చన్స్, షార్టు నోటీసు మరియు కాల్ ఎటెన్షన్ ఎన్నో ఉన్న తరువాత ప్రతిసారి....

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి :— ఇందులో రూల్సు వయొలేట్ చేయాలనికాదు. సమస్య తీవ్రతను అర్థం చేసుకోండి. సరియైన సమాధానం రావడంలేదు అధ్యక్షా.

మిస్టర్ స్పీకరు :— దానికి ఎన్నో పద్ధతులు వున్నాయి.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— ఆ పద్ధతులు ఏమిటో చెప్పమనండి? మంత్రిగారిని సమయం తీసుకుని క్లారిఫికేషన్ యివ్వమనండి.

డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి :— ప్రతిదానికి టేపు రికార్డును ఆన్ చేసినట్లుగా చేస్తాం, చూస్తాం అంటారు. యిన్స్యూన్ హౌసులో ఎందుకు రావాలి? వారు అధికారులను పిలిచి ఎందుకు మాట్లాడరు?

Mr. Speaker :— Do not make noise. It has become a fashion to treat every question in the same way.

అసలు సీరియస్ ఏమిటి? సీరియస్ కాకుండా...

శ్రీ సి. హెచ్. విద్యాసాగరరావు :— మినిమమ్ రిలీఫ్ టు ది వర్కర్స్ చెప్పమనండి.

Mr Speaker :— We have certain rules and procedure In this matter the Minister has been called to give reply. He has replied. What more do you expect me to do ?

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి :— మీరు న్యాయం చేయడానికి వున్నారు. మంత్రిగారు ఏమి చెప్పారు? యిపుడు ఏదో చేస్తామని చెప్పారు కాని రెండు సంవత్సరాల నుంచి కంపెనీ బందు వుంది. అక్కడ కార్మికులకు పనిలేదు. ఆకలితో చనిపోతున్నారు. ఐదువేల మంది వర్కర్స్ సమస్య యిది, కేవలం ఉత్త సమాధానం చెపితే

పరిష్కారం అవుతుందా ? సమస్య పరిష్కారం కొరకు మార్గం ఆలోచించి చెపితే అభ్యంతరంలేదు.

మిస్టర్ స్పీకరు :— నరేంద్రగారు, నర్సింహారెడ్డిగారు మీరు చెప్పిన దానికి డిఫ్యూట్ చేయడంలేదు. కొంత రూల్సు, కన్వెన్షన్స్, నారమ్స్ వున్నాయి. అంతవరకు నేను మీ ప్రాబ్లమ్స్, తీవ్రతను తగ్గించాలనే ఆలోచనలేదు. దాంట్లోకిపోలేదు. అయితే మనకు కొన్నిరూల్సు, నారమ్స్ వున్నాయి. బడ్జెట్ మీద డిస్కషన్ లిమిటెడ్ పిరియడ్ లోపల చేసు కోవాలి.

శ్రీ ఎ. నరేంద్ర :— ఇపుడు యింత కాలయాపన చేశాము యీ లోపల ముఖ్యమంత్రిగారు వున్నారు, 35 వేల కార్మికులకు సంభంధించిన సమస్య వారు కూడా పార్లమెంటు ఎన్నికలలో కాగజునగర్‌లో ప్రామిస్ చేశారు. ఎపుడు తెరుస్తారు? వాటికి ఇంటరిన్ రిలిఫ్ ఇప్పిస్తారా? 35 వేల మంది ఎట్లా వుంటారు? యు ఆర్ కైండు ఏనఫ్ దాంట్లో అనుమానం లేదు. సరియైన సమాధానం యిప్పించండి సార్.

Mr. Speaker :— Suppose, as you suggest, a proper answer docs not come. Then, what is it the Chair can do? Come on, tell me.

శ్రీ ఎన్. నర్సింహారెడ్డి :— మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ఈ సమస్య ఎట్లా పరిష్కారం చేస్తారు? ముఖ్యమంత్రి చెప్పితే సంతృప్తి చెందుతారు. చెప్పమనండి సార్. దీన్ని ఎట్లా పరిష్కారం చేస్తారు?

శ్రీ ఎం. బాగారెడ్డి :— ఇది దాదాపుగా ప్రభుత్వ ఫ్యాక్టరే. మూడు శాతం షేర్సు వున్నాయని వారు చెప్పారు. కొన్ని నెలలు అయింది మూతపడి, యిది ఎవరో కనుక్కోవలసిన అవసరం లేదు. అధ్యక్ష, తమరు యీ విషయంలో మా రీస్క్యూకు రావలసిన అవసరం వుంది. మన రాష్ట్రానికి నష్టం వచ్చిన సమస్య దోరెట్లో మెషినర్లీ తీసుకెళ్ళిపోయి, మన వర్కర్స్‌కు పని లేకుండా చేస్తున్న సందర్భంలో ప్రొడక్షన్ దెబ్బతినే సమయంలో ప్రభుత్వం యిన్ని నెలల వరకు యింకా నిర్ణయం తీసుకోలేదు? ఆలోచిస్తున్నాం అంటే, మాత్రం సమంజసంగా వుండదు. తమరు డైరక్షన్ యివ్వాలని కోరుతున్నాను.

re ; leasing out of Government vacant lands and big buildings like Ritz Hotel etc., in twin cities to the private persons by the previous Government.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— ముఖ్యమంత్రిగారు లేచి, పరిశీలిస్తాం అంటేఏమవుతుంది? కనీసం విషయం చెపితే బాగుంటుంది.

(ఇంటరప్షను)

శ్రీ ఎన్.టి. రామారావు :— అధ్యక్ష గౌరవనీయ సభ్యులు నరేంద్రగారు యీ విషయంలో నా దగ్గరకు వచ్చినపుడు చెప్పారు, యీ విధంగా వారు ప్రత్యేకంగా ఆందోళన చెందవలసిన అవసరం లేదు.ఆ తరువాత ఎప్పటికప్పుడు ఏ విధమైన చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందో కూడా వారికి చెప్పడం జరుగుతుందని కూడా మనవిచేశాను. వారు యీ విషయాన్ని పరిష్కరించవలసినపుడు వారు కొన్ని కోరికలు కోరారు. మేము తాత్కాలికంగా యివ్వడానికి అనుమతించడం జరిగింది. అదే విధంగా యిచ్చినటువంటి డబ్బుకు ఏ మాత్రం భంగం కలగని విధంగా ఆ పద్ధతి పరిశీలిస్తాను చెప్పడం జరిగింది. కార్మిక సంక్షేమ ధ్యేయంగా పెట్టుకుని కృషి చేస్తున్నది కాబట్టి, ఆ విధంగా నిర్వహణ కమిటీలో ముగ్గురు మెంబర్లను ఏర్పాటుచేయడం జరిగిందని కూడా మనవి చేస్తున్నాను. ఎందుకంటే. వారి మీద నమ్మకం లేక కొన్ని కొన్ని విషయాలో మాకు కూడా అనుమానంతో ఉంది మేనేజిమెంటును తీసుకోవాలని, గ్యారంటీగా పనిచేసేటటువంటి విధానాన్ని నమ్మకమైన విధానాన్ని సృష్టించుకోవడం కోసం ఆ మేనేజిమెంటు బోర్డులో ముగ్గురు సభ్యులు—ముఖ్యంగా సర్‌సిల్కు ఫ్యాక్టరీ నుంచి ఒకరు, నిజామ్ ట్రస్టుకు సంబందించినవారు ఒకరు, ప్రభుత్వానికి సంబందించినవారు ఒకరు-ముగ్గురితో సంబందించిన నిర్వహణా బాధ్యత వహిస్తుందని మనవిచేస్తున్నాను. అదే విధంగా కార్మికులకు సంబందించిన విషయంలో వారికి జీతాలు కూడా యిప్పించడం జరుగుతుంది. నాకు తెలిసినంతవరకు ఏప్రిల్ వరకు గ్యారంటీగా యివ్వబడ్డాయి. మిగిలిన జీతాలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఏమి అయినాసరే, కార్మిక సంక్షేమమేఆదర్శంకాబట్టి పరిష్కరించాలనే నేను కృషిచేస్తున్నాను. ఈనాడు గౌరవనీయ సభ్యులకు తెలుసు. వారి సమస్య విషయంలో ఎప్పుడు వచ్చినా కూడా నేను పూర్తిగా వివరాలు అందించడం జరుగుతుంది. అదే విధంగ అక్కడ స్థానిక వుండే వ్యక్తినే వేయమని వారే నన్ను అడిగినపుడు హరినారాయణ అను వ్యక్తిని వారికోరిక మేరకు ఏర్పాటు చేయడం జరిగింది. 24 గంటలు కూడా ఆ సమస్యను పరిష్కరించడం లక్ష్యం. ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరి వహిస్తున్నదనే దానికి ఏమి చేయడం లేదనే విషయానికి నేను చాలా విచారాన్ని వ్యక్తం చేస్తున్నాని మనవిచేస్తున్నాను. తక్షణమే ఈ సమస్యలు పరిష్కరించబడతాయి. ఆ ముగ్గురు వ్యక్తులతో కూడిన కమిటీ మేనేజిమేంటు నిర్వహిస్తున్నది. ఇంత

వరకు జరిగిన అవకతవకలు పరిశీలిస్తుంది. దీన్ని బయటకు తీసుకురావడానికి నిజాం ట్రస్టుకు సంబంధించిన వ్యక్తి ఉన్నారు. ఇక్కడ గవర్నమెంటుయొక్క మెంబరు బాధ్యతాయుతంగా అన్నీ కాపాడడానికి వచ్చారు, కాబట్టి వీరందరూ కూడా ముఖ్యంగా శ్రద్ధ వహించి కేవలం సర్ సిల్కు ఫ్యాక్టరీ వారు చెప్పేది వినకుండా సరియైన బాధ్యతతో నిర్వహణకు అంకురార్పణ చేస్తారని విశ్వాసంతో మీ ద్వారా వారికి తెలియచేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర :— యిప్పుడు ముఖ్యమంత్రిగారు చెప్పారు. చాలా బాగా వుంది. త్రీమెన్ కమిటీ వేశారు. వారు చాలా ఉదారభావంగా దీన్ని పరిశీలించి చేశారు. దాంట్లో అనుమానంలేదు. త్రీమెన్ కమిటి వేసిన తరువాత కూడా మూడు మాసాలవరకు జరిగింది ఏమీలేదు. రేపు 1 వ తారీకున అక్కడ లైటు. నీరు రెండు కూడా బంద్ చేస్తామని చెవుతున్నారు మన కమిటీ ఏమి చేసిందని అడుగుతున్నాను. వారికి ఏప్రిల్ వరకు హాఫ్ వేజస్ యిచ్చారు. 10 మాసాల నుంచి హాఫ్ వేజస్ ఏమైనా యిప్పిస్తారా? ముఖ్యమంత్రిగారు స్పష్టంగా హామీ యిచ్చారు వెంటనే ఏర్పాటు చేస్తానని నమ్మకం కూడా వుంది కాని యీ పాత ఆఫీసర్లు అక్కడ వున్నట్లయితే అనేకమైన హెరాస్‌మెంటు చేస్తున్నారు. త్రీమెన్ కమిటీ హైదరాబాదులో వుంది. కమిటీ వేసి రెండు నెలలు అయినా వీరు వెళ్ళరు. వెంటనే అక్కడికి వెళ్ళి, ఆ ఆఫీసర్లమీద చర్యలు తీసుకుని వారిని తీసివేసి, లక్షల రూపాయల నష్టం వచ్చింది-వారిని అరెస్టు చేయడానికి యివి చేస్తే, కార్మికులకు విశ్వాసం కలుగచేసినవారము అవుతాము. లైటుగాని, నల్లాగాని బంద్ కాకుండా ముఖ్యమంత్రిగారు హామీ యిస్తే, అంతకంటే మాకు కావలసింది ఏమిటి?

శ్రీ యన్. టి. రామారావు :— అధ్యక్షా, కార్మికులకు వారి క్షేమానికి ఏ మాత్రం భంగం కలగడంగానీ, కలిగితే సహించడంకానీ ప్రభుత్వం ఆదర్శంకాదు. ఇనప్పుడికి గౌరవసభ్యులు చెప్పినట్లుగా కార్మిక సంక్షేమం, పనితీరు పరిశీలించేటువంటి వ్యక్తిని నియమించాలన్నప్పుడు హరినారాయణగారిని నియమించాను. వారు ఈనాడు చెబుతున్నట్లు అవకతవకలు ఏవయినా జరిగితే దాని విషయంలో ప్రభుత్వపరమైన శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని మీ పరంగా నేను వారికి మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. నరేంద్ర :— అధ్యక్షా ఓపెన్‌గా దండోరా వేయించారు. ముఖ్యమంత్రి గారు ఏమి చర్య తీసుకుంటారు ? రేపు ఒకటవ తారీకు నుండి అన్నీ బంద్ అవుతాయి.

ఇంతవరకు కమిటీ ఏమీ ఆలోచన చేయలేదు. హరినారాయణగారి విషయంలో నేను వెల్కం చేశాను, బాగానేవుంది. ఆ కమిటి ఏమి చేసింది ? ఒక్క రిపోర్టూ లేదు. కంపెనీ ఎప్పుడు ఓపెన్ చేసేది ? కమిటీ కూర్చున్నది ఎక్కడ ? లేబర్ మినిష్టరు గారు కూర్చుందామని లేదు, మూడు సార్లు టైమ్ ఇచ్చారు. కానీ ఇంతవరకూ... .

శ్రీ యన్. ఎ. రామారావు అధ్యక్షా, వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది, ఏ మాత్రం ఆలస్యము జరుగదని తమద్వారా మనవి చేస్తున్నాను.

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

### ANDHRA PRADESH SURVEY AND BOUNDARIES ACT, 1923

1. Minister for Transport (Sri K. Jana Reddy) :— Sir, on behalf of Minister for Revenue, I lay "A copy of the amendments to the Rules framed clauses (A), (G) and (H) of sub-section (2) of section 26 of the Andhra Pradesh Survey and Boundaties Act, 1923 issued in G.O.Ms. No. 1873, Revenue, D/21-12-1984 and published in the Rules supplement to Part-II of the Andha Pradesh Gazette D/7-2-1985, as required under sub-section (3) of section 26 of the Andhra Pradesh Survey and Boundaries Act, 1923."

Andhra Pradesh Administrative Tribunal's Order D/18-12-84.

2. Sri K. Jana Reddy :— Sir, on behalf of Minister for Revenue, I lay "A copy of the Special Order issued in G.O.Ms. No. 266, Revenue (K) Department D/16-3-1985, annulling the orders of Andhra Pradesh Administrative Tribunal D/18-12-1984, as required under clause (6) of article 371-D of the Constitutioni of India.

Andhra Pradesh Administrative Tribunal's Otders :

Minister for Commercial Taxes (Sri P. Ashok Gajapath Raju) :— Sir, I lay Copies of the Special Orders in G.O.Ms. No. 800, Revenue, D/11-7-1985 and G.O.Ms.No. 841, Revenue, D/19-7-85 annulling the orders of the Andhra Pradesh Admini–

strative Tribunal, as required under clause (6) of article 371-D of the Constitution of India.

Andhra Pradesh Administrative Tribunal's / orders :

Minister for Technicale Education (Sri CH. Ayyanna Patrudu):— Sir, I lay "Copies of the Special orders issued in G.O. Ms. No. 245 LEN&TE Department D/3-7-85 and G.O.Ms. No. 260 LEN&TE Department D/11-7-1985 annulling the orders of the Andhra Pradesh Administrative Tribunal as required under clause (6) of article 371-D of the Constitution of India.

Amendments to Andhra Pradesh Municipal Commissioners Subordinate Service Rules, 1959.

Minister for Municipal Adminiistation (Sri K. Kala Venkata Rao) :— Sir, I lay : "Copy of the amendments to the Andhra pradesh muncipipal Commissieners Subordinate Services Rules, 1959 issued in G.O. Ms. No. 184, HMA&UD (12) Department, dated 8-4-1985 and published in Andhra pradesh Gazette part-I Extraodinary D/9-4-1985, as required under sub-section (4) of section 326 of the Andhra pradesh municipalites Act, 1985."

Mr. Speaker :— Papers laid.

## Annual Financial Statements (Budget) For 1985-86.

## Demands for Grants

**Industries-Village and Small Scale Industries Mines and Minerals and Labour and Employment.**

ముఖ్య మంత్రి (శ్రీ యన్. టి. రామారావు) అధ్యక్షా, . 1985-86వ సంవత్సరానికి సంబంధించి, వార్షిక ఆర్థిక వివరణ బడ్జెట్ పందు పత్రములకు చెందిన

41వ అవ్యర్థన క్రింద రూ. 44, 24, 68,000-లకు మించని సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయవలసినదిగా అభ్యర్థిస్తున్నాను "

Minister for Co-operatives (Srj Y. Rnmakrishnudu) :—

Sir, on behalf of the Minister for Small Scale Industries, with your permission, I beg to move :

"That the Government to be granted a sum not exceeding Rs. 11, 24, 61, 000 under Demand No: XLII-Village and Small Industries.

Minister for Mines and Minerals (Sri D. Satyanarayana) :- Sir, I beg to move :

"That the Government be granted a sum not exceeding Rs. 7, 25, 30, 000 under Demand No. xliii-Mines and Minirals."

కార్మిక మరియు ముద్రణ శాఖామాత్యులు :— శ్రీ పి. ఇంద్రారెడ్డి(అధ్యక్షా, "అభ్యర్థన నెం. - కార్మిక మరియు ఉపాధి కల్పన శాఖ క్రింద రూ. 15,76,12000 లకు మించని సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయవలసిందిగా అభ్యర్థిస్తున్నాను"

1. Sri M. Baga Reddy Sir, I beg to move ;

To reduce the allotment of Rs. 44, 24, 68000/— for Industries by Rs. 100/-

(a) For not providing adequate funds to eaeh Seetor Indutries]

(b) For not establish ng one industries growth centre in each District.

To reduce the allotment of Rs. 44, 24, 68000/— for Industries by Rs 100/—

(a) . For not implementing Nucleus Industrial Complex in Medak District based on Dr. Vepa Committee.

(b) For not starting the construction of Sugar Factory in public Sector at Medak inspite of obtaining licence by Nizam Sugar Factory.

3. Sri P. Venkatapati .— Sir, I beg to move.

To reduce the allotment of Rs. 44,24,68000/- for Rs. 100/-

మంగళగిరి ఫ్యాక్టరీ ఇంతవరకు పని ప్రారంభం కానందుకు నిరసనగా.

Mr. Speaker :— Cut Motions moved.

Demand No. XLII. Village and Small Industries Rs. 11,24,61000/-

4. Sri M. Baga Reddy :— Sir, I beg to move:

To reduce the allotment of Rs. 11,24,61000/- for Village and Small Industries by Rs. 100/-

For not encouraging the Cottage Industries by purchasing the produce through the Government Agencies.

5. Sri J. Venkaiah :— Sir, I beg to move,

To reduce the allotment of Rs. 11,24,61000/- for Village and Small Industries by Rs. 100/-

నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలో వున్న సిరామిక్ ఫ్యాక్టరీని ఆధునికం చేయకుండా, 800 మందికి పైగా వున్న కార్మికులను 150 మందికి తగ్గించటమే గాక, నేడు మూతవేయుటకు పూర్వరంగాన్ని సిద్ధపడ్చి, నేడు పనిజేస్తున్నా ఆ 150 మంది కార్మికులను గూడా నిరుద్యోగం పాలు చేయుటకు నిరోధించలేకపోతున్న

ఎ.పి.ఎస్.ఎస్.ఐ.డి.సి. వారి చర్యను, చిన్నతరహా పరిశ్రమల శాఖ యొక్క నిర్లిప్తతకు నిరసనగా.

6. Sri J. Venkiah, Sri P. Ramiah :—

To reduce the allotment of Rs. 11,24,61000/- for Village and Small Industries by Rs 100/-

రాష్ట్రం మొత్తం పైన చేనేత పని వారికి, పనులు కల్పించక మరియు డి.ఆర్.డి.ఏ.స్కీము రుణాలు మంజూరు చేయించని ప్రభుత్వ వైఖరిని విమర్శించుటకై

Mr. Speaker :— Cut Motions moved.

Demand No. XLII - Mines and Mineral Rs. 7,25,30,000/-

7. Sri M. Baga Reddy :— Sir, I beg to move,

To reduce the allotment of Rs. 7,25,30,000/- for Mines and Mineral by Rs. 100/-

(a) For not protecting mineral wealth by streamlining the Government Agencies;

(b) For unsatisfactory functioning of Mining Corporation.

8. Sri P. Venkatapathi :— Sir, I beg to move,

To reduce the allotment of Rs. 7,25,30,000/- for Mines and Minerals by Rs. 100/-

ఫిరంగిపురం కొండరాయి (గుంటూరుజిల్లా) మైనింగు సెస్సు సక్రమంగా వసూలు చేయనందుకు నిరసనగా.

Mr. Speaker :— Cut Motions moved.

Demand No. XXV - Labour & Employment -

Rs. 15,76,12000/-

9. Sri M. Baga Reddy :— Sir, I beg to move,

To reduce the all tment of Rs. 15,76,12000/- for Labour and Employment by Rs. 100/-

(a) for not constructing sufficient number of houses for worker of various factories;

(b) for not providing employment to local people.

10. Sri N. Raghava Reddy :— Sir, I beg to move,

To reduce the allotment of Rs. 15,76,12000/- for Labour and employment by Rs. 100/-

ప్రభుత్వ ప్రింటింగు ప్రెస్సులో భాగంగా పనిచేస్తున్న పోలీసు ఐ.జి.పి.ఆఫీసు లోని ప్రెసుం వర్కర్సును ట్రేడ్ యూనియన్ హక్కులు లేకుండా చేయుటకు పోలీసులకు అప్పజెప్పిన దానికి నిరసనగా.

11. Sri P. Ramaiah :— Sir, I beg to move,

To reduce the allotment of Rs. 15,76,12000/- for Labour and Employment by Rs. 100/-

రాష్ట్రం మొత్తంపైన, వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలను కూలి రేట్లను, పునర్నిర్ణయించి అమలు జరిపించని ప్రభుత్వ వుదాసీన వైఖరిని విమర్శించుటకు.

To reduce the allotment of Rs. 15,76,12000/- for Labour and Employment by Rs. 100/-

విశాఖ జిల్లా, అనకాపల్లి. పురపాలక సంఘం 1981లో నియమించు కొన్న 40 మంది ఏన్.ఎం.ఆర్. మునిసిపల్ వర్కర్లను. ఆంధ్ర ప్రదేశ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టరుగారు, యింతవరకు ఆ పదవులను అనుమతిస్తూ వుత్తర్వులు పంపనందుకు నిరసన వ్యక్తం చేయుటకు,

13. Sri A. Narendra :— Sir, I beg to move,

To reduce the allotment of Rs. 15,76,12000/- for Labour and Employment by Rs. 100/-

రాష్ట్రములోని అన్ని నియోజక వర్గములలో ఉపాధికల్పనకు ఐ.టి.ఐ.లను ప్రభుత్వము యింతవరకు ఏర్పాటు చేయనందులకు నిరసనగా

14. Sri D. Chinna Mallaiah :— Sir, I beg to move,

To reduce the allotment of Rs. 15,76,12000/- for Labour and Employment by Rs. 100/-

ఎంప్లాయిమెంటు ఆఫీసులలో జరుగుతున్న అక్రమాలను అవినీతిని అరికట్టలేక పోయినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 15,76,12000/- for Labour and Employment by Rs. 100/-

ఎంప్లాయిమెంటు ఆఫీసులలో హరిజన, గిరిజన. వెనుకబడిన కులాలవారి లిస్టులను పంపకుండా ఇతరులకు, పయిరవీ కార్డను పంపుతున్నందుకు నిరసనగా.

Mr. Speaker :— All the cut Motoins are moved Now, Sri p. Ramachandra Reddy will initiate the discussion

Sri p. Ramachadra Reddy :— Sir, these Demands are concerned to all of us. These cannot be seggregated as party wise nor any issue is controvertial here. The previous Governments have left a good infrastructure, good indutrial climate, good traditions and on that the present Government luckily continued the efforts of doing well. This is one subject, where there is no scope to the Government to say anything againts either the Central Government or the Central Financial Institutions. We are aware that these industrial growth centres were started in Andhra pradesh State from the time of the 4th Five Year plan

and more so from 1974 onwards. By that time we were concentrating more on bigger projects like Irrigation and Agriculture, From 4th Five Year plan onwards, till this day, we are rapidly growing and a large number of industries have come up. In this Subject the Central Government is generous and the Central Financial Institutions are generous in giving licences, Letters of Intent or financial assistance.

I have gone through the notes furnished to all the Members One thing is missing here. When we say some thing that the Centre is not giving, we say with a bigger voice that the Centre is responsibile for this and that, A word of appreciation or a word of gratitude could have been mentioned in the Budget demand papers or in the speech of the Minister or in the papers which are circulated to us. Excepting that, the remaining things are furnished to us. We are supposed to appreciate the attitude of the Central Government and the Financial Institutions and we must thank them.

Before the Telugu Desam Government came into power we had prestigeous industries, which had already commenced the production. Allwyn is the one and the latest one is Heavy Engineering Industry at Vijayawada. Similarly the Andhra Pradesh Scooters, Watch Industry,

(Sri H. B. Narsegowd in the chair)

Nissan under Allwyn were also in pipe-lines which were completed and the Honble Chief Minister has also inaugurated the same recently. Republic Forge, is also one of the prestigeous industries which is existing in the State, the utility of which unfortunately, I think due to frequent changing of its Managing Directors, is undermi-

ned and it is not doing well. I am not aware because nothing as such is mentioned in these papers about this Republic Forge. Similarly, the Nizam Sugar Factory is there though not earning profits, but it was led by the previous Government. Similarly Nagarjuna Steels and a large number of cement plants and the Andhra Pradesh Steels, which are public sector industris are there.

On these sound foundations, the present Government have come into power and luckily nothing is scratched and nothing is closed and the efforts are continued. I thank Mr. Rama Rao- this is the one institution where he never ventured to close any of them or to close any schemes. The Corporations were existing and luckily he is encouraging them A large number of Corporations which are existing are continued I do not know whether any new Corporation is created except by bifurcating the Electronic Corporations with the Andhra pradesh Industrial Development Corporation. The Corporation was existing under the Joint Board and under the joint Managing Director. It is separated and we welcome it. As far as the Corporations are concerned, two Corporations are doing excellently well. One is Andhra pradesh Financial Corporation and the other is the Andhra pradesh Industrial Development Corporation but the A.p.I.D.C., is facing financial difficulties.

Let me say at the out set that the allocation made to Industries by the concerned Ministers, i.e., Small-Scale and Major Industries, is very meagre, which is not adequate and which is not sufficient at all to meet the requirements. Once the Industrial atmosphere is created by the previous Government, naturally the demands will be more, and people will come forward to set up industries. These demands are growing more but your alloca-

tion is not sufficient, with the result the participation of these Corporations to help the entrepreneurs, and the participati in equity is reduced. previously, when the previons Government was there, the settled formula of joint Venture was 35: 26 ratio. That means 51% Government and 49% private entrepreneurs. Now because of want of funds, we have gone to the level of 5%, 7% or 11% may be the maximum. Now the A.p.I.D.C. is advised to disinvest and to earn their money and take back their money. This is a very good thing. This investment is not wrong, The Companies which are making profits must pay back the money to the Government, so that the Government can invest the same in other ventures but to the companies which are recently formed and just started profit, a persuasion is there from the Government side to disinvest money in their companies and go ahead with new schemes. Therefore the Corporation is insisting and pursuing the entrepreneurs to pay back the money, though their age is neither 3 or 4 years, just for coming into production. This trend is not good. Therefore I request the Hon' ble Chief Minister to make more allocations to Industries, and more so to medium and major industries. By the climate created by your previous Government, you must take it to climax and you must take it to the skies and it cannot be a stagnated one. If you adopt this in finding more allocations and sufficient funds, the stagnation will not come.

Then, as far as Medium and Major Industries are concerned, many industries have come up and many are in pipe-line. Two thirds of the Industries could not come up. There is Tyres and Tubes Factory in Mangalagiri and I know the previous Government attempted to search for a co-promoter and ultimately, the A.P.S.R.T.C., was selected as a co-promoter

and then the hopes were developed, because of the fact that those two public sectors Industries were coming forward, but again disappointed. Again some private party came forward. Till this time, the Mangalagiri Tyres and Tubes factory could not come up. This is the one unit which is left over by the previous Government. About marketing the products, Government vehicles and the A.P.S.R.T C., are sufficient if they purchase the tyres and tubes from this Factory but unless you are sincere enough in implementing these schemes and take that industry, you cannot make it a success.

The second one which could not come up and which is pending is I think the Gasses Industry and other units in Krishna Distric., wherein the co-promoter may not be coming forward. The Andhra Pradesh Steels, which was not doing well. luckily, recently is improving-thanks to the Legislators who raised this issue in the House once, whereas the Government was inclined to give it to the private parties. Sir, after all discussions, I applied my mind to this industry. Frequent changes in the postings of the Managing Directors is the main cause for the losses of this industry; Now the Director of Industries and the Commissioner of Industries are made incharge and it is growing very nicely and on this issue, the Government was wrong and the Legislators were right in showing the potentials of the industries instead of losses. Slowly we are making profits in no time it may make more profits. I request the Hon'ble Chief Minister not to change the Managing Directors frequently. It was losing a few days back and now it is earning.

The industrial growth and development should be scattered and there should be one central place in each district to organise. No industrialist can come and set up an industry in each taluka and in

each villlge. So there should be a ground centre instead of pick and choose method.

For examole, this Government has taken a step for intensive industrial complexes which is not rational and it does not have any principles. For example, Krishna, Guntur, Vizianagaram, Visakhapatnam, East Godavari, West Godavari and Ranga Reddy Districts are selected. According to the information of the existing industries, these are not and cannot be a priority one, because these districts are not placed in the list of those industries where such industries are not existing. For example you have selected Vizianagaram, wherein 11 industries are already there. You have selected Visakhapatnam, wherein 34 industries are already there. You have selected East Godavari, wherein 25 industries are already there. West Godavari district was selected where in 21 industries are already there. You have selected Krishna, wherein 21 industries are already there. You have selected Guntur, where 24 industries are already there. You have selected Ranga Reddy District wherein 85 industries are alrendy there. Whereas in Nizambad only 6 industries are there and in Mahbubnagar there are only 4 industries and in a big district like Warangal there are only four industries. In Prakasam District only 7 industries are there and in Nellore District also there are only 7 industries. What is the criterion whieh you have adopted in fixing the Growth Centres? There is no rationale and it should have Some rationale. In view of the two reasons and problems I suggest and request you for allocation of more funds to Industries.

One is the unemployment problem wherein the educated unemployed is more than 24 lakhs. Unless there are industries you cannot absorb them. Secondlv. we are having surplus power. What are you going to do with this power? Unless you expand your industries and find out the consumers, you cannot utilise the power. Industries are the biggest consumers. On these two

counts we pray you for more allocation At the same time, if you have one Centre in each district, an unemployed boy from one district need not go to another district. Instead of selecting these growth centres, please have one growth centre in each district.

In 1974, the A.P.I.D.C., had a Plan to have such Centre in each district In that connection only. Pattancheru has come up in Medak District: Kurnool has come up in Kurnool district, Tirupati has come up in Chittoor District, Visakhapatnam has come up in Visakhapatnam district and Vijayawada has come up in Krishna district. Some more were expected to come up in Anantapur and Cuddapah districts. It was in the process and now something has come up there. Similarly, you do not select on pick and choosemethod. We are having 23 d stricts and let them have a Centre each, to solve these two problems. One is unemployment and secondly the consumption and utilisation of Power which you are generating. Therefore these selections are not pr per.

As far as the industries are concerned, I have no right to interfere with the affairs of the Chief Minister. There should be a full ledged Minister for Industries. The Minister must be available to the entrepreneurs, to the Legislators or the public in general and those who are interested in Industries. Naturally, the Chief Minister is preoccupied with lot of engagements and lot of subjects If he can spare enough time it is well and good. Otherwise there can be one Minister for Small Scale and Major Industries. He can (the C. M.) entrust the job to any body.

For all the Letters of Intent, licences obtained and the clearancecs obtained from the Centre and from Financial Institu-

tions, I congratulate all those Officers who are incharge of these jobs, because they have made pursnasion. They wrote frequently. They compeled and convinced them to issue their letters. If pursuasion and representation is there, within no time, it can be achieved. When, participating in the Demands of the Budget, I categorically mentioned that mere writing to Central Government will not serve the purpose. Let us go to the Central and let our Ministers go and pursue and meet those concerned Ministers there. Let us get our genuine share. Similarly, as far as the Industries are concerned, I am dare enough to congratulate those who are taking interest in doing this but still there is a section in the society who will feel and say "Sir, we are starting industres ... but there is nobody to look after us. There is no man to hear us. The Chief Minister is pre- occupied with so many meetings. As such we cannot get interviews with him. The industies subject is with him." These above talks have come to my ears. I am passing on these to the Hon'ble Chief Minister. This is neither a complaint nor a grievance. But it is a grievance which the entrepreneurs are feeling. Because of my having association sometime back with these Corporations etc., they came to me and told and as such, I am passing on these to the Hon'ble Chief Minister, to take it not in a serious but in a sportive spirit. I hope, either you keep a separate Minister for this or please spare sometime to all the entrepreners who are starting industies in our places.

Secondly, the Chief Minister, inspite of his bad health, visited America to attract Non-Resident-Indians (N.R.Is). Lot of literature was printed, volumes were shown for temptations to start industries in Andhra pradesh. Unfortunately, those N.R.Is. have not come forward in a considerable number, which is negligible and nominal. Somehow, I feel that a man who went to other cuntries to earn

money alone, may not be interested to come back and do hard work to earn money. That may be the reason as to why they have not come. Upto a maximum extent, they are investing in the name of somebody i.e. their relatives etc., but we have to find fault with ourselves also. For developing their industries we have to give infrastructure, i.e., land, electricity and water but I think that is not sufficient. Something more has to be done. When the N.R I comes, it should be made easy just like ready-made clothe, suitable to him i.e. bush-shirt or pant of whatever size he wants which he can purchase. Like that, in our State, the N R.Is., are lacking some more infrastructural facilities Unless you provide them, no N.R.I. comes. When I saw about the licences issued to Non-Resident Indians, we are not standing in their way, though in other categories, issuing licences, letters of Intent etc., when compared to other States in the country, we are in many cases second and we are third also in many cases. No discrimination to anybody and they deal with us very fairly. As far as the N.R.Is. are concerned, the lacuna is, he is coming straight away to us and we are not able to create them attraction in establishing industries in our State, inspite of our efforts.

Secondly, as far as the Infrastructure Corporation is concerned, I am sorry to say, when we started this Infrastructure Corporation in our State we had the imagination of an ideal state like Punjab, wherein Pratap Singh Kairon, had allocated industries in all the towns and attached I T I. on that faculty and improved the Small-Scale Industries like mushrooms Keeping that in our view, the then Chief Minister Mr. Vengal Rao created this Infrastructure Corporation. The Intention is that everything to the entrepreneurs must be done by the Government, i.e. acquiring land, giving water, providing electricity, telephone, and building, and ask him to occupy and purchase machinery and start his industry, even with loaning facilities. With ihis good intention it was started.

But, subsequently it has become a litigant Corporation. The reasons may be frequent changes of Managing Di ector or a man who is not suited might have been posted. They have got number of cases with their own client entrepreneurs. They have become businessmen in these property transaction. They purchased at the rate of Rs- 4,000 per acre and selling at Rs. 1,15,000 per aere to the entrepreneurs. They started business, Today, if you see the balance sheet of the Corporation, it may show profits. But it is made out of this, and not by provididg facilities. This is a bad trend. It has to be reorganised and streamlined. Let the Hon. Chief Minister tell how many people have purchased land from this Corporation and started industries and how many have purchased lands from beople outside and started industries. The agreements are alwnys tentative. In view of the experience people are afraid of going to the Infrastructure Corporation.

The APSFC and APIDC are doing well and they should be encouraged by giving more funds. Coming to the Leather Industries Development Corporation, we all speak for the Scheduled Castes and Scheduled Tribes. This pertains to the Scheduled Castes. We started it with a good intention, but todav it is in a bad shape Much attention has to be paid on it. During the regime of Nizam there was a tannery and we have revived it, but the results are disappointing. The Leather Industries Development Corporation is almost a sick Corporation. It has to be improved.

The ENRICH has to be improved.

(Bell)

Yesterday, I was told in the Business Advisory Committee that I can speak for 20 minutes minimum. I am only in major industries now.

Chairman :— Please conclude.

Sri P. Ramachandra Reddy :— Let us take a policy decision whether discussion is required at all or not. As the Ministers are passing on the papers to us, we can pass on the papers to them for reading. That is the alternative. Unless you give me time, my hard labour of 12 hours will go waste. You may not be a lawyer, but I am a lawyer. If the other side interrupts, the sequence will go and irrelevant arguments come up. This is not a subject where criticism is required. The educational qualifications may be on that side of Mr. Rama Rao, but experience is on this side. we want to pass on our experience to them. You should be liberal in giving time.

We claim to be an agricultural State. We started the Agro Industries Corporation with a good intention, but now it is in bad shape. I request the Government to take immediate steps and give top priority to the Agro Industries Corporation All our agro-based industries are sick. The biggest sick baby is the Nizam Sugar Factory. All the Solvent Extraction Units are in bad shape Coming to the Spinning Mills, we have heard about the DBR Mills. This is the fate of the agriculturally developed State where you expect lot of industries based on agriculture. Therefore, Agro Industries Corporation should be strengthened, revived and encouraged.

There is a stagnation in small scale industries. Nowhere is it mentioned, how many industries are sick. When I was the Chairman of APIDC, Mr, Vengal Rao was the Chief Minister. We had consultation with all the legislators as to what to do with them By that time 4,000 sick units were there. Sheds constructed are lying idle. Special attention has to be paid. Industrial Estate was constructed near Hyderabad for educated unemployed technocrats. All of them were closed for want of working capital. They had a bad

experience. This should be given top priority. If this is not attend to, other people may not come forward.

About the industrial policy, small scale industrie sare very important. Wa have no liason with major industries, for example BHEL. I am told that out of the 192 items required by them. they purchase only a few items locally. We must have a liason with them. The defence industry is very important. Unfortunately, the machinery unit has not come, cut still lot of ancillaries are likely to come up. We must develop liason with them. Recently, when the Defence Minister was there, we pleaded with him. The Staflon unit has come as also the Hindustan Organics, It seems 14 ancillaries are possible. We must create an industrial estate near about and encourage the technocrats. My experience is. we went round the entire country to start industries. Some of them have started, but the employment potential is exploited for their people exeept some menial jobs which were given to the local pe.p'e. Lccal people who started industries with Government encouragement have come up very well. Some of them are Nagarjuna, Raast and Novapan gr up f ndustries. All of them are l cal people. Instead of wasting time on NRIS, encourage our own pe.ple who are inclined to do it and provide all facilities, These are only three examples. So many other industries are also there and I do not want to mention them,

The OPEC has been created to provide facilities to the new entrepreneurs. it should be strengthened. A new entreprenur might have read number of books, but experience is lacking. That is a very good institution which y u have started.

Coming to the District IndustriesCentre, thanks to Mr. George Fernandes, who thought of it, thanks also to the subsequent Congress Governments who continued it and encouraged it by providing

funds. I must also thank the present Government for realising its importance and continuing it. But, its activities are restricted. There is no publicity and no proper functioning. There is one lacuna-there is centralised administration, but it should be at district level. The district collector must be involved, the district non-official agency must be involved. I have come across in the notes that each district industries centre is having an advisory committee in which public representatives are there. It seems 55 meetings are held in 1984-85 As far as I am concerned, I stay in the district head-quarters, Sangareddy and my constituency tops in the number of industries in the State. So far, I never received a notice to attend that meeting. I do not know what the Public Representatives mean. If it is al MLAs, it is very good Such meetings have not been held. In reply I expect about what that Committee is and how it is meeting.

Recently, Corporations are formed. If you constitute a Corporation Board it must continue till the end of that financial year. Suppose the year is going to end bySeptember and if you change the board of the Corporation in August, it will create inconvenience to the financial institutions and also to the Corporation. You constitute the board at the inception of the financial year and do not interrupt it in-between. If any casual vacancy arises, you fill it up. The Chirman of the Corporation should be the non-official for two reasons. Firstly, if he is an Officer, if he goes to the financial institutiont or the Cectral Government, there is a protocol problem. He cannot see the Minister. He can go to the Secretary and report back. If a non-official is there, he can dircctly meet the man at the heim of affatrs and thus the problem can be solved. As far as the expenditure is concerned for the official Chairman or the non-official Chairman, you collect the data. The expenditure on the non-official Chairman is very nominal. The non-official should be there and Boards must be constituted. This being an issue concerning the development of the State. all party representatives must be there. Do not appoint retiring officers as Chairman of the Corporations as you have done recently and which is not appreciated by anybody.

శ్రీ ఎం. గోపాలకృష్ణ (కాకినాడ) :— అధ్యక్షా. ఏ ప్రదేశమైనా అభివృద్ధి చెందినది అంటే అది పారిశ్రామికాభివృద్ధిపైనే ఆధారపడి వుంటుంది తప్ప వేరే విధంగా. వుండదు. మనకు సమృద్ధిగా నీరు వుంది. విద్యుచ్ఛక్తి వుంది, మినరల్స్ వున్నాయి మనకు వున్న వనరులతో మన అభివృద్ధిని పోల్చి చూసినపుడు మనం వెనుకబడి వున్నామనేది అంగీకరించాలి. దీనికి బాధ్యత వహించవలసినది గత ప్రభుత్వాలే. పారిశ్రామికాభివృద్ధికి గత ప్రభుత్వాలు సరియైన కృషి చేయలేదు. కాబట్టి వారు ఈ పరిస్థితికి బాధ్యత వహించవలసివుంటుంది. ఈ రోజున మన రాష్ట్రం ఏమాత్రమైనా అభివృద్ధి చెందినదీ అంటే తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన ఈ రెండు సంవత్సరాలలోనే అని భావించాలి. గతంలో ఎన్నో కార్యక్రమాలు పెట్టారు. వారూ ఆలోచించారు. అవి పేపరుమీద మాత్రమే వుండిపోయాయి. ఎరువుల కర్మాగారం తెలుగుదేశ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధితో కూడిన కృషియే కారణం అని చెప్పవచ్చు. మన ప్రియతమ నాయకుడైనా శ్రీ రామారావుగారి కృషే కారణమని భావించాలి. దానికి వారిని అభినందిస్తున్నాను. ప్రభుత్వ రంగంలో వున్న పరిశ్రమల గురించి ఆలోచిద్దాం. ఎ.పి. స్టీల్స్ సంవత్సరానికి కొన్ని కోట్లు నష్టం వచ్చేది ఇప్పుడు కొన్ని కోట్ల రూపాయల లాభాలను ఆర్జిస్తోంది. ఎ పి. స్కూటర్స్ వాటి పని తీరు వినిబట్టి ప్రజలలో పరపతి పెరిగింది. ప్రజల నుంచి మూలధనాన్ని స్వీకరించడానికి తగిన పరిస్థితులలో ఈ ఫ్యాక్టరీలు రన్ అవు తున్నాయి. 13 శాతం డివిడెండ్ యిస్తున్నారంటే ఎంతో గర్వించదగిన విషయం. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం నుంచి లెటర్ ఆఫ్ ఇంటెంట్స్' ఇండస్ట్రియల్ లైసెన్సులు తెచ్చుకొనడం జరిగింది. ఇప్పుడు పెట్టుకొనే సిమెంటు ఫ్యాక్టరీలు, కాకినాడలో పెట్టే ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ, శ్రీకాకుళంలో పెట్టుకొనే కాస్టిక్ సోడా ఫ్యాక్టరీకి లైసెన్సులు గతములో సాధించలేనివి యిప్పుడు సాధించాము. సాధించవలసినవి చాలా వున్నాయి. వ్యవసాయాధార పరిశ్రమలు, ఎలక్ట్రానిక్సు, మినరల్ బేస్డు పరిశ్రమలు సాధించడానికి ఎక్కువ కృషి చేయవలసిన అవసరం వుంది. ఎక్కువ లైసెన్సులు తీసుకొనవలసిన అవసరం వుంది. మెట్ట ప్రాంతాలలో కర్ర పెండలం ఎక్కువగా పండిస్తున్నారు. దీనికి సరియైన రేటు లేదు. దీని నుంచి ఎన్నో అమూల్యమైన ఐటమ్స్ తయారు చేసే పద్ధతి కనిపెట్టారు. గ్లూకోజు, ఆల్కహాలు తయారు చేయడం జరుగుతోంది. ఆగ్రో బేస్డు పరిశ్రమ పెట్టడం వల్ల రైతులకు మంచి ధర దొరుకుతుంది. కాబట్టి ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని ఎక్కువ లైసెన్సులు యిచ్చి ఇటువంటి పరిశ్రమలను పెట్టవలసిన అవసరం వుందని మనవిచేస్తున్నాను. మన రాష్ట్రములో మరొక ముఖ్యమైన పరిశ్రమ పేపరు ఇండస్ట్రీ. దానికి అడవులను నరకివేయడం జరుగుతోంది. పేపరు పల్ప్ ఫ్యాక్టరీ పెట్టి అండమాన్స్ నుంచి, ఇతర దేశాలనుంచి

కావలసిన ముడిసరుకును తెచ్చుకొని పల్ప్ తయారుచేసి పేపరు మిల్స్‌కి యిస్తే అడవులను రక్షించుకొనేదానికి అవకాశం వుంటుంది. కాకినాడలో కొంత ఏరియాను డిమార్కేట్ చేశారు. పేపరు పల్ప్ విషయంతో అమలు చేస్తే అక్కడ వున్న అడవులను కాపాడడానికి అవకాశం వుంటుంది. కొన్ని వేల కోట్లు ఖర్చు పెట్టి నేచురల్ గ్యాస్‌ని పైకి తెచ్చారు. దీనిని ఉపయోగించుకునే పరిస్థితి గూర్చి ఆలోచించాలి. లేకపోతే ఇన్ని కోట్లు ఖర్చు పెట్టి తెచ్చుకొన్న నేచురల్ గ్యాస్ ఉపయోగించుకొనలేని పరిస్థితి రావచ్చు. దానికి ప్రామోటర్స్‌ని ఐడెంటిఫై చేసి ఈ కార్యక్రమాన్ని చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. చిన్న పరిశ్రమల ప్రోత్సాహానికి తగిన శ్రద్ధ తీసుకొనవలసివుంది. స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ నుంచి తయారయ్యే ప్రతి సామాను కొనాలని జిఓ వున్నప్పటికీ అమలు చేయడానికి తగిన కృషి జరగడం లేదు. 15 ఐటమ్స్‌ని ఎ పి ఎస్ ఐ డి సి కి అప్పగించి వారి ద్వారానే కావాలని చక్కటి నిర్ణయం తీసుకొన్నారు ఆ నిర్ణయాన్ని అమలు చేయడానికి వనరులు కావాలి. దానిని ప్రభుత్వం ఏర్పాటు చేస్తే వారి ఆలోచనను చక్కగా అమలుచేయడానికి అవకాశం వుంటుంది. చిన్న పరిశ్రమల అభివృద్ధికి వీలుంటుంది. ఎ పి ఎస్ ఎఫ్ సి, ఎస్ టి.సి వారి ద్వారా అభివృద్ధి చేయించడానికి మేధావులతో ఒక చక్కటి బోర్డును ఏర్పాటు చేశారు. వారికి తగిన వనరులు ఏర్పాటు చేయాలి. అప్పుడే వారి సేవలు పొందడానికి అవకాశం వుంటుంది. కాబట్టి వారికి ఎక్కువ వనరులను కల్పించాలి. ఖాయిలా పడిన పరిశ్రమల విషయంలో కూడా కొంత శ్రద్ధ తీసుకొన్నట్లు వుంది. వీటి విషయంలో కూడా తగిన శ్రద్ధ చూపించాలి. పరిశ్రమల శాఖకు కేటాయించిన పద్దును బలపరుస్తూ శలవు తీసుకొంటున్నాను.

చైర్మన్ :— ఈ సమావేశము 30 ఆగస్టు, 1985 ఉదయము గం. 8-30 ల వరకు వాయిదా వేస్తున్నాను.

**(The House then adjund to meet again at 8-30 am on 30 th August, 1985)**